www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
బుధవారం 25 డిసెంబర్ 2024
సంపుటి :06 సంచిక : 207 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH

# ముల్కీ రూల్స్ నుంచి రాష్ట్ర ఏర్పాటు వరకు పుస్తకం

- తెలంగాణ బిల్లు ఆమోదంలో జైపాల్ రెడ్డిది కీలక భూమిక
- యాదవరెడ్డి పుస్తకావిష్కరణలో సిఎం రేవంత్ రెడ్డి

2 లో..




హైదరాబాద్,డిసెంబర్24( వెలుతురు): ముల్కీ రూల్స్ పోరాటం నుంచి నేటి ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం వరకు ప్రత్యేక పరిణామ ఘట్టాలపై కూడా పుస్తకం తీసుకురావాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.తెలంగాణ బిల్లు ఆమోదం పొందడంలో జైపాల్ రెడ్డి కీలక పాత్ర పోషించారని అన్నారు. జైపాల్ రెడ్డి, యాదవ రెడ్డి తెరవెనక రాజకీయం



## లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

- ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వాలు పనిచేయాలి
- రాజకీయాలు ఎన్నికల సమయంలోనే మాత్రమే
- ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

2 లో..

## హైకోర్టులో కెసిఆర్, హరీష్ రావులకు ఊరట

2 లో..

## పీవీ సింధు రిసెప్షన్ లో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి

వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 24:



రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నూతన వధువరులైన ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు, వెంకట దత్త సాయి ల రిసెప్షన్‌కు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన్ వధువరులకు పుష్ప గుచ్చలను అందించి ఆశీర్వదించారు, ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## అల్లు అర్జున్‌పై కక్షపూరిత ధోరణి

- రేవంత్ సర్కార్ తీరుపై అనుమానాలు
- కిమ్స్‌లో బాలుడు శ్రీతేజకు ఈటెల పరామర్శ




2 లో..

## సంధ్య థియేటర్ ఘటన యాదృచ్ఛికం

- ఎవరూ కావాలని ఇలాంటి ఘటనను కోరుకోరు
- పరిశ్రమకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటా
- సిఎం రేవంత్‌తో కలసి అన్ని విషయాలు చర్చిస్తా
- రేవతి కుటుంబానికి అండగా నిలబడతాం
- కిమ్స్‌లో శ్రీతేజ్‌ను పరామర్శించిన దిల్ రాజు
- అర్జున్‌పై కేసు సరికాదన్న రేవతి భర్త భాస్కర్



హైదరాబాద్,డిసెంబర్24( వెలుతురు): సంధ్య థియేటర్ ఘటన ఎవరూ కావాలని చేసింది కాదని, అది ప్రమాదవశాత్తు జరిగిందని ప్రముఖ నిర్మాత, ఎఫ్‌డిసి ఛైర్మన్ దిల్‌రాజు అన్నారు. చిత్ర పరిశ్రమను ప్రభుత్వం దూరం పెడుతోందనేది దుష్ప్రచారం

2 లో..

## చిగురు మామిడి కేజీబీవీ పాఠశాలను సందర్శించిన మంత్రి ప్రభాకర్

( రాపర్తి భాస్కర్ గౌడ్)

వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 24: హుస్నాబాద్ నియోజకవర్గం చిగురు మామిడి మండల కేంద్రంలో కేజీబీవీ పాఠశాలను సందర్శించిన రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి మంత్రి పొన్నం ప్రభాకర్,కేజీబీవి ఉపాధ్యాయులు సమ్మెలో ఉండటంతో విద్యార్థులు ఎదుర్కుంటున్న సమస్యల పై నేరుగా మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్. పాఠశాలలో సగం మంది ఉపాధ్యాయులు సమ్మెలో ఉండగా విధుల్లో ఉన్న వారు అన్ని తరగతులు జరిగేలా చూడాలని ఉపాధ్యాయులను మంత్రి ఆదేశించారు.ఇప్పటికే పూర్తైన పాఠాలను చదవడంతో పాటు ప్రాక్టీస్ చేయాలని విద్యార్థులకు మంత్రి పొన్నం సూచించారు.విద్యార్థుల పరీక్షలు

2 లో..




# యుద్ధప్రాతిపదికన మున్నేరు రిటైనింగ్ వాల్ పనులు

- మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి లు



(రాపర్తి భాస్కర్ గౌడ్)

వెలుతురు,హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 24: వరద ముంపునుంచి ఖమ్మం ప్రజలకు శాశ్వతంగా విముక్తి కల్పించేందుకు గాను చేపట్టిన మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణం పనులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు అధికారులను ఆదేశించారు. మంగళవారం నాడు సచివాలయంలో రిటైనింగ్ వాల్ పనుల పురోగతిపై ఇరిగేషన్ అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జా, స్పెషల్ సెక్రటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్, ఇఎన్‌సీ అనిల్ కుమార్ తదతరులు పాల్గొన్నారు. ఈసమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ మున్నేరు ముంపు నుంచి ఖమ్మం పట్టణాన్ని కాపాడేందుకు నదికి ఇరువైపులా ఆర్ సిసి కాంక్రీట్ గోడలు నిర్మిస్తున్నామని,

2 లో..

# ముగిసిన అల్లు అర్జున్ విచారణ



2 లో..

- తండ్రి అరవింద్‌తోకలసి హాజరు
- అల్లు అర్జున్ స్టేట్‌మెంట్ రికార్డు
- మళ్లీ పిలిస్తే అందుబాటులో ఉండాలన్న పోలీసులు

హైదరాబాద్,డిసెంబర్24( వెలుతురు): చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌లో అల్లు అర్జున్ విచారణ ముగిసింది. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటపై మూడు గంటలు పాటు విచారణ చేసిన పోలీసులు.. అల్లు అర్జున్‌ను 20 ప్రశ్నలు

## చదువుకున్న మహిళలకు వర్క్‌ఫ్రమ్ హోమ్

- గ్రామీణ, జిల్లా స్థాయిలో ఉత్పాదకత పెంచే లక్ష్యం
- వర్క్‌ఫ్రం హోమ్, కో-వర్కింగ్ సెంటర్‌లతో మహిళలకు అవకాశం
- గృహిణులుగా మిగిలి పోకుండా మహిళలకు ఉపాధి అవకాశాలు
- సమీక్షలో చంద్రబాబు కీలక నిర్ణయం

అమరావతి,డిసెంబర్24( వెలుతురు): గ్రామీణ, జిల్లా స్థాయిలో

12 లో..





## లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే


(మొదటి పేజీ తరువాయి..)

**ఆదిలాబాద్ వెలుతురు డిసెంబర్ 24:**

ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వాలు పనిచేయాలని, రాజకీయాలు ఎన్నికల సమయంలోనే మాత్రమే అని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు. మంగళవారం జైనథ్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని 58 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఎవరి సహాయం లేకుండా భవిష్యత్తులో ఆడపిల్లల పెళ్లి చేసే పరిస్థితి రావాలని ఆకాంక్షించారు. అలా రావాలంటే ప్రభుత్వాలు అనేక విధాలుగా ప్రజలకు సహకారం అందించాలన్నారు. ఇటీవల అసెంబ్లీ సమావేశాలలో ప్రజా సమస్యలపై ప్రస్తావించడం జరిగిందని పేర్కొన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు వెంటనే లబ్ధిదారులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. లబ్ధిదారులు మధ్య దళారులను నమ్మవద్దని సూచించారు. అలాంటిది ఉంటే తనకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమం లో అధికారులు బీజేపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## హైకోర్టులో కెసిఆర్, హరీష్ రావులకు ఊరట

- మేడిగడ్డపై భూపాలపల్లి కోర్టు ఉత్తర్వులు కొట్టివేత
- విచారణ జనవరి 7కు వాయిదా



**హైదరాబాద్,డిసెంబర్24( వెలుతురు):**

బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావులకు రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టులో ఊరట లభించింది. ఈ మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు జారీ చేసిన నోటీసులను సస్పెండ్ చేస్తూ తెలంగాణ హైకోర్టు తీర్పు వెలువరించింది. విచారణ సందర్భంగా భూపాలపల్లి కోర్టు జారీ చేసిన ఉత్తర్వులు సరైనవి కావని హైకోర్టు న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. అదేవిధంగా ఫిర్యాదుదారుడు నాగవెల్లి లింగమూర్తికి నోటీసులు జారీ చేశారు. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కూలిన ఘటనపై భూపాలపల్లి జిల్లా కోర్టులో క్రిమినల్ రివిజన్ పిటిషన్‌పై విచారణ జరుగుతుండగా.. తాజాగా ఆ నోటీసులను సస్పెండ్ చేస్తూ హైకోర్టు తీర్పు వెలువరించింది. ఈ కేసు తదుపరి విచారణను ధర్మాసనం జనవరి 7వ తేదీకి వాయిదా వేసింది. కాగా, మేడిగడ్డ బ్యారేజీ కూలిపోవడానికి ప్రధాన కారణం కేసీఆర్, హరీశ్ రావు, తదితరులని పేర్కొంటూ నాగవెల్లి రాజలింగమూర్తి అనే వ్యక్తి భూపాలపల్లి మెజిస్ట్రేట్ కోర్టులో ప్రైవేట్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఈ అంశం తమ పరిధిలోకి రాదని మేజిస్ట్రేట్ కోర్టు పిటిషన్‌ను కొట్టివేసింది. దీంతో రాజలింగమూర్తి జిల్లా కోర్టును ఆశ్రయించి రివిజన్ పిటిషన్ దాఖలు చేయడంతో ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన భూపాలపల్లి జిల్లా కోర్టు కేసీఆర్, హరీశ్ రావు, తదితరులకు నోటీసులు జారీ చేసింది. కాగా.. రివిజన్ పిటిషన్‌ను స్వీకరించే అధికారం భూపాలపల్లి జిల్లా కోర్టుకు లేదని వారు హైకోర్టులో పిటిషన్ వేశారు. తాజాగా ఈ పిటిషన్‌ను విచారించిన ధర్మాసనం భూపాలపల్లి జిల్లా కోర్టు జారీ చేసిన నోటీసులను కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది. పిటిషన్‌ను విచారించిన భూపాల్లి కోర్టు.. కేసీఆర్‌తో పాటు అప్పటి నీటిపారుదలశాఖ మంత్రి హరీశ్‌రావు, అలాగే బీఆర్ఎస్ హయాంలో పనిచేసిన నీటిపారుదల శాఖ అధికారులకు జూలై 10న నోటీసులు జారీ చేసింది. సెప్టెంబర్ 5న కోర్టుకు హాజరుకావాలంటూ కేసీఆర్, హరీష్ రావులను భూపాలపల్లి కోర్టు ఆదేశించింది. అయితే భూపాలపల్లి కోర్టు ఇచ్చిన ఆదేశాలపై కేసీఆర్, హరీష్‌రావులు హైకోర్టును ఆశ్రయించారు. మేడిగడ్డ నిర్మాణంలో అవినీతి జరిగిందంటూ భూపాలపల్లి కోర్టు ఇచ్చిన నోటీసులను కొట్టివేయాలంటూ హైకోర్టు ధర్మాసనాన్ని కోరారు. ఈ మేరకు హైకోర్టులో క్వాష్ పిటిషన్‌ను దాఖలు చేశారు. కేసీఆర్, హరీష్‌రావు వేసిన పిటిషన్‌పై మంగళవారం హైకోర్టు విచారణ జరిపింది. భూపాలపల్లి జిల్లా కోర్టు ఇచ్చిన నోటీసులను సస్పెండ్ చేయడంతో పాటు ఫిర్యాదుదారుడికి నోటీసులు జారీ చేశారు. అనంతరం తదుపరి విచారణను వాయిదా వేసింది.


## అల్లు అర్జున్‌పై కక్షపూరిత ధోరణి

**హైదరాబాద్,డిసెంబర్24( వెలుతురు):**

కిమ్స్‌లో చికిత్స పొందుతున్న రేవతి కుమారుడు శ్రీతేజ్‌ను మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఈ ఉదయం పరామర్శించారు. ఆయన తండ్రి భాస్కర్‌కు ధైర్యం చెప్పారు. బాలుడి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో మాట్లాడారు. తర్వాత మీడియాతో మాట్లాడిన ఈటల రాజేందర్... జరిగిన ఘటన దురదృష్టకరమన్నారు. సినిమా, రాజకీయ, క్రికెట్ ప్రముఖులు ఎక్కడకు వెళ్లినా మాస్ ఫాలోయింగ్ ఉంటుందని అందుకు తగ్గట్టు చర్యలు తీసుకోవాలని సూచించారు. అయితే ప్రభుత్వం మాత్రం అల్లు అర్జున్ విషయంలో కక్ష కట్టిందా అన్నట్టు వ్యవహరిస్తోందని ఆరోపించారు. కేసు నడుస్తున్న టైంలో కావాలని సెలబ్రెటీలను తీసుకొచ్చి స్టేషన్‌లో గంటలు గంటలు కూర్చోబెట్టడం సరికాదని అభిప్రాయపడ్డారు. అల్లు అర్జున్ కేసును ఆసరాగా తీసుకొని మొత్తం సినిమా పరిశ్రమనే ప్రభుత్వం టా÷-గ్గ్÷ట్ చేసిందా అన్నట్టు అనుమానం కలుగుతోందని ఆరోపించారు. జరిగిన ఘటన బాధాకరమన్న ఈటల రాజేందర్.... భాస్కర్ కుటుంబాన్ని ఆదుకోవడం, శ్రీతేజ్ వైద్య ఖర్చులు పూర్తిగా చెల్లించే బాధ్యతను అల్లు అర్జున్ తీసుకోవాలని సూచించారు. ఇకపై సెలబ్రెటీలు టూర్‌లు ఉండేటప్పుడు దానికి తగ్గట్టుగానే భద్రతా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు.

## యుద్ధప్రాతిపదికన మున్నేరు రిటైనింగ్ వాల్ పనులు

ఖమ్మం నగరంలో ముంపునకు అవకాశం లేకుండా సరైన మార్గంలో వరద ప్రవాహాన్ని నడిపించేందుకు సరైన డిజైన్ తో వాల్ నిర్మించాలని అధికారులకు సూచించారు. వాల్ నిర్మాణపనులు మరింత వేగం పెరగాలని , నెలలో రెండు సార్లు స్వయంగా తానే పర్యవేక్షిస్తానని అన్నారు. ఈ వాల్ నిర్మాణానికి అవసరమయ్యే భూ సేకరణను చేపట్టాలని ఇందుకు సంబంధించి రెండు, మూడు రోజుల్లో ఖమ్మం జిల్లాలోని అధికారులతో సమీక్ష నిర్వహిస్తానని తెలిపారు. వాల్ నిర్మాణానికి ఎలాంటి సమస్యలు ఎదురైనా తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. 1969 నుంచి 2024 సెప్టెంబర్ వరకు వచ్చిన వరదలను దృష్టిలో పెట్టుకొని వాల్ నిర్మించాలని అన్నారు. ఇటు ఖమ్మం అటు పాలేరు అసెంబ్లీ నియోజకవర్గాల ప్రజలకు సౌకర్యం కల్పించేలా సుమారు 23 కిలోమీటర్ల మేర వాల్ నిర్మిస్తున్నామని మంత్రి తెలిపారు.



# ముల్కీ రూల్స్ నుంచి రాష్ట్ర ఏర్పాటు వరకు పుస్తకం

(మొదటి పేజీ తరువాయి..)

నడిపారని అన్నారు. తెలంగాణ ఏర్పాటుపై తెర వెనక జరిగిన కీలక విషయాలు ప్రజలకు తెలియాలని అన్నారు. ముల్కీ, నాన్ ముల్కీ నుంచి 2014 తెలంగాణ ఉద్యమం వరకు చరిత్ర తెలియాలని అన్నారు. తెలంగాణ ఉద్యమ నేపథ్యాన్ని పుస్తక రూపంలో తేవాల్సిన అవసరం ఉందని సీఎం రేవంత్ అన్నారు. యుద్ధం వద్దు - శాంతి ముద్దు అంటూ అఖిల భారత శాంతి, సహృద్భావన సంస్థ మాజీ అధ్యక్షుడు, తెలంగాణ మాజీ ఎమ్మెల్సీ కొంపెల్లి యాదవరెడ్డి రాసిన 'నట్స్ అండ్ బోల్ట్స్ ఆఫ్ వార్ అండ్ పీస్' పుస్తకాన్ని హైదరాబాద్ రవీంద్రభారతిలో సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. శాంతిని కాంక్షిస్తూ 35 ఏళ్ల సుదీర్ఘ అనుభవంతో ఈ పుస్తకం రాయడం గొప్ప విషయమని సీఎం కొనియాడారు. నేటికీ వర్గాల మధ్య పోరుతో దేశంలోని కొన్ని ప్రాంతాలు అట్టుడుకిపోతున్నాయని, అలాంటి చోట శాంతి నెలకొనాలని సీఎం కాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు సీఎం రేవంత్. 2 వేల కిలోమీటర్ల మేర భారత భూభాగాన్ని చైనా ఆక్రమించిందని.. దీనిపై మాట్లాడటానికి ఎవరికీ దైర్యం లేదని అన్నారు. మోడీ అధికారంలోకి వచ్చాక భారత భూభాగాన్ని కోల్పోయామని అన్నారు.మణిపూర్ లో అంతర్యుద్ధం జరుగుతోందని.. రెండు దళిత జాతులు ఉచకోతలు కోసుకుంటున్నాయని అన్నారు.



ఖనిజ సంపద దోచుకునేందుకే రెండు జాతుల మధ్య చిచ్చు పెట్టారని మండిపడ్డారు. ఈ అంశంపై భారత బలగాలు ఎందుకు జోక్యం చేసుకోవట్లేదని ప్రశ్నించారు. ఈ రెండు అంశాలపై పార్లమెంటులో లోతైన చర్చ జరగాలని అన్నారు.భారత దేశం లో జరుగుతున్న అప్రకటిత యుద్ధంలో కూడా శాంతి నెలకొల్పాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ అనుమతితో గత ప్రభుత్వం తెలంగాణలో కొన్ని డిఫెన్స్ సంబంధించిన పరిశ్రమలకు అనుమతి ఇచ్చారని అన్నారు. సోషలిస్టు విదానంతోనే దేశం అభివృద్ధి చెందుతుందని యాదవరెడ్డి నమ్మారని అన్నారు. పదవులకు అనుగుణంగా వారు ఎప్పుడూ నిర్ణయం తీసుకోలేదని.. తెలంగాణ ఏర్పాటుపై యాదవరెడ్డితో సోనియా చర్చించారని అన్నారు. యాదవరెడ్డి ఏనాడూ ఏ విషయాన్ని చెప్పుకోలేదని అన్నారు. శాంతి తనంతట తాను రాదని.. దానికోసం అందరం కృషి చేయాలని, క్షిపణుల కోసం కాకుండా శాంతి కోసం ఖర్చు చేయాలని యాదవరెడ్డి పిలుపునిచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా చాలా ప్రచ్ఛన్న యుద్ధాలు కూడా శాంతియుతంగానే జరిగాయని అన్నారు. పార్టీలకు అతీతంగా సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్, భారాస, భాజపా నేపథ్యాలున్న పలువురు నాయకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. మూడో ప్రపంచ యుద్ధం జరుగుతుందేమోననే సంకేతాలు వస్తున్న వేళ శాంతిని కాంక్షిస్తూ ఆ పుస్తకం తేవడం ఆహ్వానించదగ్గ పరిణామమని వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా యాదవరెడ్డి దంపతులను సీఎం సత్కరించారు.

## చిగురు మామిడి కేజీబీవీ పాఠశాలను సందర్శించిన మంత్రి ప్రభాకర్

(మొదటి పేజీ తరువాయి..)

సమీపిస్తుండటం, ఇంకా సిలబస్ పూర్తి కాకపోవడం దృష్ట్యా కేజీబీవీ ఉపాధ్యాయులు సమ్మె విరమించాలన మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతామని తక్షణమే సమ్మె విరమించి విధుల్లోకి హాజరుకావాలని కేజీబీవీ సమ్మె చేస్తున్న రాష్ట్ర నాయకులతో విద్యాశాఖ ఉన్నతాధికారులతో ఫోన్ లో మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్.విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు.అనంతరం కేజీబీవీ పాఠశాలలో ప్రతి తరగతి లో విద్యార్థినులతో ముచ్చటించారు. ప్రభుత్వం డైట్ చార్జీలు పెంచిన తరువాత అందుతున్న ఆహారం నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు.నాణ్యమైన భోజనం అందుతుందని మెనూ ప్రకారం కూరలు , ఇతర ఆహార పదార్థాలు అందుతున్నాయని మంత్రి కి తెలిపిన విద్యార్థులు.పాఠశాల వంటగది నీ పరిశీలించారు. విద్యార్థులకు మధ్యాహ్నం వండిన వంటలు అన్నం కూరలను ఈ సందర్భంగా పరిశీలించారు. అక్కడే ఉన్న కూరగాయలను పరిశీలించారు. వంటకు ఉపయోగించే వస్తువులు నాణ్యత లో రాజీ ఉండకూడదని ఆదేశించారు.విద్యార్థులకు అందుతున్న అరటి పండ్లను పరిశీలించారు.కేజీబీవీ స్కూల్ పరిసరాలను పరిశీలించారు.స్కూల్ గ్రౌండ్ ఆవరణలో బుష్ క్లియరెన్స్ చేయాలని ఆదేశించారు.పాఠశాల పరిసరాల్లో మునగ , జామ, నిమ్మ ,కరివేపాకు తదితర ఉపయోగపడే మొక్కలు నాటాలని సూచించారు.ప్రహరీ గోడ వద్ద ఉన్న పిచ్చి చెట్లు తొలగించి శుభ్రం చేయాలని అధికారులను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.





# సంధ్య థియేటర్ ఘటన యాదృచ్ఛికం

(మొదటి పేజీ తరువాయి..)

మాత్రమేనని అన్నారు. చిత్రపరిశ్రమకు అన్ని రకాలుగా అండగా ఉంటామని సీఎం రేవతం÷- రెడ్డి ఇప్పటికే అన్నారు. ముఖ్యమంత్రిని కలిసేందుకు అపాయింట్‌మెంట్ ఇచ్చారు. త్వరలోనే సినీ పరిశ్రమ ప్రతినిధులం వెళ్లి సీఎంను కలుస్తామని అన్నారు.. ఎలాంటి సమస్యలు రాకుండా చూసే బాధ్యత నాపై ఉంది' అని దిల్ రాజు పేర్కొన్నారు. ఈ ప్రతిష్టంభన రాకుండా చూస్తానని అన్నారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన రేవతి కుటుంబానికి అండగా ఉంటామని కూడా దిల్ రాజు ప్రకటించారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడి కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను నిర్మాత దిల్ రాజు మంగళవారం పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. 'ఇలాంటి ఘటనలు జరగడం బాధాకరం. సీఎం రేవంత్ రెడ్డి నన్ను ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా నియమించారు. నేను అమెరికాలో ఉన్నందున ఇన్ని రోజులు రాలేకపోయా. అమెరికా నుంచి రాగానే ముఖ్యమంత్రిని కలిశా. అల్లు అర్జున్‌ను త్వరలోనే కలుస్తా. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను చూస్తున్నా. దానికి త్వరలోనే ఫుల్‌స్టాప్ పెడదాం. సినీ పరిశ్రమ వారితోపాటు ప్రభుత్వ పెద్దలను త్వరలోనే కలిసి షరిష్కారం చూపే ప్రయత్నం చేస్తా. చిత్ర పరిశ్రమ, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటా. బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటాం. రేవతి భర్త భాస్కర్‌కు ఉపాధి కల్పించేందుకు సిద్ధంగా ఉన్నాం. శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి మెరుగవుతోంది. మెరుగైన వైద్య చికిత్స అందిస్తున్నారని వివరించారు. నిర్మాతతో తోపాటు డీసీసీ అధ్యక్షుడు రోహిణ్ రెడ్డి బాలుడిని పరామర్శించారు. శ్రీతేజ్ రికవరీ అవుతున్నాడని తెలిపాడు. రేవతి మరణం పట్ల బాధను వ్యక్త పరిచారు. కావాలని ఎవరు ఇలాంటి ఘటనలకు పాల్పడరని తెలిపారు. అలాగే రేవతి కుటుంబం కూడా వినోదం కోసమే థియేటర్‌కు వెళ్లారని అన్నారు. రేపు లేదా ఎల్లుండి సీఎం రేవంత్‌ను కలుస్తామని చెప్పారు. సమస్యను పరిష్కరించేందుకు ఛైర్మన్‌గా బాధ్యత తీసుకుంటా అని అన్నారు. ఇటీవల తెలుగు సినిమా పరిశ్రమను మరింత పెద్దదిగా చేయటమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ఆలోచనలు ఉన్నాయని దిల్ రాజు చెప్పుకొచ్చారు. నిజానికి 2014లోనే టాలీవుడ్ అభివృద్ధికి భూములు ఇస్తామని గత ప్రభుత్వం ప్రకటించినా.. దశాబ్ద కాలంలో చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. కానీ గతేడాది సీఎం రేవంత్ రాకతో ఆగిపోయిన నంది అవార్డులను గద్దర్ అవార్డుల పేరుతో తిరిగి ప్రారంభిస్తామని రేవంత్ హామీ ఇచ్చారు. వచ్చే ఏడాది నుంచి గద్దర్ అవార్డుల ప్రధానోత్సవం ఉంటుందని.. కమిటీతో చర్చించి నిర్ణయాలు తీసుకుంటామని ఈ సందర్భంగా దిల్ రాజు ప్రకటించారు. ఇదిలావుంటే సంధ్య థియేటర్ తొక్కిసలాట బాధితుడు శ్రీతేజ్ తండ్రి భాస్కర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం శ్రీతేజ్ కోలుకుంటున్నాడని... ఇప్పుడిప్పుడే ట్రీట్మెంట్ కి పాజిటివ్ గా రెస్పాండ్ అవుతున్నాడని, కళ్ళు తెరచి చూస్తున్నాడని అన్నారు. తమ వల్ల అల్లు అర్జున్ అరెస్ట్ అవ్వడం ఇష్టం లేదని.. అల్లు అర్జున్ పై పెట్టిన కేసు వాపసు తీసుకుంటానని అన్నారు. ప్రభుత్వం నుండి కోమటిరెడ్డి హామీ ఇచ్చారని.. అల్లు అర్జున్ రూ. 25లక్షలు ప్రకటించారని.. ఇప్పటికి రూ. 10లక్షలు ఇచ్చారని అన్నారు. మైత్రి మూవీస్ వారు రూ. 50లక్షలు ఇచ్చారని.. సుకుమార్ ఫ్యామిలీ కూడా అండగా ఉందని అన్నారు. ఇదిలా ఉండగా.. హాస్పిటల్ కి వెళ్లి శ్రీతేజ్ కుటుంబాన్ని పరామర్శించిన నిర్మాత దిల్ రాజు కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. ఇదిలా ఉండగా.. సంధ్య థియేటర్ ఘటన రిమాండ్ రిపోర్టులో నిందితుల లిస్ట్ ను పోలీసులు విడుదల చేశారు. ఈ కేసులో అల్లు అర్జున్ ను ఏ11 గా చేర్చిన పోలీసులు.. ఏ 18గా పుష్ప నిర్మాణ సంస్థ మైత్రీ మూవీస్ నిర్మాతను చేర్చారు. ఏ1 నుంచి ఏ8 వరకు థియేటర్ యజమానులు, మేనజర్ ను చేర్చారు. ఏ9 ,ఏ 10 గా సంధ్య థియేటర్ సెక్యూరిటీ, మేనేజర్ ను చేర్చారు.

## ముగిసిన అల్లు అర్జున్ విచారణ

(మొదటి పేజీ తరువాయి..)

అడిగినట్లు తెలుస్తోంది. మూడున్నర గంటల పాటు అల్లు అర్జున్ స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేశారు. అవసరమైతే మరోసారి నోటీసులు ఇస్తామని పోలీసులు తెలిపారు. మరోసారి విచారణకు రావాల్సి ఉంటుందని.. అందుబాటులో ఉండాలని అల్లు అర్జున్‌కు పోలీసులు తెలిపారు. పోలీసులు సేకరించిన వీడియోలు, సిసి ఫుటేజ్‌ను ముందు పెట్టి అల్లు అర్జున్‌ను విచారించారు. ఇదిలాఉండగా.. అల్లు అర్జు÷-న్‌కు కోర్టు మంజూరు చేసిన మధ్యంతర బెయిల్‌ను రద్దు చేయాలని పోలీసులు కోరనున్నట్లు తెలుస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా అల్లు అర్జున్ మీడియాతో మాట్లాడారని.. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ కోర్టులో బెయిల్ రద్దు చేయాలని కోరనున్నట్లు సమాచారం. కాగా, విచారణ అనంతరం అల్లు అర్జున్ చిక్కడపల్లి పీఎస్ నుంచి జూబ్లీహిల్స్ నివాసానికి బయలుదేరారు. ఎస్కార్ట్ వాహనంతో చిక్కడపల్లి పీఎస్ నుంచి తన ఇంటికి వెళ్లారు.సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో సినీ నటుడు అల్లు అర్జున్ మంగళవారం ఉదయం 11 గంటలకు తన తండ్రి అల్లు అరవింద్‌తో కలిసి అల్లు అర్జున్ చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్‌కు వచ్చారు. అల్లు అర్జున్ లాయర్, మామ చంద్రశేఖర్ రెడ్డి, బన్నీ వాసు కూడా చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. ఆ విచారణలో అల్లు అర్జున్‌ను మధ్యాహ్నం 2.47 గంటల వరకు విచారించారు. ఈ విచారణలో ఏసీపీ రమేష్ కుమార్ కీలకంగా వ్యవహరించారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన జరిగినపుడు రమేష్ కుమార్ కుమార్ అక్కడే ఉన్నారు. చిక్కడపల్లి డివిజన్‌కు సంబంధించి ఎల్ రమేష్ కుమార్



అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్. చిక్కడపల్లి పోలీస్ స్టేషన్, ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ రమేష్ కుమార్ పరిధిలోకి వస్తాయి. ఘటన జరిగిన సమయంలో స్పాట్‌లోనే ఉండడంతో రమేష్ కుమార్ ఈ విచారణలో కీలకంగా మారారు. అసలు ఈ రోజు థియేటర్‌లో ఏం జరిగిందో ఆదివారం ఆయన కళ్లకు కట్టినట్టు వివరించారు. ఘటన జరిగిన రోజు తామంతా సంధ్య థియేటర్ దగ్గరే ఉన్నామని, రేవతి చనిపోయిన విషయం అల్లు అర్జున్‌కు చెప్పడానికి వెళితే అతడి మేనేజర్ అడ్డుకున్నాడని తెలిపారు. డీసీపీ ఆదేశాల మేరకు తాను అల్లు అర్జున్ దగ్గరకు కష్టపడి చేరుకుని విషయం చెప్పానని, ఇంటికి వెళ్లిపోవాల్సిందిగా విజ్ఞప్తి చేశానని, అయితే సినిమా పూర్తయిన తర్వాతే వెళ్తానని అల్లు అర్జున్ తనకు చెప్పారని ప్రెస్‌మీట్‌లో రమేష్ వెల్లడించారు. ఇదిలావుంటే అల్లు అర్జున్ కేసు విషయంలో హైకోర్టు సీనియర్ న్యాయవాది పాదూరి శ్రీనివాస్ రెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. ప్రెస్‌మీట్ పెట్టి మరీ.. ఈ వ్యవహారంపై తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్రలు చేస్తున్నారంటూ సంచలన ఆరోపణలు చేశారు. అంతేకాదు.. హీరో అల్లు అర్జున్ వెను ఓ మహా శక్తి ఉందని వ్యాఖ్యానించారు. ఇప్పటికే అల్లు అర్జున్ కేసు వ్యవహారం తెలుగు రాష్టాల్లోన్రే గాక.. దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. సమసిపోయిందనుకున్న వ్యవహారం.. అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించడం, ఆ వెంటనే అల్లు అర్జున్ ప్రెస్‌మీట్ పెట్టడంతో మరింత రచ్చ క్రియేట్ అయ్యింది. ఈ నేపథ్యంలోనే మంగళవారం నాడు చిక్కడపల్లి పోలీసులు.. హీరో అల్లు అర్జున్‌ను పీఎస్‌కు పిలిచి మరీ విచారించారు. పుష్ప సినిమాలో చేసినట్లుగా రేవంత్ రెడ్డి సర్కార్‌ను కుప్ప కూల్చాలని చూస్తున్నట్లు తెలిపారు. గడిచిన 24 గంటలుగా పెద్ద కుట్ర జరుగుతోందన్నారు. అల్లు అర్జున వెనుక ఓ శక్తి ఉందన్నారు. రేపటి నుంచి వారం రోజుల్లో రేవంత్ సర్కార్‌ను కూల్చడానికి పెద్ద ప్లాన్ వేశారని శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. ఈ వారం రోజుల్లోనే బీఆర్ఎస్, బీజేపీలు తాము అనుకున్న పనిని చేయాలను కుంటున్నాయని ఆరోపిపంచారు. అల్లు అరవింద్ ఫ్యామిలీని కాపాడటానికి ప్రతిపక్షాలు ఉన్నాయని.. పక్క రాష్ట్రాల నుంచి సైతం అల్లు అర్జున్‌కు మద్దతిస్తున్నారని చెప్పుకొచ్చారు. కానీ, బాధిత కుటుంబానికి అండగా నిలబడాల్సింది తెలంగాణ సమాజమేనని శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. వీరికి అండగా నిలిచిన వారే నిజమైన తెలంగాణ వాదులు అని పేర్కొన్నారు. సినిమా ఇండస్ట్రీ పక్షాన నిలబడిన వారు తెలంగాణ ద్రోహులుగా మిగిలిపోతారంటూ అడ్వకేట్ శ్రీనివాస్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలు చేసినందుకు తనపై ఎలాంటి కేసులు పెట్టినా ఎదుర్కొంటానని ప్రకటించారు.

కేంద్ర పథకాలకు ఆకర్షితులై సానికె ప్రవీణ్ యాదవ్ ఆధ్వర్యంలో

# 50 మంది యువకులు బిజెపిలో చేరిక

- మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం



**శంకర్‌పల్లి వెలుతురు డిసెంబర్ 24**

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై యువకులు బిజెపిలో చేరుతున్నారని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని అయ్యప్ప రెడ్డి గూడ, సింగపురం వార్డులకు చెందిన యువత సానికె ప్రవీణ్ ఆధ్వర్యంలో 50 మంది బిజెపిలో చేరారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ ప్రజలకు సమర్థ పాలన అందిస్తున్న బిజెపిలో చేరాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా దిశా కమిటీ సభ్యుడు ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ప్రభాకర్ రెడ్డి, చేవెళ్ల నియోజకవర్గ కన్వీనర్ ప్రతాప్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు రాములు గౌడ్, మున్సిపల్ ఇంచార్జ్ వాసుదేవ్ కన్న, మున్సిపల్ అధ్యక్షుడు సురేష్, ఆడెపు నర్సింలు, మున్నూరు లోకేష్, మంగలి రాము, మంగలి ప్రవీణ్, బొమ్మన్న గారి సత్యనారాయణ, కావలి మహేష్, అయ్యవారి ప్రవీణ్, చందిప్ప శేఖర్, సాయి ప్రసాద్, సతీష్, రాజశేఖర్ రెడ్డి ఉన్నారు.


# అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందించిన కాంగ్రెస్ నేతలు

- రంగారెడ్డి జిల్లా కొంగర కలాన్ వద్ద కాంగ్రెస్ నేతలు నిరసన
- జిల్లా కలెక్టర్ కు కేంద్ర హెూం మంత్రి పై ఫిర్యాదు సమర్పించిన నేతలు




**వెలుతురు, రంగారెడ్డి జిల్లా, డిసెంబర్ 24:** ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల ప్రకారం రంగారెడ్డి జిల్లా కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ అమిత్ షాను తక్షణమే మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కొంగర కలాన్ వద్ద బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందచేశారు అనంతరం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు,ఈ కార్యక్రమంలో జిల్లా ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణ రెడ్డి.వీర్లపల్లి శంకర్ తో పాటు రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు.మార్కెట్ చైర్మన్లు.మునిసిపల్ చైర్మన్లు.కౌన్సిలర్లు.మాజీ జేపీ చైర్మన్.జెపిటీసీలు.మాజీ ఎంపీటీసీలు.సర్పంచులు.కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర ,జిల్లా ,మండల నాయకులు  పార్టీ అనుబంధ సంఘాల నేతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






# సంపాదకీయం..

## బిజెపిని ముంచనున్న జిఎస్టీ బాదుడు !

పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఎప్పుడూ ..ఎలాంటి చర్చా జరగకుండా ముగుస్తున్నాయి. ఇటీవలి సమావేశాలు కూడా అలాగే ముగిశాయి. ఇందులో అధికార పక్షానికి ఎంత బాధ్యత ఉందో, విపక్షానికి కూడా అంతే బాధ్యత ఉంది. అంబేద్కర్‌కు అవమానం అంటూ కాలయాపన చేసి సమావేశాలను ముగించారు. ఇకపోతే అధికార పక్షాన్ని నిలదీసే క్రమంలో విపక్షాలు ప్రజాసమస్యలను పూర్తిగా విస్మరించాయి. తమ ధోరణిలోనే పోరాటాలు సాగిస్తున్నాయి. ఇందులో అధికార పక్షాన్ని ఇరుకున పెట్టామన్న ఆనందం కోసం చేస్తున్నదే తప్ప మరోటి కాదు. పెరుగుతున్న నిరుద్యోగం, ధరలు, జిఎస్టీ వాతలు, రూపాయి పతనం, ద్రవ్యోల్బణం వంటి విషయాల్లో అధికార పక్షాన్ని నిలదీయలేకపోయారు. పార్లమెంట్ సమావేశాల్లో ఈ అంశాలను చర్చించడం లేదు. చర్చించాలన్న ఆసక్తి అధికార, విపక్షాలకు లేకుండా పోయింది. తెలుగు రాష్ట్రాలనే తీసుకుంటే..అల్లు అర్జున్‌పై కేసు గురించి మాట్లాడుతున్న బిజెపి నేతలు ప్రజల సమస్యలపై మాట్లాడడం లేదు. కాంగ్రెస్ పాలనపై విమర్శలుచేస్తున్న బండి సంజయ్, కిషన్ రెడ్డిలు తమ డొల్ల గురించి మాట్లాడడం లేదు. రాష్ట్రానికి ఏదైనా మంచి చేయాలన్న ఆలోచనతో లేరు. మోడీ అధికారంచేపట్టాక గత దశాబ్దకాలంగా ధరలు, పన్నులు, నిరుద్యోగం వంటి అనేక సమస్యలు భారతీయులను అతలాకుతలం చేస్తున్నాయి. మోడీ అధికారం చేపట్టాక ధరలు,జిఎస్టీ, నిరుద్యోగం వంటివన్నీ దాడి చేస్తున్నాయి. అన్నదాతలు ఆగం అవుతున్నా పట్టింపు లేదు. అధికార పక్షం ఎంతగా నిర్లిప్తంగా ఉందో విపక్ష పార్టీలు కూడా అంతే నిర్లిప్తతో ఉన్నాయి. కేవలం అధికారం కోసం పోరాటం తప్ప, ప్రజల కోసం పోరాటం చేసే పార్టీలు కరువయ్యాయి. విపక్షనేత రాహుల్ గాంధీకి దేశ సమస్యలపై పెద్దగా అవగాహన లేదు. దీంతో ఆయన కేవలం పత్రికా ప్రకటనలు, పోజులకే పరిమితం అవుతున్నారు. అందుకే పార్లమెంటులో పెద్దగా ప్రభావం చూపలేకపోతున్నారు. వీరికి తగిన మార్గనిర్దేశనం చేసేవారు కూడా లేకుండా పోయారు. అందుకే తదుపరి అధికారం లక్ష్యంగా కాంగ్రెస్ తన పోరాట లక్ష్యాలను అమలు చేస్తోంది. కేవలం మోడీని లక్ష్యంగా చేసుకుని మాత్రమే కార్యాచరణ ఉంటోంది. ఇందుకు ప్రతిపక్ష పార్టీల నేతలంతా తానా అంటే తందానా అన్న చందంగా రాజకీయాలు సాగిస్తున్నారు. భారత ప్రజాస్వామ్యానికి పట్టిన చీడగా దీనిని భావించాలి. ప్రతిపక్ష బాధ్యత సక్రమంగా, బలంగా ఉంటే అధికారపక్షాన్ని నిలదీయ వచ్చు. కానీ అలా జరగడం లేదు. ఇటీవల ముగిసిన పార్లమెంట్ శీతాకాల సమావేశాలనే తీసుకుంటే విపక్షాల వైఫల్యం స్పష్టంగా కనిపించింది. పార్లమెంటు ఉభయ సభల్లోనూ, ఆవరణలోనూ చోటు చేసుకున్న సంఘటనలు సభ్యసమాజాన్ని విస్తుపోయేలా చేశాయంటే అతిశయోక్తి కాదు. అధికార, విపక్ష సభ్యుల ఆరోపణలు, ప్రత్యారోపణల మధ్య సభా కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం కలగడమే కాదు, ఈ ఆందోళనలు శ్రుతిమించి పార్లమెంటు ప్రాంగణంలో సభ్యులు ఒకరినొకరు తోసుకోవడం, కొందరు గాయాలపాలు కావడం.. దరిమిలా పోలీసు స్టేషన్లకు వెళ్లి పరస్పరం కేసులు పెట్టుకోవడం చూసాం. వీరంతా మన ప్రతినిధులు అని చెప్పుకోవడానికి మనమంతా సిగ్గుపడాలి. ప్రజలకు మేలైన పాలన అందించేలా పార్లమెంటులో సమస్యలపై చర్చించాల్సిన ఎంపిలంతా ఆందోళనతో సమావేశాల విలువైన సమయాన్ని హరించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను కేంద్ర బిందువుగా చేసుకుని ఎవరికి వారు పైచేయి సాధించాలని పోటీపడ్డారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజ్యసభలో మాట్లాడుతూ అంబేద్కర్ పేరును పదే పదే జపించే బదులు, దేవుడిని తలచుకున్నా ఏడేడు జన్మల స్వర్గప్రాప్తి లభించేదంటూ వ్యాఖ్యానించారు. ఇది అంబేద్కర్‌ను అవమానించడమేనని కాంగ్రెస్ సభ్యులు ఆ మరునాడు సభలో ధ్వజమెత్తారు. ఇందుకు అమిత్ షా క్షమాపణ చెప్పడంతోపాటు, రాజీనామా చేయాలని పట్టుబట్టడంతో గలభా మొదలైంది. అంతటితో ఆగని విపక్ష పార్టీలు దేశ వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించాయి. ప్రతిపక్ష సభ్యుల దాడిని అడ్డుకునేందుకు అధికారపక్ష సభ్యులు.. హోం మంత్రి ప్రసంగంలోని కొన్ని పదాలను మాత్రమే తీసుకుని కాంగ్రెస్ దేశాన్ని తప్పుదోవ పట్టిస్తోందంటూ ఎదురుదాడి మొదలుపెట్టడంతో పరిస్థితి వేడెక్కింది. ఇక ఇంతటితో ఇది ఆగడం లేదు. అంబేద్కర్‌కు అవమానమంటూ దేశవ్యాప్త ఆందోళనలకు కాంగ్రెస్ పిలుపునిచ్చింది. వారంపాటు ఉద్యమిస్తామని పేర్కొంది. నిజానికి నిర్మలా సీతారామన్ మరోమారు కొన్ని వస్తువులపై జిఎస్టీ వడ్డించారు. ఇన్సూరెన్స్ పథకాలపై జిఎస్టీ నిర్ణయాన్ని వాయిదా వేశారు. వీటిపై విపక్షాలకు కొంచెం కూడా చురుకు అంటడం లేదు. ఈ జిఎస్టీ వడ్డింపుల కారణంగా ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. జిఎస్టీ బాదుడు ఇక ఆగదన్న రీతిలో నిర్మలా సీతారామన్ నిర్ణయాలు ఉంటున్నాయి. ఈ క్రమంలో మోడీ పతనం దీంతోనే ప్రారంభం అయ్యిందని చెప్పవచ్చు. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కొద్దిగా తమ రుచి చూపారు. జిఎస్టీపై చర్చించి ప్రజలపై భారం పడకుండా చూసుకోవాల్సిన మోడీ అలా ఆలోచించడం లేదు. దీనిని బ్రహ్మపదార్థంగా ప్రచారం చేసుకుంటున్నారు. 18శాతం వరకు జిఎస్టీ కారణంగా ప్రజలపై ప్రత్యక్ష భారం పడుతోంది. అంతిమంగా ప్రతి పన్నుకు ప్రజలే బాధితులు. ఇది వ్యాపారులపై భారం పడదన్న ఇంగితం లేని పాలకులు మనకు దాపురించారు. దీనిపై విపక్షాలు పోరాడడం లేదు. ఇన్సూరెన్స్‌లపై జిఎస్టీ బాదుడుపై ప్రస్తావించినా పట్టించుకోవడం లేదు. నిజానికి జిఎస్టీని సమీక్షించకుంటే హనుమంతుడి తోక లంకను తగులబెట్టిన చందాన, బిజెపి సామ్రాజ్యాన్ని జిఎస్టీ తగులబెట్టడం ఖాయం.

# తన దార్శనికత, సంకల్పంతో దేశాన్ని తీర్చిదిద్దిన రాజనీతిజ్ఞుడు

# అటల్ జీకి నివాళులు




డిసెంబర్ 25. ఈరోజు మనందరికీ చాలా ప్రత్యేకమైన రోజు. దేశ ప్రజలు ప్రియతమ మాజీ ప్రధాని శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయీ జీ శత జయంతిని జరుపుకొంటున్న వేళ ఇది. ఆయన ఎంతో మందికి ప్రేరణను ఇస్తూ ఒక రాజనీతి కోవిదునిగా సమున్నత స్థానంలో నిలిచారు.

దేశాన్ని 21వ శతాబ్దంలోకి నడిపిన మహనీయునిగా అటల్ జీకి మన దేశ ప్రజలు ఎన్నటికీ రుణపడి ఉంటారు. ఆయన 1998లో ప్రధానిగా పదవీప్రమాణం స్వీకరించిన తరుణంలో... మన దేశం రాజకీయ అస్థిరత్వంతో కొట్టుమిట్టాడుతోంది. దాదాపు తొమ్మిదేళ్లలో నాలుగుసార్లు లోక్‌సభకు ఎన్నికలు జరగడాన్ని మనం చూశాం. దేశ ప్రజానీకం సహనాన్ని కోల్పోతూ, ఈ ప్రభుత్వాలు వాటి బాధ్యతను సమర్థంగా నెరవేర్చగలుగుతాయా? అనే అనుమానంలో పడిపోయారు. ఈ స్థితిని అటల్ జీ మార్చివేసి స్థిరమైన, ప్రభావవంతమైన పాలనను అందించారు. ఒక సామాన్య కుటుంబం నుంచి వచ్చిన ఆయన సామాన్య పౌరుల కష్టాలు అర్థం చేసుకున్నారు. ప్రభుత్వానికి దక్షత ఉంటే ఎంతటి పరివర్తనను తీసుకురావచ్చో ఆయన చేతల్లో చూపించారు.

అటల్ జీ నాయకత్వం ఎన్నో రంగాల్లో చాలా కాలంపాటు గణనీయ ప్రభావాన్ని చూపించింది. ఆయన పదవీ కాలంలో సమాచార సాంకేతిక విజ్ఞానం (ఐటీ), టెలికం, కమ్యూనికేషన్స్ రంగాల్లో గొప్ప పురోగతి చోటుచేసుకొంది. యువశక్తి అత్యంత చైతన్యవంతంగా ఉన్న భారత్ వంటి ఒక దేశానికి ఇది చాలా ముఖ్యం. అటల్ జీ నాయకత్వంలో ఏర్పాటైన ఎన్‌డీఏ ప్రభుత్వం టెక్నాలజీని సామాన్య పౌరులకు అందుబాటులోకి తేవడానికి చాలా శ్రద్ధ తీసుకుంది. అదే సమయంలో భారత్‌లో సంధాన సదుపాయాల కల్పన విషయంలోనూ ముందుచూపు కనిపించింది. స్వర్ణ చతుర్భుజి ప్రాజెక్టును ఈనాటికీ చాలా మంది గుర్తు పెట్టుకుంటున్నారు. ఈ ప్రాజెక్టు దేశంలో అనేక ప్రాంతాలను ఒకదానితో మరొక దాన్ని అనుసంధానం చేసింది. ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన వంటి కార్యక్రమాలను అమలుచేయడం ద్వారా స్థానికంగా కూడా సంధానాన్ని పెంపొందింప చేయడానికి వాజ్‌పేయీ ప్రభుత్వం చేసిన కృషి అంతే గుర్తించదగ్గది. ఇదే మాదిరి ఆయన ప్రభుత్వం ఢిల్లీ మెట్రోను ఏర్పాటు చేయడానికి పడ్డ శ్రమ అంతా ఇంతా కాదు. ఇది మెట్రో కనెక్టివిటీకి ఊతాన్నిచ్చింది. ఢిల్లీ మెట్రోకు ఒక ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాల రంగ ప్రాజెక్టు అనే పేరు ప్రఖ్యాతులున్నాయి. వాజ్‌పేయీ ప్రభుత్వం ఆర్థిక వృద్ధిని పెంచడమొక్కటే కాక, దూరదూరాల్లో ఉన్న ప్రాంతాలను చేరువచేసి ఏకత, సమగ్రత వర్ధిల్లేటట్టు చూసింది.

సామాజిక రంగం విషయానికి వస్తే, సర్వ శిక్షా అభియాన్ వంటి కార్యక్రమం దేశవ్యాప్తంగా ప్రజలకు, ముఖ్యంగా పేదలకూ, సమాజం లో ఆదరణకు నోచుకోకుండా ఉండిపోయిన వర్గాలవారికీ ఆధునిక విద్యను అందుబాటులోకి తేగలిగే ఒక భారతదేశాన్ని ఆవిష్కరించాలని అటల్ జీ కన్న కలను గురించి ప్రధానంగా చెబుతుంది. అలాగే, ఆశ్రిత పక్షపాతం, దశాబ్దాల పాటు ఎదుగూబొదుగూ లేని ఆర్థిక ఆలోచనావిధానాలతో సాగిన దేశంలో.. ఆర్థిక పురోగతికి బాటవేసి, అనేక ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టేందుకు ఆయన ఆధ్వర్యంలోని ప్రభుత్వం చొరవ తీసుకుంది.

వాజ్‌పేయీ గారి అద్భుత నాయకత్వానికో చక్కటి ఉదాహరణ 1998 వేసవిలో జరిగిన ఒక సంఘటనే తార్కాణం. ఆయన ప్రభుత్వం మే 11న పదవీ బాధ్యతలు చేపట్టింది. వెనువెంటనే పోఖ్రాన్‌లో అణు పరీక్షలను నిర్వహించింది, 'ఆపరేషన్ శక్తి' పేరిట ఈ పరీక్షలు ప్రసిద్ధమయ్యాయి. ఈ పరీక్షలు భారత్ శాస్త్రవేత్తల శక్తిని నిరూపించాయి. భారత్ ఈ రకమైన పరీక్షలను నిర్వహించడమా..? అని ప్రపంచం విస్తుపోయింది. ప్రపంచ దేశాలు వాటి ఆగ్రహాన్ని చాలా స్పష్టంగా వ్యక్తం చేశాయి. ఆ సమయంలో ఏ సామాన్య నేత అయినా ఒత్తిడికి తలొగ్గేవారు. కానీ, అటల్ జీ భిన్నమైన వ్యక్తి. అప్పుడు జరిగిందేమిటి? భారత్ దృఢంగా నిలబడటమే కాక, మరో రెండు రోజుల తరువాత అంటే మే 13న రెండో దఫా పరీక్షలు నిర్వహించింది. 11వ తేదీనాటి పరీక్షలు విజ్ఞానశాస్త్ర నైపుణ్యాన్ని చాటితే, 13వ తేదీన నిర్వహించిన పరీక్షలు సిసలైన నాయకత్వం అంటే ఏమిటో



రుజువుచేశాయి. బెదిరింపులకో, ఒత్తిడికో లొంగిపోయే రోజులు గతించిపోయాయని ప్రపంచానికి ఆయన ఒక సందేశాన్ని పంపారు. అప్పటి వాజ్‌పేయీ జీ నాయకత్వంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం అంతర్జాతీయ ఆంక్షల్ని ఎదుర్కొంటూనే గట్టిగా నిలబడింది. భారత్ తన సార్వభౌమత్వాన్ని పరిరక్షించుకొనే హక్కును నిలబెట్టుకొంటూ, ఏక కాలంలో ప్రపంచ శాంతిని అత్యంత బలంగా సమర్థించే దేశంగా కూడా నిలిచింది.

భారత ప్రజాస్వామ్య వ్యవస్థను, దాన్ని బలోపేతం చేయాల్సిన అవసరాన్ని అటల్‌జీ అర్థం చేసుకున్నారు. దేశ రాజకీయాల్లో సంకీర్ణాలను పునర్నిర్వచించిన ఎన్‌డీయేకు అటల్‌జీ నాయకత్వం వహించారు. అందరినీ ఒక్క చోట చేర్చి అభివృద్ధి, జాతీయ ప్రగతి, ప్రాంతీయ ఆకాంక్షలను నెరవేర్చే శక్తిగా ఎన్డీయేను తయారుచేశారు. ఆయన రాజకీయ ప్రయాణంలో అడుగడుగునా రాజనీతిజ్ఞత కనిపిస్తుంది. గుప్పెడు మంది ఎంపీలున్న పార్టీకి చెందిన వ్యక్తి అయినప్పటికీ ఆయన మాటలు ఆ సమయంలో శక్తిమంతమైన కాంగ్రెస్ పార్టీని గడగడలాడించేవి. ప్రధానమంత్రిగా తనదైన శైలిలో విపక్షాల విమర్శలను తిప్పికొట్టేవారు. ఎక్కువ కాలం ప్రతిపక్షంలోనే ఉన్నప్పటికీ, తనను ద్రోహిగా ముద్ర వేసే స్థాయికి కాంగ్రెస్ పార్టీ దిగజారినప్పటికీ ఎవరిపైనా ఆయన ద్వేషం పెంచుకోలేదు.

అధికారం కోసం ఏనాడూ ఆయన అవకాశవాద రాజకీయాలకు పాల్పడలేదు. 1996లో ప్రతికూల పరిస్థితుల్లో సైతం ఆయన రాజీనామా చేయడానికి మొగ్గు చూపారే తప్ప ఎలాంటి నీచ రాజకీయాలకు, బేరసారాలకు పాల్పడలేదు.. 1999 లో కేవలం ఒకే ఒక్క ఓటు తేడాతో ఆయన ప్రభుత్వం కూలిపోయింది. ఆ సమయంలో జరిగిన అనైతిక రాజకీయాలను సవాలు చేయమని చాలా మంది చెప్పినప్పటికీ ఆయన మాత్రం న్యాయబద్ధంగానే ముందుకు వెళ్లాలని నిర్ణయించుకున్నారు. చివరకు అద్భుతమైన ప్రజాతీర్పుతో తిరిగి అధికారాన్ని చేపట్టారు.

రాజ్యాంగాన్ని పరిరక్షించే విషయంలో అటల్‌జీ ఉన్నత స్థానంలోనే ఉంటారు. డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదానం ఆయన్ను తీవ్రంగా ప్రభావితం చేసింది. కొన్నేళ్ల తర్వాత జరిగిన ఎమర్జెన్సీ వ్యతిరేక ఉద్యమంలో ఆయన ప్రధాన భూమిక పోషించారు. ఆత్యయిక పరిస్థితి తర్వాత, 1977 ఎన్నికలకు ముందు తాను స్థాపించిన (జన్ సంఘ్) పార్టీని జనతా పార్టీలో విలీనం చేసేందుకు ఆయన అంగీకరించారు. ఇది ఆయనతో పాటు ఇతరులను సైతం బాధించిన నిర్ణయమని నేను భావిస్తున్నాను. కానీ రాజ్యాంగాన్ని పరిరక్షించడమే ఆయనకు ప్రధానం.

భారతీయ సంస్కృతితో అటల్‌జీ ఎంతగా మమేకమయ్యారో కూడా గమనించాల్సిందే. భారత విదేశీ వ్యవహారాల మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఆయన, ఐక్యరాజ్య సమితిలో హిందీలో ప్రసంగించిన తొలి భారతీయ నేతగా నిలిచారు. భారతీయ వారసత్వం, గుర్తింపు పట్ల ఆయన ఎంత గర్వంగా ఉండేవారో అంతర్జాతీయ వేదికపై చెరగని ముద్ర వేసిన ఈ ఒక్క ఉదాహరణ చాలు.

అటల్‌జీ వ్యక్తిత్వం అయస్కాంతం లాంటిది. ఆయన జీవితం సాహిత్యం, అభివ్యక్తి పట్ల ప్రేమతో నిండిపోయింది. ఆయన ఓ గొప్ప రచయిత, కవి. స్ఫూర్తి నింపేందుకు, ఆలోచనలను రేకెత్తించేందుకు, ఓదార్పును అందించేందుకు తన మాటలను ఉపయోగించేవారు. ఆయన అంతర్మథనానికి, దేశం పట్ల ఉన్న ఆకాంక్షలకు ఆయన కవిత్వం అద్దం పడుతుంది. వయసుతో నిమిత్తం లేకుండా ప్రజలందరినీ ఉత్తేజపరుస్తూనే ఉంటుంది.

అటల్‌జీ నుంచి నేర్చుకొనే, సంభాషించే అవకాశం దక్కడం నాలాంటి ఎంతో మంది భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు ఓ గొప్ప వరం. బీజేపీకి ఆయన అందించిన సేవలు వెలకట్టలేనివి. ఆ రోజుల్లో కాంగ్రెస్ ఆధిపత్యానికి ప్రత్యామ్నాయంగా నిలిచిన ఒక దీటైన వ్యక్తి వాజపేయీజీ. పార్టీ తొలినాళ్ళ నుంచి ఎటువంటి సవాళ్లు ఎదురైనప్పటికీ శ్రీ ఎల్‌కే అద్వానీ, డా. మురళీ మనోహర్ జోషి లాంటి దిగ్గజాలతో కలిసి వాటిని సమర్థంగా ఎదుర్కొంటూ పార్టీని విజయపథంలో నడిపించారు. సిద్ధాంతం, అధికారం మధ్య ఒకదాన్ని ఎంచుకోవాల్సిన సందర్భాలు ఎదురైతే ఆయన మొదటిదానినే ఎంచుకొనేవారు. కాంగ్రెస్ చూపిస్తున్న ప్రపంచాన్ని కాకుండా, మరో దృక్కోణంలో ప్రపంచాన్ని చూడటం సాధ్యమేనని ఆయన దేశాన్ని ఒప్పించగలిగారు.

అటల్ జీ శత జయంతి వేళ ఆయన ఆశయాలను, ఆకాంక్షలను నెరవేర్చేందుకు మనల్ని మనం పునరంకితం చేసుకోవాలి. ఆయన అనుసరించిన సుపరిపాలన, ఐక్యత, ప్రగతి అనే నియమాలను ప్రతిబింబించే భారత్‌ను నిర్మించడానికి మనం కృషి చేద్దాం. మన దేశ సామర్థ్యంపై అటల్ జీకి ఉన్న అచంచలమైన విశ్వాసం ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని, కష్టపడి పనిచేసేలా మనల్ని ప్రేరేపిస్తుంది.



నరేంద్ర మోదీ,
భారత ప్రధాన మంత్రి

# భారత రాజకీయ దార్శనికుడు -అటల్

**అటల్ బిహారీ వాజపేయి జీవిత విశేషాలు:**

**1. ప్రారంభ జీవితం:**

డిసెంబర్ 25, 1924న మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో జన్మించారు. ఆయన రాజకీయ శాస్త్రం మరియు చట్టంలో చదువుకున్నారు. బాల్యంలోనే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (RSS)లో చేరారు.

1. అటల్ బిహారీ వాజపేయి (1924–2018) భారతదేశానికి చెందిన ప్రఖ్యాత రాజకీయనేత, గొప్ప ప్రసంగకారుడు, మరియు కవి.
2. అటల్ బిహారీ వాజపేయి భారతదేశ 10వ ప్రధానమంత్రిగా సేవలందించారు. ఆయన మితవాది రాజకీయ దృక్పథం, చరిత్రాత్మక నిర్ణయాలు, మరియు అంతర్జాతీయ సంబంధాలపై దృష్టి సారించిన నాయకుడిగా గుర్తింపు పొందారు.
3. భారతదేశంలో కోర్టులలో ఎక్కువ పెండింగ్ కేసులు, యాక్సిడెంట్ కేసులు ఉన్నాయని చెప్పేసి, దానికి ప్రధాన కారణం నాణ్యత లేని ఇరుకైన రోడ్లు అని గుర్తించి వాజపేయి గారు ప్రధానమంత్రిగా ఉన్న సమయంలోనే దేశంలో ముఖ్యంగా నేషనల్ హైవే లు స్టార్ట్ చేసింది అటల్ బిహారీ వాజపేయి గారు. ఒక దేశం, ఒక దేశంతో యుద్ధం చేసినప్పుడు ఎంతమంది చనిపోతున్నారో అంతమంది భారతదేశంలో ఆక్సిడెంట్లో చనిపోతున్నారు అని చెప్పేసి భారతదేశానికి నాణ్యమైన నేషనల్ హైవే లు అవసరం అని చెప్పేసి వాజపేయి గారు దేశం అంతా జాతీయ రహదారుల నిర్మాణాలను ప్రారంబించారు .

**4. సర్వ శిక్షా అభియాన్:**

ముఖ్యంగా దేశం లో , గ్రామాలలో బాలికలు చదువుకోవాలి అని , విద్యా ప్రమాణాలను పెంచేందుకు సర్వ శిక్షా అభియాన్ ప్రారంభించారు.

**5. పోఖ్రాన్–II అణు పరీక్షలు (1998):**

భారతదేశం అణు శక్తిగా నిలబడి ప్రపంచానికి తన సామర్థ్యాన్ని చాటింది, ఎప్పటికి అయినా పాకిస్థాన్ తో ముప్పు ఉంటుంది. దేశ రక్షణ చాల ప్రధానమైన అంశం అని భారతదేశనికి రక్షణ కోసం అణు బాంబును తయారుచేపించారు.

**6. సాహిత్య సేవలు:**

వాజపేయి గారు గొప్ప కవి. ఆయన రచనలు దేశభక్తి, ప్రకృతి, మరియు మానవ విలువలపై అధికంగా ఆధారపడ్డాయి.

**7. భారతరత్న పురస్కారం :**

అటల్ బిహారీ వాజపేయి మరణానంతర గౌరవంగా 2015లో ఆయనకు భారతరత్న పురస్కారం ప్రదానం చేశారు. ఆయన జన్మదినం, డిసెంబర్ 25,ను సుశాసన దినోత్సవం (Good Governance Day)గా జరుపుకుంటున్నారు

8. ప్రధాన్ మంత్రి గ్రామీణ సడక్ యోజన (PMGSY) 2000లో అటల్ బిహారీ వాజపేయి గారు ప్రధానమంత్రి పదవీకాలంలో ప్రారంభించబడింది.

**పథక ప్రారంభం:**

**తేదీ:** 2000 డిసెంబర్ 25 (అటల్ బిహారీ వాజపేయి గారి పుట్టినరోజు సందర్భంగా ప్రారంభించబడింది).

**లక్ష్యం:** గ్రామీణ ప్రాంతాలను ప్రధాన రహదారులతో కనెక్ట్ చేసి ఆర్థిక అభివృద్ధిని ప్రోత్సహించడం. ఈ పథకం వాజపేయి గారి యొక్క గ్రామీణ అభివృద్ధిపై దృష్టి మరియు మౌలిక సదుపాయాల మెరుగుదలకు పునాది వేసిన గొప్ప నాయకుడు .

**ప్రధాన్ మంత్రి గ్రామీణ సడక్ యోజన (PMGSY) విజయాలు:**

లక్షలాది గ్రామాలు ఈ పథకంలో భాగంగా రోడ్ల ద్వారా కనెక్ట్ అయ్యాయి.రోడ్ల అభివృద్ధి ద్వారా గ్రామీణ ప్రాంతాలలో సామాజిక, ఆర్థిక మార్పులకు దోహదపడ్డాయి . వ్యవసాయ మార్కెట్లకు చేరుకోగలిగే వ్యవసాయదారుల సంఖ్య గణనీయంగా పెరిగింది. గ్రామీణ ప్రజలకు మార్కెట్లు, విద్యాసంస్థలు, మరియు ఆరోగ్య సేవలు అందుబాటులోకి వచ్చాయి . గ్రామీణ జీవన ప్రమాణలు మెరుగుపడ్డాయి .



డాక్టర్. కాసం వెంకటేశ్వర్లు యాదవ్
జనరల్ సెక్రటరీ ,బిజెపి తెలంగాణ ,

## మహా పడిపూజ కార్యక్రమానికి బండి సంజయ్ ను ఆహ్వానించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు...



**కూకట్ పల్లి డిసెంబర్ 24 వెలుతురు:**
హరిహర పుత్ర శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవం ఈ నెల 31'వ తేదీన కూకట్ పల్లీ వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న సందర్భంగా మహా పడి పూజకు హాజరవ్వాలని కోరుతూ మంగళవారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ని కరీంనగర్ లో వడ్డేపల్లి రాజేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి ఆహ్వానించారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధితో పేదలకు మెరుగైన వైద్యం

- తోటకూర వజ్రేష్ యాదవ్



**మేడిపల్లి వెలుతురు:**
ముఖ్యమంత్రి సహాయనిధితో పేదలకు మెరుగైన వైద్యం అందుతుందని మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. మంగళవారం నాడు మేడ్చల్ నియోజకవర్గం పరిధిలోని వివిధ మండలాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కలను అందచేశారు. నా రెడ్డి రమ్య రెడ్డి, అటేల్లి మేడ్చల్ మున్సిపాలిటీ 60,000
సింగం అనసూయ లక్ష్మాపూర్ మూడు చింతలపల్లి మండల్ 60,000
జగదీశ్వర్ జగన్ కూడా మూడు చింతలపల్లి మండలం 39,000
మహేశ్వరి రావల్ కాల్ మేడ్చల్ మండల్ 27,000

## సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్..



**కూకట్ పల్లి డిసెంబర్ 24 వెలుతురు:**
క్రిస్మస్ పండుగ సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని కమలమ్మ కాలనీ, పీజేఆర్ నగర్ కాలనీ లలో సోమవారం రాత్రి నిర్వహించిన సెమి క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ హాజరై ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ ఇజ్రాయిల్, సత్యరాజ్, విక్టర్ ఇమ్మానుయేల్, దయానిధి, దేవదాస్, నాగభూషణం, సీమోను, ఏసుబాబు, రవీందర్, కరీమ్, బషీర్, ఖలీమ్, కోరా ముత్యాలరావు, సాయిబాబు, రాఘవులు, తదితరులు పాల్గొన్నారు.


## నిరుపేదల జోలికి వస్తే సహించేది లేదు..

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు..



**కూకట్ పల్లి డిసెంబర్ 24 వెలుతురు:**
నిరుపేదల జోలికి వస్తే సహించే ప్రసక్తే లేదని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కెపిహెచ్బి కాలనీ 9 వ ఫెజ్ నుండి 5 వ ఫేజ్ వరకు ట్రాఫిక్ పోలీసులు, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి నిరుపేదలు ఏర్పరచుకున్న డబ్బాలను తొలగించడం బాధాకరమని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఫుట్ పాతులపై జీవనం సాగిస్తున్న నిరుపేదల పట్ల జిహెచ్ఎంసి అధికారులు ట్రాఫిక్ పోలీసులు, నిరుపేదలు ఏర్పరచుకున్న డబ్బాలను తొలగించడం దౌర్భాగ్యమైన చర్యలని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డుపై వ్యాపారం చేసుకొని బ్రతికే నిరుపేదల జోలికి వస్తే సహించే ప్రసక్తి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు , మాజీ కార్పొరేటర్ బాబురావు, సాయిబాబా చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో కొత్తగా నియమించబడిన మెడికల్ ఆఫీసర్ల కోసం ఆరియెంటేషన్ కార్యక్రమం



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వెలుతురు డిసెంబర్ 24:**
జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి (డిఎంహెచ్ఓ) డా. టీ. రఘునాథ్ స్వామి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని వివిధ బస్తీ దవాఖానాల్లో నియమించబడిన మెడికల్ ఆఫీసర్ల కోసం ఆరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం మెడికల్ ఆఫీసర్లను బస్తీ దవాఖానాల కార్యాచరణ రూపం మరియు అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టారు .మార్గదర్శన కార్యక్రమంలో, డా.రఘునాథ్ స్వామి ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ యొక్క కార్యాచరణపై సమగ్ర అవగాహనను అందించారు. బస్తీ దవాఖానాల పనితీరు మరియు అందించబడే విస్తృత సేవల గురించి వివరించారు. వీటిలో ముఖ్యమైనవి , గర్భిణి స్త్రీల ఆరోగ్యం మరియు శ్రేయస్సును నిర్ధారించేందుకు పర్యవేక్షణ ఏఎన్సీ (అంతెనాటల్ కేర్) సేవలు, వైద్య పరిస్థితులను సమయానికి గుర్తించి చికిత్స అందించేందుకు నిర్ధారణ సేవలను అందించడం. (తెలంగాణ దయగ్నొస్టిక్స్ శాంపిల్ కలెక్షన్స్) ఓపి సేవలు , తక్షణ వైద్య అవసరాలను తీర్చడంలో సాధారణ ఆరోగ్య సేవలను & నాన్ కమ్యూనికబుల్ డిసీజ్ చికిత్స అందించడం. డా.రఘునాథ్ స్వామి, నిర్దేశించిన పనివేళల్ని పాటించడం మరియు సేవల దృష్టి కలిగి ఉండడం మీద ప్రాధాన్యతను వివరించారు. రోగుల సంరక్షణ మరియు సమాజ ఆరోగ్య అభివృద్ధిని ప్రాధాన్యతగా తీసుకోవాలని మెడికల్ ఆఫీసర్లను ప్రోత్సహించారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య కార్యాలయం బస్తీ దవాఖానాల ద్వారా ఆరోగ్య సంరక్షణను బలోపేతం చేయడం మరియు నాణ్యమైన సేవలను ఈ కార్యక్రమంలో, డా. సరస్వతి,జిల్లా టీకాల అధికారి , శ్రీమతి మంజుల రాజేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రోగ్రామ్ అధికారి (ఎన్హెచ్ఎమ్) పాల్గొన్నారు



# నో డిటెన్షన్ విధానము రద్దు చేస్తే పేదలు విద్యకు దూరమయ్యే ప్రమాదం

- తెలంగాణ రాష్ట్రంలో ఇప్పుడున్న విధానాన్నే కొనసాగించాలి
- బాలల హక్కుల సంక్షేమ సంఘం విజ్ఞప్తి



**ఇంజమూరి రఘునందన్**
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
బాలల హక్కుల సంక్షేమ సంఘం

**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 24:**
పాఠశాల విద్యకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. నో డిటెన్షన్ విధానాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. నో డిటెన్షన్ విధానం ప్రకారం ఒకటి నుంచి 8 తరగతి వరకు విద్యార్థులను ఫెయిల్ చేయడం కానీ స్కూల్ నుంచి బహిష్కరించండి గానీ చేయకూడదు. ఇదే ఇప్పటి వరకు కొనసాగుతున్న నాన్ డిటెన్షన్ విధానం. వారు ప్రాథమిక విద్య అనగా ఒకటి నుండి 8 తరగతుల వరకు పూర్తి చేసుకునే వరకు ఆటోమేటిగ్గా పై తరగతులకు ప్రమోట్ చేయబడతారు. వీరికి పరీక్షలు నిర్వహించినప్పటికీ గ్రేడ్స్ ఇచ్చి పై తరగతికి ప్రమోట్ చేస్తారు. ఎవరిని ఫెయిల్ చేయరు. ఇదే నో డిటెన్షన్ పాలసీ. ఇప్పుడు నో డిటెన్షన్ పాలసీని మార్పులు చేస్తూ కేంద్ర ప్రభుత్వం 5, 8 తరగతులకు పరీక్షలు నిర్వహించాలని వారు పరీక్షల్లో ఉత్తీర్ణులు కానిచో వారికి తిరిగి రెండు నెలలలో మళ్ళీ పరీక్షలు నిర్వహించి ఉత్తీర్ణు అయితేనే పైతరగతులకు పంపబడతారని ఉత్తీర్ణులు కాని వారు అదే తరగతిలో తిరిగి చదవాల్సి ఉంటుందని సోమవారము నాడు ఒక గెజిట్ నోటిఫికేషన్ ద్వారా ఉత్తర్వులు విడుదల చేయడం జరిగింది. అయితే విద్య రాష్ట్రాల పరిధిలోని(ఉమ్మడి జాబితా) అంశమైనందున గెజిట్ను అనుసరించి రాష్ట్రాలు ఈ విషయంలో తగు చర్యలు తీసుకోవచ్చని కేంద్రం తెలిపింది.

పాఠశాల విద్య రాష్ట్ర జాబితాలోని అంశము కనుక నో డిటెన్షన్ విధానాన్ని రద్దు చేసే విషయంలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలే నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వాలకు నిర్ణయం తీసుకునే వెసూలుబాటు కేంద్ర ప్రభుత్వం కల్పించింది. ఇప్పటి వరకువిద్యా హక్కు చట్టం - 2009, సెక్షన్ 16 ప్రకారము బడిలో ప్రవేశం పొందిన బాలలను ఎలిమెంటరీ విద్యా పూర్తయ్యే వరకు బడి నుంచి తొలగించకూడదు. అదేవిధంగా సెక్షన్ 30 ప్రకారము ఎలిమెంటరీ విద్యా పూర్తయ్యే వరకు పిల్లలు ఎలాంటి బోర్డు పరీక్షలు రాయాల్సిన అవసరం లేదు.

ఐతే కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నో డిటెన్షన్ రద్దు విధానాన్ని రాష్ట్రంలో గనుక అమలుపరిస్తే పాఠశాల విద్యలో డ్రాప్ అసౌట్స్ మరింతగా పెరిగే అవకాశం ఉందని తద్వారా పేదవారు విద్యకు మరింత దూరం అయ్యే ప్రమాదం ఉందని బాలల హక్కుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంజమూరి రఘునందన్ అన్నారు.

ఇప్పటి వరకు రెండు తెలుగు రాష్ట్రాల్లో నాన్ డిటెన్షన్ విధానమే కొనసాగుతున్నది. కేంద్ర యాజమాన్యంలోని కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ విద్యాలయాలు, సైనిక్ స్కూల్స్ లాంటి దాదాపు 3000 ల స్కూల్స్ కు మాత్రమే కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ నో డిటెన్షన్ రద్దు విధానము వర్తించనున్నది.

విద్యాహక్కుచట్టం-2009 కు 2019 లో చేసిన సవరణల ప్రకారం.. దాదాపు 16 రాష్ట్రాలు, ఢిల్లీ సహా రెండు యూటీలు 5, 8వ తరగతులకు ఇప్పటికే నో-డిటెన్షన్ విధానాన్ని రద్దు చేశాయి. తాజాగా కేంద్రం కూడా ఇప్పుడు ఈ విధానాన్ని రద్దు చేసింది. దాంతో కేద్ర ప్రభుత్వ యాజమాన్యంలో నడిచే కేంద్రీయ విద్యాలయాలు లాంటి విద్యా సంస్థల్లో ఇక నుండి ఈ నో డిటెన్షన్ విధానం రద్దు కానున్నది.

కేంద్ర ప్రభుత్వం తీసుకవచ్చున ఈ "నో డిటెన్షన్ విధానం రద్దు" అనే నూతన విద్యా విధానాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయవద్దని ఇప్పుడున్న విధానాన్నే కొనసాగించాలనీ బాలల హక్కుల సంక్షేమ సంఘం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి ట్విట్టర్ ద్వారా విజ్ఞాపన పత్రము పంపడం జరిగిందని ఇంజమూరి రఘునందన్ తెలిపారు.

# లిటిల్ స్టార్స్ హై స్కూల్ లో ఘనంగా క్రీస్తు వేడుకలు

**శంకర్ పల్లి వెలుతురు డిసెంబర్ 24**
స్థానిక లిటిల్ స్టార్స్ హై స్కూల్ లో యేసు క్రీస్తు జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకకు స్థానిక మున్సిపాలిటీ చైర్మన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, కౌన్సిలర్ శ్వేత, పాఠశాల కరస్పాండెంట్ సంజిత్ పాల్గొన్నారు. మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మి మాట్లాడుతూ ఏసుక్రీస్తు పుట్టిన రోజునే ప్రపంచ వ్యాప్తంగా క్రిస్మస్ పండుగ జరుపుకుని, ఎంతో పవిత్రంగా భావిస్తారు. జీసస్ జన్మించి నేటికి రెండు వేల ఏళ్లు దాటినా కరుణామయుడుగానూ, దయామయుడుగానూ క్రైస్తవులతో ఆరాధనలను అందుకుంటున్నాడు. 2 వేల ఏళ్ల కిందట రోమ్ సామ్రాజ్యాన్ని పాలించే ఆగస్టస్ సీజర్ తన రాజ్యంలో ఎంత మంది జనాభా ఉన్నారో లెక్కించాడు. సులభంగా ఈ లెక్కలు సేకరించడానికి వీలుగా ప్రజలందరూ ఎవరి స్వగ్రామాలకు వాళ్లు డిసెంబరు 25 తేదీలోగా చేరుకోవాలని ఆజ్ఞాపించాడు. అదే సమయంలో రోమన్ సామ్రాజ్యంలోని నజరేతు పట్టణంలో ఉండే మేరీతో జోసెఫ్‌కు పెళ్లి కుదిరింది. ఒక రోజున మేరీకి గాబ్రియేల్ అనే దేవదూత కలలో కనబడి 'ఓ మేరీ! నీవు దైవానుగ్రహం పొందావు. కన్యగానే గర్భం దాల్చి ఓ కుమారునికి జన్మనిస్తావు. అంతే కాదు పుట్టే బిడ్డకు ఏసు అని




పేరు పెట్టాలని, అతడు దేవుని కుమారుడు' అని తెలియజేసింది. ఏసు అంటే రక్షకుడు అని అర్థం. దేవదూత చెప్పిన విధంగానే మేరీ గర్భం దాల్చింది. ఈ విషయం తెలిసిన జోసెఫ్ ఆమెను వివాహం చేసుకోరాదని నిర్ణయించుకున్నాడు. అయితే ఒక రోజు రాత్రి కలలో అతనికి దేవదూత కనపడి 'మేరీని నీవు విడిచిపెట్టవద్దు. ఆమె భగవంతుని వరంతో గర్భవతి అయింది. కాబట్టి ఆమెకు పుట్టే కొడుకు దేవుని కుమారుడు. తనను నమ్మిన ప్రజలందరిని వాళ్ల పాపాల నుంచి రక్షిస్తాడు' అని పలికింది. జోసెఫ్ దైవాజ్ఞను అనుసరించి మేరీని ప్రేమతో ఆదరించాడు. ఇక, రాజాజ్ఞ ప్రకారం జోసెఫ్, మేరీలు తమ స్వగ్రామమైన బెత్లేహామ్‌కు బయలుదేరారు. అయితే, వారు అక్కడకు చేరుకునేసరికి ఉండటానికి వసతి దొరకలేదు. చివరకు ఒక సత్రం యజమాని తన పశువుల పాకలో వారికి ఆశ్రయం కల్పించాడు. అక్కడే ఏసుకు మేరీ జన్మనిచ్చింది. ఆ రాత్రి ఆ ఊరికి పక్క పొలాల్లో కొంతమంది తమ గొర్రెల మందలకు కాపలా కాస్తున్నారు. ఆ సమయంలో ఆకాశం నుంచి ఒక దేవదూత వారి ముందుకు దిగి వచ్చాడు. అని విద్యార్థులకు యేసు క్రీస్తు గురించి వివరించారు. ఈ వేడుకలో పాఠశాల కరస్పాండెంట్ సంజిత్ కుమార్, ప్రిన్సిపాల్ స్వర్ణలత, ఉపాధ్యాయులు, మరియు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## అధికారుల నిర్లక్ష్యంతోనే అభివృద్ధి పనుల్లో జాప్యం..

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు..

**కూకట్ పల్లి డిసెంబర్ 24 వెలుతురు:**
అధికారుల నిర్లక్ష్యంతోనే అభివృద్ధి పనుల్లో జాప్యం జరుగుతుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం బాలాజీ నగర్ డివిజన్ రెయిన్బో విస్టాస్ వద్ద ఏర్పాటు చేస్తున్న ఎస్టిపి పనులను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ బాబురావు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా నిర్మిస్తున్న ఎస్టిపి పనులు అధికారుల జాప్యం వల్ల పనుల్లో ఆలస్యం జరుగుతుందని అధికారులు సమన్వయం చేసుకొని వెంటనే పనులు పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ అధ్యక్షులు గౌసుద్దీన్, ప్రభాకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# 50 ఏండ్లు నిండిన గీతపనివారలకు ఫించను వెంటనే మంజూరు చేయాలి

- గీత పని వారాల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్

**రామన్నపేట వెలుతురు న్యూస్ డిసెంబర్ 24**

గీత కార్మికుడు ప్రమాదవశాత్తు చనిపోతే వారి భార్యలకు ఫించనును వెంటనే పునరిద్దరించాలి.గీతపనివారల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్. మండల కేంద్రంలో జరిగిన గీత పనివారల సంఘం మండల కౌన్సిల్ సమావేశంలో గీతపనివారల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్ మాట్లాడుతూ గీతపనివారలు తాటిచెట్లు ఎక్కుతూ జీవనోపాధి పొందుతున్నారని, తద్వారా వారి శరీరం, ఎముకలు ధృడత్వాన్ని కోల్పోయి 50 ఏండ్ల లోపే ఎటూ చేతగానీ స్థితికి వెళుతున్నారని అలాంటి వారికి కూడా ఫించను ఇవ్వడానికి ప్రభుత్వం ఎందుకు తాత్సారం చేస్తోందని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.50 ఏండ్లు నిండిన గీత పనివారల వారు మండలంలో 200 మంది ఉన్నారని, వారికి



ఫించను వెంటనే మంజూరు చేయాలని, అదే విధంగా గీతపనివారల కార్మికుడు తాటిచెట్టుపై నుండి పడి , లేదా ప్రమాద వశాత్తు చనిపోతే వారి కుటుంబానికి అండగా ఉండి ఫించనును వెంటనే పునరిద్దరించాల్సిన ప్రభుత్వం ఏవో కారణాలు చూపుతూ ఫించను రాకుండా చేస్తున్నారని, ఈ పరిస్థితి గమనించి ప్రభుత్వం వెంటనే 50 ఏండ్లు నిండిన గీతపనివారలకు,గీతపనివారలు ప్రమాద వశాత్తు చనిపోతే వారి కుటుంబాలకు ఆసరాగా ఉండడం కోసం ఫించన్లను వెంటనే ఇవ్వాలని ఎర్ర రమేష్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండు చేసారు..లేని యెడల జిల్లావ్యాప్తంగా గీతపనివారలతో పెద్దఎత్తున ఆందోళన చేస్తామని చెప్పారు.ఈ సమావేశంలో గీతపనివారల మండల అధ్యక్షులు గంగాపురం వెంకటయ్య, గీతపనివారల సీనియర్ నాయకులు బాలగోని మల్లయ్య, కొమ్మాయిగూడెం గౌడసంఘం అధ్యక్షులు ఎర్ర వెంకటేశం, గీతపనివారల నాయకులు భూపతి నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంకు పాలన చేతకాకే గత బిఆర్ఎస్ ప్రభుత్వం పై ఆరోపణలు

- మునుగోడు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు -రాచకొండ గిరి

**సంస్థాన్ నారాయణపురం వెలుతురు డిసెంబర్ 24:**

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు నిర్వహించిన పత్రిక సమావేశంలో మునుగోడు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు రాచకొండ గిరి పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలో రాష్ట్రం పదెండ్ల వెనుకకు నెట్టివేయ బడింది అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడుస్తున్న పరిపాలనలో కీలక శాఖలైన విద్యాశాఖ, హెూంశాఖ కు మంత్రి లేకపోవడం రాష్ట్రంలో జరుగుతున్న వరుస సంఘటనలు మన కళ్ళ ముందు కనబడు తున్నాయి . గురుకులాలలో కలుషిత ఆహారం తిని విద్యార్థులు చనిపోతున్న వారి తల్లిదండ్రుల ఆర్తనాదాలు, ప్రజల బాధలు ప్రభుత్వం పట్టించుకోకుండా నిమ్మకు నేరెత్తినట్టు వ్యవహరి స్తున్నారు. అదేవిధంగా 6 గ్యారంటీ ల పేరుతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ పార్టీ నాయకులు మోసం చేస్తున్నారు. ఏడాది పాలనలో మోసపోని వర్గమే లేదని రైతులను, విద్యార్థులను, దళితులను, సబ్బండ వర్గాలను ఇబ్బందుల గురిచేస్తుందాని,రైతుబంధు లేదు,దళితబందు లేకపోవడంతో గత బిఆర్ఎస్ సర్కారు పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు కొనసాగింపు లేకపోవడంతో నేడు ప్రజలు కాంగ్రెస్



పార్టీ హామీలను నమ్మి మోసపోయామనే విషయాన్ని గ్రహించారు. చివరకు వృద్ధాప్యంలో చివరి రోజులు గడుపుతున్న వృద్ధులను సైతం మోసగించినది కాంగ్రెస్ పార్టీ అని పింఛన్ల పెంపు,ఎన్నికల ప్రచారం లో వచ్చే నెలలో ఫించన్ పెంచి ఇస్తున్నాం అని ఏడాదైనా దిక్కేలేదని అన్నారు. గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల పేరుతో నతనడకన సర్వే పనులు నిర్వహిస్తున్నారని గ్రామాలల్లో ఎన్ని దరఖాస్తులు వచ్చాయో? ఎన్ని ఇండ్లు మంజూరయ్యాయో అనే వివరాలను అర్హులైన వారిని గ్రామసభ ద్వారా గుర్తించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కమిటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అర్హులకు ఇచ్చే పరిస్థితి కాకుండా కార్యకర్తల పథకంలా మారుతుందని విమర్శించారు. రాజకీయాలకు అతీతంగా సబ్బండ వర్గాలను హక్కును చేర్చుకొని గత దశాబ్ద కాలం పాటు పరిపాలన సాగించిన కేసీఆర్ నాయకత్వాన్నే తెలంగాణ ప్రజలు మళ్ళీ కోరుకుంటున్నారని ఆయన తెలిపారు.కాంగ్రెస్ మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి అబద్ధపు ప్రచారాలు చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీకి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని,కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామాలల్లో తిరిగే పరిస్థితి లేదని తెలిపారు.ఈ సమావేశంలో యువజన విభాగం మండల నాయకులు కొప్పు రామకృష్ణ, సందా శ్రీకాంత్,గుండమల్ల కిరణ్,గుండమల్ల అరవింద్,చెర్క శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దగట్టు జాతర ప్రాంగణాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

**వెలుతురు సూర్యాపేట డిసెంబరు 24?**

సూర్యాపేట జిల్లాలో త్వరలో జరగనున్న దురాజుపల్లి పెద్దగట్టు జాతర పరిసరాలను జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ మంగళవారం పరిశీలించారు. జాతర పరిసరాలను, దేవాలయ ప్రదేశాన్ని, రోడ్డు మార్గాలను, భక్తులు వేచి ఉండే స్థలాలు వాహనాల పార్కింగ్ ప్రవేశాల స్థితిగతులను ఎస్పీ పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం జరిగినదని, ప్రణాళిక ప్రకారం ముందుకెళ్లి జాతరను ప్రశాంతంగా నిర్వహిస్తామని, పెద్దగట్టు జాతర పోలీసు బందోబస్తు కావాల్సిన ఏర్పాట్లను పరిశీలించాలని



స్థానిక పోలీస్ అధికారులకు, స్పెషల్ బ్రాంచ్ పోలీసులకు తెలిపారు. జాతీయ రహదారి వెంట వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

ఇతర శాఖల అధికారులతో కలిసి సమన్వయంగా పని చేయాలని తెలిపారు. జాతర ప్రాంగణంలో కావాల్సిన రక్షణ ఏర్పాట్లకు సంబంధించి ప్రణాళిక రూపొందించుకో వాలని, ఇతర శాఖలతో సమన్వయంతో ముందుకెళ్లాలని సిబ్బందికి సూచించారు. బందోబస్తు ప్రణాళిక పై స్పెషల్ బ్రాంచ్ దృష్టి పెట్టి పని చేయాలని అన్నారు. అనంతరం దైవ దర్శనం చేసుకుని పూజలు నిర్వహించారు. ఎస్పీ వెంట డిఎస్పి రవి, సూర్యాపేట రూరల్ సిఐ రాజశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణం, స్థానిక ఎస్సై మహేశ్వర్, సిబ్బంది ఉన్నారు.

## జర్నలిస్టు శ్రీనివాస్ రెడ్డిని ఫోన్ లో పరామర్శించిన మాజీ మంత్రి హరీష్ రావు

**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 24:**



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గ సీనియర్ జర్నలిస్టు ఎర్బల్ శ్రీనివాస్ రెడ్డిని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు ఫోన్లో పరామర్శించారు. ఇటీవల శ్రీనివాస్ రెడ్డి తల్లి సత్యమ్మ అనారోగ్యంతో హైదరాబాద్ లోని ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి హరీష్ రావు కోహీర్ లో ఉన్న శ్రీనివాస్ రెడ్డిని ఫోన్లో పరామర్శించారు. తల్లి మృతికి సంతాపం ప్రకటించి సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపి మనో ధైర్యం నింపారు.

## రాచకొండ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి ఆహ్వానం

- 5 వ వర్షికోత్సవం నిర్వహిస్తున్న రాచకొండ రాజప్ప సమితి



**సంస్థాన్ నారాయణపురం వెలుతురు డిసెంబర్ 24:**

సంస్థాన్ నారాయణపురం మండలం రాచకొండలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు విచ్చేయాలని రాచకొండ రాచప్ప సమితి సభ్యులు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ 5 వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు ఈనెల 26 నుండి 28 వరకు ఉంటాయని తెలిపారు. అలాగే రాచకొండ ప్రాంతాల్లో అనేక దేవాల యాలు ఉన్నాయి. వాటిని దశల వారీగా అభివృద్ధి చేయాలని కోరారు. రాచకొండ ప్రాంతాన్ని రెచర్ల పద్మనాభా వంశపు రాజుల పాలన కాలం నాటి పురాతన కట్టడాలు ఎన్నో ఉన్నాయి. ఈ కార్యక్రమం లో ఉప్పల లింగస్వామి, వట్టికోటి శేఖర్,రాచకొండ రాచప్ప సమితి సభ్యులు బద్ధుల కృష్ణ కుమార్, సురపల్లి వెంకటేష్, కదారు అంజిరెడ్డి, శ్రీదేవి,కెశెట్టి దశరథ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నుంచి బిజెపిలో చేరిక

**చౌటుప్పల్ మండలం వెలుతురు డిసెంబర్ 24:**

కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వంలో పేద మధ్యతరగతి ప్రజలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అకర్షితులై బిజెపి పార్టీలో చేరుతున్నారని చౌటుప్పల మండల అధ్యక్షులు చినుకని మల్లేష్ యాదవ్ అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ధర్మోజిగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దాసరి రామచంద్రం, గుడ్డేటి శేఖర్ యాదవ్ లు బిజెపి చౌటుప్పల్ మండల అధ్యక్షులు చినుకని మల్లేష్



యాదవ్ సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న పథకాలు నరేంద్ర మోడీ ప్రవేశపెడుతున్న పథకాలు ఎక్కువ ప్రజలకు చేరువయ్యా అని మోదీ పాలన ప్రజలు సంతృప్తిగా ఉండాలని కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత నాయకులు కార్యకర్తలు పై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గుజ్జుల సురేందర్ రెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ట కృష్ణ,మండల ప్రధాన కార్యదర్శి పక్కిర్ శ్రీనివాస్ రెడ్డి, బూత్ అధ్యక్షులు గునుగంటి స్వామి, కార్యదర్శి జక్కలి శ్రీశైలం యాదవ్, వట్టి లింగస్వామి, పిసాటి నర్సిరెడ్డి, పగిల్ల కిరణ్ రెడ్డి, కొంతం గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘం క్యాలెండరు ను ఆవిష్కరించిన టెస్కాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య



**తుర్కయంజాల్,వెలుతురు: డిసెంబర్ 24**

తుర్కయంజాల్ రైతు సేవా సహకార సంఘం నూతన క్యాలెండరు (2025)ను మంగళవారం టెస్కాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైతులకు మెరుగైన సేవలు అందించడమే సహకార సంఘాల లక్ష్య అన్నారు. సహకార సంఘాల సేవలను రైతులు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి రంగారెడ్డి జిల్లా మాజీ చైర్మన్ వంగేటి లక్ష్మా రెడ్డి, తుర్కయంజాల్ రైతు సేవా సహకార సంఘం డైరెక్టర్ లు సామ సంజీవరెడ్డి, కృష్ణా రెడ్డి, లక్ష్మమ్మ, కార్యదర్శి రాం దాస్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 37వ హైదరాబాద్ బుక్ ఫెయిర్ సందర్శించిన ఎంఎల్ సి,ప్రొఫెసర్ కోదండరాం




( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 24:**

తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు, శాసనమండలి సభ్యులు ప్రొఫెసర్ కోదండరాం మంగళ వారం 37వ హైదరాబాద్ బుక్ ఫెయిర్ ను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన పుస్తక స్టాళ్లను పరిశీలించి, పలు పుస్తకాలను కొనుగోలు చేశారు. పుస్తక పఠనం సమాజాన్ని చైతన్యవంతం చేస్తుందని, వ్యక్తిత్వ వికాసానికి పుస్తకాలు ఎంతో ఉపయోగపడతాయని కోదండరాం పేర్కొన్నారు.అదేవిధంగా సబ్బని లక్ష్మీ నారాయణ రచించిన "సబ్బని సమగ్ర తెలంగాణ సాహిత్యం" పుస్తకాన్ని ఈ సందర్భంగా ఆవిష్కరించారు. తెలంగాణ సాహిత్యాభివృద్ధికి ఇలాంటి పుస్తకాలు, ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయని కోదండరాం అభిప్రాయపడ్డారు.ప్రతి ఒక్కరూ ఇలాంటి ప్రదర్శనల్లో పాల్గొని పుస్తకాల పఠనాన్ని ప్రోత్సహించాలని కోదండరాం పిలుపునిచ్చారు.

# హయత్ నగర్ కోర్టులో ఈ సేవ కేంద్రం ప్రారంభం

- హయత్ నగర్ బార్ అధ్యక్షుడు బొడ్డు బిక్షపతి గౌడ్




**వెలుతురు ,హయత్ నగర్, డిసెంబర్ 24:**

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ ఆరాదే మంగళ వారం తెలంగాణ జిల్లాల్లోని 29 తాలూకా కోర్టుల్లో ఈ సేవ కేంద్రాలను వర్చ్యువల్ గా ప్రారంభించారు.ఇందులో భాగంగా 14 మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ ఇంచార్జ్ జడ్జ్ శ్రద్ధ సహిగల్ హయత్ నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బొడ్డు బిక్షపతి గౌడ్ తో కలిసి హయత్ నగర్ కోర్టులో ఈ సేవ కేంద్రాన్ని ప్రారంభించారు,ఈ సందర్భంగా హయత్ నగర్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బొడ్డు బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ భవిష్యత్తులో కోర్టులో కేసులు మొత్తం ఈ ఫైలింగ్ చేయవలసి ఉంటుందని కావున ఈ సేవ కేంద్రన్ని ఉపయోగించుకోవాలని హైకోర్టు ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు,ఈ కార్యక్రమంలో హయత్ నగర్ కోర్టు బార్ జనరల్ సెక్రెటరీ నందుటి సంతోష్ కుమార్ గౌడ్, ట్రెజరర్ తూర్పునూరు ఈశ్వర్ గౌడ్, లేడీస్ సెక్రెటరీ తూము సరితా రెడ్డి, ఆటల కార్యదర్శి మసీదు శివకుమార్, ఈసీ మెంబెర్ అవునాగంటి నాగిరెడ్డి, రామ్మోహన్, సత్యనారాయణ, గజ్జల సైదిరెడ్డి లతో పాటు సీనియర్ జూనియర్ న్యాయవాదులు కోర్టు నాజర్ లక్ష్మీనరసింహారెడ్డి, కోర్టు సూపర్డెంట్ వర్ధ్యా శారద మరియు కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 'విశ్వశాంతికి ఖురాన్ సందేశం' పుస్తకావిష్కరణ...



**వెలుతురు, సిటీ కల్చరల్ :**

తెలంగాణ కవుల సంఘం, త్యాగరాయ గానసభ సంయుక్త ఆధ్వర్యం లో ప్రముఖ కవి కర్నాటి రఘురాములు గౌడ్ రచించిన ఖురాన్ సందేశం పుస్తకావిష్కరణ గానసభ లోని గుండవరపు హనుమంత రావు కళావేదికలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్రాంత న్యాయమూర్తి కాశి విశ్వేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. సర్వ మతాల సారం ఒక్కటేనని, మానవత్వమే అన్నిటికన్నా గొప్పది అని అన్నారు. ఖురాన్ సందేశం పుస్తకంలోని మంచి విషయాలను మానవులందరూ స్వీకరించి తమ నిత్య జీవితంలో ఉపయోగించుకోవాలని కవి రాఘు రాములు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గానసభ అధ్యక్షులు కళా జనార్ధన మూర్తి, కవి మిద్దె సురేష్, అనుముల ప్రభాకరాచారి తదితరులు హాజరవుగా తెలంగాణ కవుల సంఘం కోశాధికారి బొంతర బోయిన దేవాదీనం వందన సమ ర్పణ చేశారు.

## శ్రీ నవ చండీ మహా యాగాన్ని చేపడుతున్న ఏసీపి వెంకటేశ్వర్ ను అభినందించిన ఎమ్మెల్యే పాయల్ శంకర్



**ఆదిలాబాద్ వెలుతురు డిసెంబర్ 24:**



ఆదిలాబాద్ రూరల్ మండలంలోని చాందా (టి) గ్రామంలో ఏసిపి వెంకటేశ్వర్ నిర్వహిస్తున్న శ్రీ నవ చండీ మహా యాగాన్ని భక్తిశ్రద్ధలతో కొనసాగుతుంది. మంగళవారం వేద పండితులు ఘనుతుల ప్రవీణ్ శర్మ ఆధ్వర్యంలో కుంకుమార్చన, గణపతి హవనం, మహా మంగళ ప్రద చండి హవనం తదితర పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేశారు. శ్రీ నవ చండీ మహా చేపడుతున్న ఏసీపి వెంకటేశ్వర్ ను అభినందించారు. అంతకుముందు గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేను గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.

## అక్షర ఇంటర్నేషనల్ స్కూల్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు..




**కూకట్ పల్లి డిసెంబర్ 24 వెలుతురు:**
విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ ఏసుక్రీస్తు శుభోధాత్మకమైన సందేశాలను అనుసరించాలని అక్షర ఇంటర్నేషనల్ స్కూల్ ప్రధానోపాధ్యాయుని హైమావతి పేర్కొన్నారు. మంగళవారం కూకట్ పల్లి అక్షర ఇంటర్నేషనల్ స్కూల్లో జీసస్ క్రీస్తు జన్మ దినమును పురస్కరించుకొని ఘనంగా క్రిస్టమస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా హైమావతి విద్యార్థులను ఉద్దేశిస్తూ క్రిస్మస్ గొప్పతనాన్ని తెలియజేసేలా క్రీస్తు జననం, క్రైస్తవ మత ఆచార వ్యవహారాలు, ప్రార్థన విధానం క్రీస్తును కీర్తిస్తూ సందేశం చేశారు. అదేవిధంగా క్రీస్తు జన్మ వృత్తాంతాన్ని విద్యార్థులకు వినిపించారు. ఈ విధంగా డిసెంబర్ 25న ఏసు క్రీస్తు జన్మించిన రోజును క్రిస్టమస్ గా ప్రపంచమంతా కన్నుల పండుగగా జరుపుకుంటుందని తెలిపారు. ఏసుక్రీస్తు అడుగుజాడలు, ప్రతి మనిషికి ఆయన బోధనలు, ఎంతో ఉపయోగకరమని ఉద్ఘాటించారు. అదేవిధంగా విద్యార్థినీ విద్యార్థులు శాంతా క్లాజ్ వేషధారణతో అలరించారు. చిన్నారులు క్రీస్తు గీతాలాపనలు చేసి, నృత్య ప్రదర్శనలతో పాఠశాల ప్రాంగణాన్ని క్రిస్టమస్ పండుగ వాతావరణంతో హోరెత్తించారు. అనంతరం పాఠశాల సీఈవో మదన్మోహన్ రావు హాజరై విద్యార్థినీ విద్యార్థులకు వారి సందేశమును అందించి ఆశీర్వదించారు.

## అభివృద్ధికి అడ్డు తగిలితే సహించేది లేదు..

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి డిసెంబర్ 24 వెలుతురు:**
ప్రభుత్వ పాఠశాలకు, ప్రజా ప్రయోజనార్థం ఏర్పాటుచేసిన స్థలాన్ని హౌసింగ్ బోర్డ్ అధికారులు బోర్డులను ఏర్పాటు చేయడం దారుణమని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కే.పి.హెచ్.బి కాలని రమ్య గ్రౌండ్ వద్ద గత ప్రభుత్వంలో హౌసింగ్ బోర్డ్ భూములలో ప్రజా ప్రయోజనార్థం 10 శాతం స్థలాన్ని దేవాలయాలు, విద్యాసంస్థలు, పార్కు ఏర్పాటుకు కేటాయించాలి. అందులో భాగంగానే ప్రభుత్వం పాఠశాల కొరకు స్థలాన్ని సేకరించి పాఠశాల పనులు జరుగుతుంటే హౌసింగ్ బోర్డ్ అధికారులు ఆ స్థలంలో ఎలా హౌసింగ్ బోర్డులు పెట్టతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధి చేయాలి తప్ప అభివృద్ధికి ఆటంకాలు జరిగేలా చేస్తే సహించేది లేదని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వ పాఠశాల ఏర్పాటుకు ప్రజా ప్రయోజనార్థం భాగంగానే గత ప్రభుత్వం స్థలాన్ని కేటాయెంచిందన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ హౌసింగ్ బోర్డ్ అధికారులు ఏర్పాటుచేసిన బోర్డులను తొలగించాలని లేనిచో హౌసింగ్ బోర్డ్ కార్యాలయం వద్ద ధర్నా చేయడానికి అయినా సిద్ధంగా ఉన్నామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ,మాజీ కార్పొరేటర్ బాబురావు, గౌసుద్దిన్, సాయిబాబా చౌదరి, శ్యామల రాజు, గోపి, లక్ష్మిరాజు, లతా, రాము, వెంకట్ రెడ్డి , తులసి రెడ్డి ,కచ్చిన్, తదితరులు పాల్గొన్నారు

# కొత్త ఏడాదిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం షురూ

- 33 జిల్లాలకు ప్రాజెక్ట్ డైరెక్టర్ల నియామకం
- ఇందిరమ్మ యాప్ ద్వారా ఇప్పటికే 32 లక్షల దరఖాస్తుల పరిశీలన
- ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నెంబర్, వెబ్సైట్
- ఇందిరమ్మ ఇండ్లపై సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 24:**
దేశంలో ఏరాష్ట్రంలో జరగని విధంగా తెలంగాణలో వచ్చే నాలుగు సంవత్సరాలలో 20 లక్షల ఇండ్లను నిర్మిస్తామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో గృహనిర్మాణాలకు సంబంధించి మంగళవారం ఆయన హియాయత్‌నగర్‌లోని హౌసింగ్ కార్పోరేషన్ కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పర్యవేక్షించేందుకుగాను రాష్ట్రంలోని 33 జిల్లాలకు 33 మంది ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ స్థాయి కలిగిన ప్రాజెక్ట్ డైరెక్టర్లను నియమించాం. ఏటా నాలుగున్నర లక్షల చొప్పున వచ్చే నాలుగేళ్లలో 20 లక్షలకు తక్కువ కాకుండా అత్యంత నిరుపేదలకు ఇండ్లు నిర్మిస్తాం.ఈనెల 23తేదీ నాటికి సుమారు 32 లక్షల దరఖాస్తులను పరిశీలించడం జరిగింది రోజుకు నాలుగున్నర నుంచి ఐదున్నర లక్షల దరఖాస్తులను పరిశీలిస్తున్నామని జనవరి మొదటి వారంలో ఇందిరమ్మ ఇండ్లకోసం వచ్చిన 80 లక్షల దరఖాస్తుల పరిశీలన పూర్తవుతుందని ఆ తర్వాత లబ్దిదారుల ఎంపిక పూర్తిచేసి సంక్రాంతి నాటికి ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటున్నాం .

హౌసింగ్ కార్పోరేషన్ బలోపేతం చేస్తున్నామని గత ప్రభుత్వం ఈ విభాగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసింది. వివిధ విభాగాలలో పనిచేస్తున్న 95శాతం కార్పొరేషన్ ఉద్యోగులను వెనక్కి తీసుకురావడం జరిగింది. ఈ ఏడాది నాలుగన్నర లక్షల ఇండ్ల నిర్మాణమే కాకుండా 20 లక్షల ఇండ్లు నిర్మించడానికి అవసరమైన యంత్రాంగాన్ని సమకూర్చుకుంటున్నాం. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నిరంతర ప్రక్రియ. చిన్నచిన్న తప్పులు కూడా జరగకుండా అవినీతికి ఆస్కారం లేకుండా పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక జరుగుతుంది. మొదటి విడతలో వికలాంగులు, వితంతువులు వంటి వారికి అవకాశం ఇస్తాం.

కేంద్ర ప్రభుత్వం తన నిబంధనల మేరకు కొంతమందిని తిరస్కరించినా రాష్ట్ర ప్రభుత్వం తరపున వారికి ఇండ్లు ఇస్తాం. కేంద్రం విధించే నిబంధనలను ఆమోదిస్తూ కేంద్ర నిధులను తీసుకుంటాం. ఈ విషయంలో మేం ఎటువంటి బేషజాలకు పోయేదిలేదు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగులేకున్నా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం విషయంలో తగ్గేదిలేదు. తలతాకట్టుపెట్టయినా ఇండ్లు నిర్మిస్తాం. దీనికి సంబంధించి సిఎం రేవంత్ రెడ్డి పేషి మొదలు కొని నా పేషీ, ముఖ్యఅధికారుల కార్యాలయాలలో ప్రత్యేక విభాగాలు ఏర్పాటుచేస్తాం.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి గాను ప్రత్యేక విధివిధానాలు ప్రకటిస్తాం. వారంరోజులు లోగా ప్రత్యేక ఫిర్యాదుల విభాగాన్ని ఏర్పాటు చేస్తాం. ప్రత్యేక వెబ్‌సైట్, టోల్ ఫ్రీ నెంబర్లు ఇస్తాం. రాష్ట్రంలోని ఏ మారుమూల తండా, లేదా గ్రామం నుంచైనా ఫిర్యాదు చేస్తే తక్షణం స్పందించి చర్యలు తీసుకుంటాం. ఫిర్యాదు దారునికి తిరిగి వివరాలు అందిస్తాం. ఇప్పటికే గ్రామాల వారీగా రెవెన్యూ అధికారుల నియామకానికి నిర్ణయించాం. త్వరలో 1200 వరకు సర్వేయర్లను నియమిస్తాం. రేషన్‌కార్డులతో సంబంధం లేకుండా సొంత స్థలం ఉన్నవారికి తొలుత ప్రాధాన్యత ఇస్తాం. గ్రామాల వారీగా ఇందిరమ్మ కమిటీలు లబ్దిదారులను ఎంపికచేస్తాయి. ఈ నేపధ్యంలో ఏ అధికారి తప్పుచేసినా గట్టిచర్యలు తీసుకుంటాం. గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన ఇండ్లను కూడా నిర్మిస్తాం. హైదరాబాద్ నలువైపులా వందేసి ఎకరాలను సమీకరించి హౌసింగ్ బోర్డు ఆధ్వర్యాన ఇండ్ల నిర్మాణం చేపడతాం. అని మంత్రి పొంగులేటి తెలిపారు

సమావేశంలో గృహనిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి బుద్ధ ప్రకాష్, ఎండీ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్లపై సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న హౌసింగ్ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి

# శేరి సతీష్ రెడ్డి, రాజేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు...

- ఏసు క్రీస్తు పరోపకారి..ఆదర్శ భావాలకు ప్రతీక..
- కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ, బండి రమేష్



**కూకట్ పల్లి డిసెంబర్ 24 వెలుతురు:**
ఏసుక్రీస్తు అందరికీ ఆదర్శం అని కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ అన్నారు. ఆసియాలో అతిపెద్ద కాలనీగా పేరొందిన కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని టెంపుల్ బస్ స్టాండ్ లో కెపిహెచ్బి కల్చర్ అసోసియేషన్ శేరి సతీష్ రెడ్డి, రాజేష్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా కేంద్ర మాజీమంత్రి సర్వే సత్యనారాయణ, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్వే సత్యనారాయణ మాట్లాడుతూ ఏసుక్రీస్తు తనకు ఎన్నో ఇబ్బందులు వచ్చిన నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేశారని ఆయన పరోపకారి అని అన్నారు. ఆదర్శ



భావలకు ప్రతిక అని కొనియాడారు. శేరి సతీష్ రెడ్డి నాయకత్వ లక్షణాలు ఉన్న నాయకుడని అన్నారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండే నాయకుడని, ప్రజా సమస్యలతో పాటు పేద ప్రజలు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన ఎంతో కృషి చేస్తారని అందుకే తాను కేంద్ర మంత్రిగా ఉన్న సమయంలో రాజకీయాల్లో ప్రోత్సహించానని తెలిపారు. భవిష్యత్తులో శేరి సతీష్ రెడ్డి ఎమ్మెల్యే అయ్యే అవకాశం ఉందని, ఆయనను రాజకీయంగా ప్రోత్సహిస్తానన్నారు. అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తలపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచిం చారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఇప్పటికే కొన్ని అమలు కాగా భవిష్యత్తులో కూడా మిగిలిన గ్యారెంటీలు అమలు చేసి ప్రజా ప్రభుత్వం నిరంతరం అభివృద్ధి, సంక్షేమ పథకాలు పేదలకు అందజేస్తుందన్నారు. రాబోయే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించి గ్రేటర్ మేయర్ పీఠం కైవసం చేసుకోవడం ఖాయం అన్నారు. సతీష్ రెడ్డి పార్టీకి, కెపిహెచ్బి కల్చర్ అసోసియేషన్ తరపున కులమతాలకు అతీతంగా ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారు సతీష్ ఏ కార్య క్రమం చేసిన అది క్రమశిక్షణతో ఉంటుంద న్నారు. ఈ సందర్భంగా చిన్నారులు క్రీస్తు గీతాలాపనలు చేసి, నృత్య ప్రదర్శ నలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ శామ్యూల్ స్టీఫెన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బి సంజీవ రావు, మేకల మైకల్, డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, కృష్ణ రాజ్ పుత్, పొన్నం రజిత, మారుతి, ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రకాష్ ముది రాజ్, ఏఎంసి మెంబర్ ఫణి కుమార్, కూకట్పల్లి క్రిస్టియన్ కోఆర్డినేటర్ క్రిస్టోఫర్, కూకట్ పల్లి కెపిహెచ్బి క్రిస్టియన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సునీల్, క్రిస్టియన్ కోఆర్డినేటర్ రవికుమార్, పాస్టర్ యేసు పాదం, సునీల్ యాదవ్, చున్ను పాషా ,రేష్మ, సంధ్య, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సలీం, జ్యోతి, శ్రీధర్ చారి, గిరి నాయుడు, రామకృష్ణారెడ్డి, బాబురావు, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తా..

- పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ...



**కూకట్ పల్లి డిసెంబర్ 24 వెలుతురు:**
శేర్లింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని పిఏసి చైర్మన్, శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ 1,2 వ ఫేస్ కాలనీలలో రూ.42 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి ఎమ్మెల్యే మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, నియోజకవర్గం, కాలనీల అభివృద్దే ధ్యేయంగా ప్రజల సౌకర్యార్థం 42 లక్షల రూపాయల తో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందన్నారు. మౌళిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తానని అన్నారు. సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన ,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని ఎమ్మెల్యే అన్నారు. సీసీ రోడ్లు వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు...

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి డిసెంబర్ 24 వెలుతురు:**



క్రిస్మస్ పర్వదినం సందర్భంగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నియోజకవర్గం క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచానికి ప్రేమ తత్వాన్ని ప్రబోధించిన మహానుభావుడు ఏసుప్రభువు అని ఆయన ప్రబోధించిన జీవన సూత్రాలకు అనుగుణంగా నడుచుకుంటే మహోన్నత వ్యక్తులుగా మారతామని అన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు, క్రైస్తవ సోదరి సోదరీమణులకు అందరికీ మరొక్కసారి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

## వైభవంగా అయ్యప్ప స్వామి పడి పూజ.

- గురుస్వాముల ఆధ్వర్యంలో శ్రీధర్మశాస్త్రకు అభిషేకం.

**ఘట్కేసర్ వెలుతురు:**
ఘట్కేసర్ మండలము పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడ లో గల డాక్టర్ ప్రకాష్ రావు నగర్ 10వ వార్డ్ కాలనీ జాయింట్ సెక్రెటరీ తిరు మలయ్య, దస్తమ్మ స్వగృహం లో అయ్యప్ప స్వామి పడిపూజ



అత్యంత వైభవంగా నిర్వహించారు. ముందుగా పుణ్యాహవాచనం గణపతి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి అయ్యప్ప స్వామి ఉత్సవ మూర్తులకు పంచామృతాలతో అభిషేకం నిర్వహించి, అనంతరం అయ్యప్ప 18వ మెట్ల పూజను శాస్త్రోక్తంగా నిర్వహించి కర్పూరం వెలిగించారు. ఇట్టి పడి పూజా కార్యక్రమంలో పెద్ద ఎత్తున స్వాములు పాల్గొని భక్తి గీతాలను అలపించారు. స్వాములు చేసే భజనలు భక్తి గీతాలు వచ్చిన భక్తులను అలరించాయి. స్వాముల శరణు ఘోషతో ఈ ప్రాంతం అంతా మారుమ్రోగింది.అనంతరం తీర్థప్రసాదాలు అందజేసి స్వాములకు అన్న దాన కార్యక్రమం నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ కె. సూర్యకాంత్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్



సురేందర్ రావు, జనరల్ సెక్రటరీ ఎస్. రఘు, ఎగ్జిక్యూటివ్ నెంబర్ అభిషేక్, అయ్యప్ప దీక్షా స్వాములు యాదగిరి, పవన్, గణేష్, మహిళలు సీతా, రూపా, మౌనిక, నీరజా భక్తులు పిల్లలు, పెద్దలు పెద్ద సంఖ్యలో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈనెల 26 న రాచకొండ లక్ష్మీనరసింహ స్వామి

## 5వ వార్షిక బ్రహ్మోత్సవాలు

- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

ఆహ్వానించిన రాచకొండ రాజప్ప కమిటీ



**వెలుతురు, యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 24:**
యాదాద్రి భువనగిరి జిల్లాలోని సంస్థాన్ నారాయణపూర్ మండలం రాచకొండ లోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి 5వ వార్షిక కళ్యాణోత్సవంను ఈనెల 26 వ తేది (గురు వారం నాడు )జరిగే కళ్యాణానికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కి ఆహ్వాన పత్రికను మంగళ వారం నాడు ఎమ్మెల్యే స్వగృహంలో రాచకొండ రాచప్ప సమితి కమిటీ అందించింది,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు ఉప్పల లింగస్వామి, వట్టికోటి శేఖర్, రాజప్ప సమితి అధ్యక్షులు, బద్దుల కృష్ణ కుమార్ యాదవ్, రాజప్ప సమితి ప్రధాన కార్యదర్శి సూర పెల్లి వెంకటేష్, రాచప్ప సమితి సభ్యులు కేశెట్టి దశరథ, నిమ్మల నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద సంస్థకు స్థలాన్ని కేటాయించాలని మున్సిపల్ చైర్మన్ కి వినతి



**చౌటుప్పల్ మండలం వెలుతురు డిసెంబర్ 24:**
చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయంలో భవాని యూత్ ఆధ్వర్యంలో భవాని యూత్ గౌరవాధ్యక్షులు, సిపిఎం పార్టీ ఫ్లోర్ లీడర్ గోపగోని లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గోపగాని లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో గత పదిహేను సంవత్సరాలుగా భవానీ యూత్ ఆధ్వర్యంలో ఎన్నో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. పట్టణ ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరాలను, కంటి వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని అన్నారు. జిల్లాలో ఎక్కడ చేయనటువంటి విధంగా దుర్గామాత ఉత్సవాలను ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని తెలియజేశారు. గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసే విధంగా కబడ్డీ టోర్నమెంట్ లను నిర్వహిస్తూన్నమని అన్నారు. భవాని యూత్ కు 200 గజాల స్థలాన్ని కేటాయించాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్,కౌన్సిలర్లు ఎండి బాబా షరిప్, సందగళ్ల విజయ-సతీష్ గౌడ్, కామిశెట్టి శైలజ-భాస్కర్ గుప్తా, కొయ్యాడ సైదులు గౌడ్, బండమీది మల్లేశం, పోలోజు శ్రీధర్ బాబు, కాసర్ల మంజుల-శ్రీనివాస్ రెడ్డి, పోలోజు వనజ-అనిల్ చారి, అంతటి విజయలక్ష్మి బాలరాజు గౌడ్, బత్తుల రాజ్యలక్ష్మి, భవాని యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు వరగంటి రాజేందర్ గౌడ్, కన్వీనర్ బొబ్బిలి సుభాష్ కుమార్, అధ్యక్షులు వరగంటి మహేందర్ గౌడ్, ఉపాధ్యక్షులు మారపాక శ్రీశైలం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం, నిజాయితీ చాటుకున్న బొడిగె సాయిబాబా - కీర్తి దంపతులు




**వెలుతురు యాదాద్రి భువనగిరి / మోటకొండూర్ :**
మోటకొండూరు మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన బొడిగె సాయిబాబా తన పుట్టిన రోజు సందర్భంగా భువనగిరిలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం దర్శనానికి సాయిబాబా - కీర్తి దంపతులు వెళ్లారు. దర్శనం చేసుకొని కొబ్బరికాయ కొట్టే స్థలంలో వారు కొబ్బరికాయ కొడుతుండగా బంగారు ఉంగరం (అర్థ తులం) దొరికినది. ఉంగరం గురించి పక్కనున్న వారిని సంప్రదించగా వారు సరైన సమాధానం ఇవ్వకపోవడంతో డయల్ వందకి కాల్ చేసి పోలీసులకు సమాచారం అందించారు. వారు అక్కడకు చేరుకుని ఉంగరం పోగొట్టుకున్న భక్తురాలని పోలీస్ స్టేషన్ కు పిలిచి భువనగిరి రూరల్ సీఐ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో సాయిబాబా దంపతుల చేతుల మీదుగా బాధితురాలికి అందజేశారు. బాధ్యతగా మానవత్వం, నిజాయితీ చాటుకున్న సాయిబాబా కీర్తి దంపతులను సీఐ సంతోష్ కుమార్, పోలీసు సిబ్బంది, పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు నరేష్, భవాని తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీయంబర్స్మెంట్ సాధన కోసం బీసీ విద్యార్థుల ఛలో హైదరాబాద్ : జాజుల లింగంగౌడ్




**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 24:**
పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలన్నింటిని విడుదల చేయాలని కోరుతూ జనవరి 8న జరిగే బీసీల సమల శంఖారావం గోడ పత్రికలను స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతు గత నాలుగు సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఫీజుల రియంబర్స్మెంట్ బకాయిల నిధులు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బడా కాంట్రాక్టర్ల బిల్లులు ఆపి ముందుగా పేద విద్యార్థుల ఫీజుల బకాయిలు విడుదల చేయాలని అన్నారు.ఫీజు రీఎంబర్స్ మెంట్ సాధన కోసం జనవరి 8న హైదరాబాదు లోని ఇందిరా పార్క్ వద్ద జరిగే బీసీల సమర శంఖారావంనీకి పెద్ద ఎత్తున తరలి రావాలని జాజుల పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు బీసీ జేఏసీ కన్వీనర్ గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్ ఎర్రబెల్లి దుర్గయ్య సందేనబోయేన జయమ్మ సావిత్రి దోనేటి శేఖర్ బాలాజీ అరవిందు వివేకానంద కరీం సంజన స్రవంతి వినిత మానస లక్ష్మి నాజియా సానియా సమీరా తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇప్పించేందుకు నిరంతర కృషి

- ప్రెస్ క్లబ్ స్థలంతో పాటు భవన నిర్మాణానికి కృషి
- శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి
- ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసిన జర్నలిస్టులు



**నల్లగొండ వెలుతురు డిసెంబర్ 24:**
జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇప్పించడమే ధ్యేయంగా తన వంతుగా నిరంతర కృషి చేస్తానని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. నల్లగొండ ప్రెస్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పులిమామిడి మహేందర్రెడ్డి గాదె రమేష్ ఆధ్వర్యంలో కార్యవర్గం తో కలిసి మండల చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మండలి చైర్మన్ సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న జర్నలిస్టుల ఇంటి స్థలాల కోసం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు తన వంతుగా కృషి చేస్తానన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంతోపాటు సమాజ హితం కోసం పనిచేసే జర్నలిస్టులకు ఎల్లవేళలా అండగా ఉంటానన్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పులిమామిడి మహేందర్ రెడ్డి గాదె రమేష్ మాట్లాడుతూ జర్నలిస్టు సమస్యలను సావధానంగా విని పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చిన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. జర్నలిస్టులకు ఇంటి స్థలాలతో పాటు ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం కోసం సహకారం అందించాలని కోరామన్నారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు గుండగోని జయశంకర్ గౌడ్, ప్రెస్ క్లబ్ ప్రతినిధులు సల్వాది జానయ్య, దండంపల్లి రవికుమార్, ఉబ్బని సైదులు, బొజ్జ జానీ భాయ్, జిన్నే శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, పోగుల రమేష్, పెద్దగొని మధు, ముచ్చర్ల విజయ్, ముచ్చర్ల శ్రీనివాస్, రవిశంకర్, అల్లి మల్లికార్జున్, నరేందర్, నీలకంఠం మధు, చంద్రశేఖర్, నవీన్, జిల్లా రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

## 27న రాష్ట్రవ్యాప్తంగా తాజా మాజీ సర్పంచ్ ల నిరసన

### - యాదయ్య గౌడ్

- గాంధీ విగ్రహాలకు వినతి పత్రాలు అందజేసే కార్యక్రమం విజయవంతం చేయాలి
- మహాత్మా గాంధీ విగ్రహం ముందు వాల్ పోస్టర్లు విడుదల



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 24:**
పెండింగ్ లో ఉన్న గ్రామపంచాయతీ తాజా మాజీ సర్పంచుల బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలని రాష్ట్ర మాజీ సర్పంచుల జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు.తమ గోడును వెళ్లబోసుకుంటు మంగళవారం సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రి వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం ముందు మాజీ సర్పంచులు వాల్ పోస్టర్ లను విడుదల చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ ల సంఘం జాంట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ మాజీ సర్పంచ్ ల బాధలు వర్ణనాతీతం సర్పంచులుగా గెలిచిన పాపానికి అప్పులు చేసి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేస్తే ప్రభుత్వాలు పట్టించుకోకుండా, పెండింగ్ బిల్లులు ఇవ్వకుండా తమను ఇబ్బందులు పెడుతున్నాయని అన్నారు. అసెంబ్లీలో ప్రతిపక్ష పార్టీలైన బిఆర్ఎస్, బీజేపీ ల ఎమ్మెల్యేలు తమ సమస్యలను ప్రస్తావిస్తే అధికార పార్టీ ఎమ్మెల్యేలు అవహేళన చేస్తూ మాట్లాడి, మాజి సర్పంచుల సమస్యను మరింత జటిలం చేసే విధంగా వ్యవహరించారని యాదయ్య గౌడ్ అన్నారు. అందుకు నిరసనగా ఈ నెల 27 న తెలంగాణా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహాలకు వినతిపత్రాలు ఇవ్వాలని మాజీ సర్పంచుల జాయింట్ యాక్షన్ కమిటీ తరపునపిలుపునిస్తున్నామని అన్నారు. మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామస్వరాజ్యం కోసం తాము కృషి చేశామని, ఇప్పుడు తాము అప్పులపాలై అత్యంత దీనస్థితిలో ఉంటే ప్రభుత్వం కనికరించక పోవడం దురదృష్టకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు రావాల్సిన పెండింగ్ బిల్లులు చెల్లించిన తరువాతనే ప్రభుత్వం స్థానిక ఎన్నికలకు వెళ్లాలని లేని పక్షంలో ఆ ఎన్నికలను అడ్డుకుంటామని యాదయ్య గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర తాజా మాజీ సర్పంచుల జాయింట్ యాక్షన్ కమిటీ ఉపాధ్యక్షుడు జీ.మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య, గణేష్, మల్లయ్య, పూర్ణచందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంక్షలు లేకుండా వ్యవసాయ కూలీలందరికి 12 వేల రూపాయలు ఇవ్వాలి

- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్



**కరీంనగర్ వెలుతురు డిసెంబర్ 24:**
ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు కలిగిన వ్యవసాయ కూలీలందరికి ఎలాంటి ఆంక్షలు లేకుండా ప్రతి సంవత్సరం 12 వేల రూపాయలు చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికలముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు భూమిలేని వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయల చొప్పున ఆర్థిక భరోసా కల్పిస్తామనే ప్రకటించిన పథకానికి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను ప్రారంభించాడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు.తొలి విడుత 6 వేలు మరొక విడుత 6 వేలు రూపాయలు చెల్లింపులు కాకుండా ఒకే సారి 12 వేల రూపాయలు చెల్లించాలని, తొలి విడ తలో వందరోజులు ఉపాధిహామీ పనులు పూర్తి చేసిన వారికి ఇవ్వాలని ఆలోచించడం సరైంది కాదని, కొన్ని గ్రామాల్లో జాబ్ కార్డులు కలిగిన కూలలీలందరికి వంద రోజులు పని కల్పించలేని పరిస్థితులు ఉన్నాయని అన్నారు. కొన్ని అనివార్య పరిస్థితితుల్లో కూలీలు పనికి పోకుండా ఉన్నారని దీనివల్ల వారికీ నష్టం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధిహామీ కూలీలకు 100 రోజుల పని దినాలు కాకుండా 200 రోజులు పని కల్పించే విదంగా ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు కేంద్రంపై ఒత్తిడి తేవాలని తద్వారానే మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లక్ష్యం నెరవేరుతుందని, ఈ పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం జాబ్ కార్డు కలిగిన వ్యవసాయ కూలీల, చిన్న సన్న కారు రైతులందరి ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని క్షేత్ర స్థాయిలో ఉపాధి హామీ పనులపై అదారపడి జీవనం కొనసాగిస్తున్న ప్రతి ఒక్క వ్యవసాయ కూలిని పరిగణలోకి తీసుకొని ఎలాంటి షరతులు లేకుండా వ్యవసాయ కూలీలందరికి ఈ పథకాన్ని వర్తింప చేయాలని సృజన్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## హిమాయత్ నగర్ లో ఇందిరమ్మ ఇళ్ల సర్వే సమీక్ష చేసిన మంత్రి కి స్వాగతం పలికిన కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్

**వెలుతురు, హిమాయత్ నగర్, డిసెంబర్ 24:**
హిమాయత్ నగర్ డివిజన్ తెలంగాణ హౌసింగ్ బోర్డ్ కార్యాలయం హిమాయత్ నగర్ నందు ఇందిరమ్మ ఇళ్ల గురించి జరుగుతున్న సర్వే విషయంలో పత్రికా విలేకరు లతో రెవెన్యూ మరియు హౌసింగ్ ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్స్ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమీక్ష సమావేశము నిర్వహించడానికి తెలంగాణ హౌసింగ్ బోర్డ్ కార్యాలయానికి రావడం జరిగింది హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ మంత్రి కి హిమాయత్ నగర్ డివిజన్ కు స్వాగతం పలుకుతూ పుష్ప గుచ్చాలు అందించడం జరిగింది, ఈ సందర్భంగా మంత్రి హిమాయత్ నగర్ డివిజన్ తో తనకు 16 సంవత్సరాల అనుబంధం కలదని తాను ఇంతకు ముందర హిమాయత్ నగర్ డివిజన్లో ఉండేవాడినని గుర్తు చేయడం జరిగింది, మంత్రిగారిని ఈ సందర్భంగా మా హిమాయత్ నగర్ లో చాలామంది అర్హులైన పేదవారు ఉన్నారని కొంచెం ఎక్కువ సంఖ్యలో ఇళ్లను కేటాయించాలని హిమాయత్ నగర్ డివిజన్ కి ఎక్కువ సంఖ్యలో ఇంద్రమ్మ ఇండ్లను ఇవ్వమని మా స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్ ను కూడా మేము కోరామని అలాగే మీరు కూడా మా హిమాయత్ నగర్ డివిజన్ కి ఎంతోమంది వలస కార్మికులు వచ్చి ఎన్నో సంవత్సరాలుగా హిమాయత్ నగర్ పరివాగ ప్రాంతాల్లో నివాసం ఏర్పరచుకోవడానికి అవకాశం లేక సొంత ఇంటి కాలని నిర్ణయించుకోలేకపోయారని అందుకని కొంచెం ఎక్కువ సంఖ్యలో ఇళ్లను కేటాయిస్తే బాగుంటది అని మంత్రి గారిని కోరడం జరిగింద, ఈ యొక్క కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామన్ గౌడ్ గభరద్వాజ రవి భీష్మ శ్రీనివాస్ జాకీ హుస్సేన్, జే ఆర్ సందీప్, జగదీష్, ఆయనని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది, ఇందిరమ్మ ఇల్లు అనే ప్రతిష్టాత్మక కార్యక్రమం ప్రతి అర్హులైన ప్రజలకి చేరాలని డివిజన్లో రోజు కూడా పర్యటిస్తూ లబ్ధిదారులందరికి ఈ పథకం అందే విధంగా ప్రయత్నం చేస్తున్నామని మంత్రి కి వివరించడం జరిగిందని మహాలక్ష్మి రామన్ గౌడ్ తెలిపారు,

# పేదలను ఇబ్బంది పెడితే... ఖబడ్దార్



- గడువు ముగిసినా రోడ్డు పనులెందుకు పూర్తి చేయడం లేదు?
- ప్రజలను ఏళ్ల తరబడి ఇబ్బందికి గురి చేస్తుంటే ఏం చేస్తున్నారు?
- కాంట్రాక్టర్లంతా సిండికేట్ అయి తమాషా చేస్తున్నారు
- ఆ కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోండి
- నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టండి
- స్మార్ట్ సిటీ పనులపై ప్రజలకు స్పష్టత ఇవ్వండి
- మీరు యూసీలిస్తే..... మిగిలిన నిధులు మంజూరు చేస్తాం
- రోడ్డు పెండింగ్ పనులు పూర్తి చేశాకే... కొత్త వాటిని మంజూరు చేస్తాం
- సర్కారీ ఆసుపత్రుల దుస్థితి ఇక మారదా?
- కేంద్రం నిధులిస్తుంటే... కాటన్, మందులు, ఎక్స్ రే లేదని రోగులను బయటకు పంపిస్తారా?
- ప్రభుత్వ ఆసుపత్రుల్లో గోల్ మాల్ జరుగుతుంటే పట్టించుకోరా?
- ఇకపై సర్కారీ ఆసుపత్రుల రుపురేఖలు మార్చాల్సిందే....
- నేషనల్ హెల్త్ మిషన్ నియామకాలపై ఎంక్వేరీ చేసి వారంలో నివేదిక ఇవ్వండి
- అక్రమార్కుల భరతం పట్టండి
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మీరు రెండు కళ్లుగా భావించాలి
- కొందరు అధికారులు ఒంటి కన్నుతోనే వ్యవహరిస్తూ కేంద్ర పథకాలపై నిర్లక్ష్యం చేస్తున్నారు
- పొగ బాధ ఉండకూడదని ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఇస్తుంటే... మీరింకా కట్టెల పొయ్యిపైనే 'మిడ్ డే మీల్' వండుతారా?
- వందలాది మంది విద్యార్థులున్న చోట పొగ బెడితే... వాళ్ల ఆరోగ్యం పాడైపోదా?
- ఇకపై కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల పరిధిలో వంట గ్యాస్ పైనే 'మధ్యాహ్న భోజనం' వండాల్సిందే
- 15 నుండి 20 రోజుల్లో ఆ దిశగా చర్యలు తీసుకోండి...
- కూలీలకు 100 రోజులు ఎందుకు పని కల్పించలేకపోతున్నారు?
- నరేగా ద్వారా ఆశించిన ఫలితాలు ఎందుకు రావడం లేదు?
- నా పార్లమెంట్ పరిధిలో పరికరాలు అందని దివ్యాంగులు ఉండకూడదు
- ఎంపీ లాడ్స్ నిధుల పనుల్లోనూ ఆశించిన ప్రోగ్రెస్ లేకపోతే ఎట్లా?
- 'దిశ' సమావేశంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్...
- రెండు గంటలకుపైగా వాడి వేడిగా కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అభివృద్ధి సమన్వయ మానిటరింగ్ కమిటీ (దిశ) సమావేశం
- వివిధ శాఖలపై క్షుణ్ణంగా సమీక్షిస్తూ... అధికారుల అలసత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసిన కేంద్ర మంత్రి

కరీంనగర్ వెలుతురు డిసెంబర్ 24:
*కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనుల్లో గడువు ముగిసినా పూర్తి చేయని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. కాంట్రాక్టర్లంతా సిండికేట్ గా మారి తమాషా చేస్తూ ప్రజలకు ఏళ్ల తరబడి ఇబ్బంది కలిగిస్తున్నారని మండిపడ్డారు. ఇకపై చూస్తూ ఊరుకోబోమని సిండికేట్ గా మారి గడువులోగా పనులు పూర్తి చేయని కాంట్రాక్టర్లకు 60 సీ కింద నోటీసులిచ్చి చర్యలు తీసుకోవాలని కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున విద్య, వైద్య శాఖలకు నిధులిస్తున్నా, ప్రభుత్వ ఆసుపత్రులకు పైసలిస్తున్నా... వాటి పనితీరు మెరుగుపర్చుకోకపోవడంపైనా తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. వందల, వేల కోట్ల నిధులిస్తున్నా ఇప్పటికే ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాటన్ లేదంటారు. మందుల్లేవంటారు. ఎక్స్ రే మిషన్ కరాబైందంటారు? దశాబ్దాలు మారినా సర్కార్ ఆసుపత్రుల తీరు మారదా? పేదలకు రోగమొస్తే ఏకైక దిక్కు ప్రభుత్వ ఆసుపత్రులే కదా.. వీటి తీరు మారకపోతే వాళ్లు ప్రాణాలు పోగొట్టుకోవాల్సిందేనా?. రోజూ పత్రికల్లో వార్తలొచ్చినా మీరు చలించరా?' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై ప్రభుత్వ ఆసుపత్రుల రూపురేఖలు మారాల్సిందేనని, లేనిపక్షంలో తగిన చర్యలు తప్పవని హెచ్చరికలు పంపారు. నేషనల్ హెల్త్ మిషన్ నియామకాల్లోనూ భారీ ఎత్తున అక్రమాలు చోటు చేసుకున్నాయని వచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయిలో ఎంక్వేరీ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. మోదీ ప్రభుత్వం అర్హులందరికీ ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు ఇస్తూ... కట్టెల పొయ్యి బాధ లేకుండా చేస్తుంటే... వందలాది మంది పిల్లలు చదువుకునే పాఠశాలల్లో కట్టెల పొయ్యిపై వంట చేస్తూ వారి ఆనారోగ్యాలను దెబ్బతీయడం ఎంత వరకు కరెక్ట్ అని ప్రశ్నించారు. ఇకపై కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల్లో ప్రయోగాత్మకంగా గ్యాస్ స్టవ్ పై మధ్యాహ్న భోజనం వండిపెట్టాలని ఆదేశించారు.*



మంగళవారం రోజున కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ 'దిశ' సమావేశం నిర్వహించారు. కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ సునీల్ రావు, కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల కలెక్టర్లు, కేంద్ర హోంశాఖ మంత్రి వ్యక్తిగత కార్యదర్శి అంద్ర వంశీ ఐఏఎస్, కరీంనగర్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ వాజ్ పేయిసహా వివిధ శాఖల అధికారులంతా ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా రెండున్నర గంటలపాటు వాడివేడిగా సమావేశం జరిగింది. వివిధ శాఖలపై కేంద్ర మంత్రి క్షుణ్ణంగా సమీక్షించారు. ఆయా శాఖల లోటుపాట్లపై చర్చించారు. అధికారుల నిర్లక్ష్యంపై ఎప్పటికప్పుడు చురకలు వేశారు. ఈ సందర్భంగా ఏయే శాఖలపై కేంద్ర మంత్రి ఏమన్నారంటే....

ప్రభుత్వ విభాగాలకు సంబంధించి ఏ శాఖలో చూసినా కేంద్ర నిధుల సపోర్ట్ చాలా ఎక్కువగా ఉంది. దీన్ని ఎవరూ కాదనలేని నిజం. గ్రామీణ వ్యవస్థకు మూలాధారమైన ఎన్నో కార్యక్రమాలకు సెంట్రల్ ఫండ్ ప్రాణం పోస్తుంది. పట్టణ ప్రాంతాల్లోని ప్రగతి పనులకు కూడా కేంద్రం ఇచ్చే పైసలే అండగా నిలుస్తున్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే.. ఇక్కడున్న చాలా శాఖల మునుగడకు కేంద్రం నిధులు ఆధారమవుతున్నాయి. ప్రభుత్వ అధికారులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండు కళ్లుగా భావించాలి. కానీ కొందరు అధికారులు ఒంటి కన్నుతో చూస్తూ కేంద్ర పథకాల అమలుపై నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇది బాధాకరం. అధికారులు, పాలకులు ఏదో మంచి చేస్తారనే భావనతో ప్రజలు ఎదురు చూస్తున్నారు. వాళ్లకు సేవ చేయడం అదృష్టంగా భావించాలి. ఏ అధికారికైనా.. మీకు అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం రెండు సమానమనే భావన ఉండాలి. అంతిమంగా ప్రభుత్వ ఫలాలు ప్రజలకు చేరాలి. మనపైన ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకుంటారు. వాటిని మనం నెరవేర్చకుంటే మనం ఉండి.. ఏం లాభం.! నా వరకు మాత్రం నేనెప్పుడూ ప్రజల పక్షమే.. నేనెప్పుడూ ఒక లీడర్ లాగా ఫీల్ కాను. నేను కామన్ మ్యాన్ ని. ఇక్కడ గల్లీలో ఉన్నా ..అక్కడ ఢిల్లీలో ఉన్నా నా పార్లమెంట్ ప్రజల ప్రయోజనాలే నాకు ముఖ్యం. మొదట ఎంపీగా ప్రజలు అవకాశం ఇస్తే అటు ఎంపీగా, రాష్ట్ర అధ్యక్షుడిగా ఎంత సేవ చేయాలో అంత సేవ చేశాను. అందుకే మళ్లీ ఇదే ప్రజలు ఇప్పుడు కేంద్ర మంత్రి హోదాలో నాకు అవకాశం ఇచ్చారు. ఈసారి మరిన్ని నిధులు తీసుకొచ్చి నా పార్లమెంట్ నియోజకవర్గాన్ని, రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నా.

కేంద్ర ప్రభుత్వం స్మార్ట్ సిటీ కింద రూ.398 కోట్లు మంజూరు చేసినా పనులు ఎందుకు ఆలస్యమవుతున్నాయి? యుటిలైజేషన్ సర్టిఫికెట్ ఎందుకు సమర్పించలేదు? మీరు యూసీ సమర్పించకపోవడంవల్లే కేంద్రం మిగిలిన నిధులు మంజూరు చేయడం లేదు. మీరు ఎంత తొందరగా యూసీ సమర్పిస్తే... అంత తొందరగా మిగిలిన రూ.70 కోట్ల నిధులను మంజూరు చేయిస్తా. అట్లాగే అట్లాగే కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న రోడ్డు పనుల్లో ఏది స్మార్ట్ సిటీ నిధులతో చేస్తున్నారో, ఏది నియోజకవర్గ అభివృద్ధి నిధి(సీడీఎఫ్) కింద చేస్తున్నారో ప్రజల్లో గందరగోళం నెలకొంది. మంగళ్ వాడలో నిర్మిస్తున్న రోడ్డును మధ్యలో ఆపేశారు. ఇదేందంటే ఒకరేమో స్మార్ట్ సిటీ నిధులన్నారు. ఇంకొకరేమో సీడీఎఫ్ నిధులు విడుదల కాలేదన్నారు. ఇది కరెక్ట్ కాదు... స్మార్ట్ సిటీ నిధులతో ఏయే పనులు చేపడుతున్నారు? సీడీఎఫ్ నిధులతో ఏ పనులు చేపడుతున్నారో పూర్తిస్థాయిలో వివరాలు ఇవ్వండి. అట్లాగే నగరంలో చేపట్టిన రోడ్లు చాలా వరకు మధ్యలోనే ఆగిపోయాయి. కాబట్టి ఇకపై కొత్తగా రోడ్ల నిర్మాణాలను మంజూరు చేయకండి. పెండింగ్ లో ఉన్న రోడ్డు పనులన్నీ పూర్తయిన తరువాతే కొత్త రోడ్లను మంజూరు చేయండి. కొత్త రోడ్లు, పనులకు సంబంధించి అవసరమైతే కేంద్రం నుండి మరిన్ని నిధులు తీసుకొచ్చేందుకు నేను సిద్ధంగా ఉన్నాను.

## వైద్యశాఖపై....

కరీంనగర్ జిల్లాకు సంబంధించి నేషనల్ హెల్త్ మిషన్ (NHM) ద్వారా 2022-23 ఆర్థిక సంవత్సరానికి రూ.7 కోట్లు, ఈ ఆర్థిక సంవత్సరంలో 5.29 కోట్లు ఖర్చు చేశామన్నారు? ఆ నిధులను దేనికి ఖర్చు పెట్టారు ? ఆ వివరాలు ఎందుకు ఇవ్వలేదు? కేంద్రం నుంచి అందే ప్రతి పైసాకు పక్క లెక్క ఉండాల్సిందే. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎక్కడా చూసినా, ఏ పత్రికల్లో చూసినా కాటన్ లేదు, మందుల్లేవు, సూదుల్లేవు, ఎక్స రే మిషన్ పాడైంది... రోగులు అల్లాడుతున్నారని రోజూ వార్తలు వస్తున్నా మీరు చలించరా? దశాబ్దాల తరబడి వార్తలొస్తున్నా పట్టించుకోరా? గతంలో జిల్లా ఆసుపత్రి నిధుల గోల్మాల్ విషయంలో చాలా ఆరోపణలు వచ్చాయి. కరీంనగర్, సిరిసిల్ల జిల్లా ఆసుపత్రుల పరిస్థితి మరీ ఘోరంగా తయారైంది. నిధుల గోల్ మాల్ పై అనేక ఆరోపణలు వస్తున్నాయి. మీరెందుకు చర్యలు తీసుకోవడం లేదు? కరీంనగర్ ఆసుపత్రిలో ఎక్స్ రే మిషన్ ఉన్నా పనిచేయనియ్యరు. చిన్న రేపేర్ చేస్తే బాగైతదని తెలిసి దానిని మూలన పడేసి రోగులను ప్రైవేట్ ఆసుపత్రులకు పంపుతున్నారు? సర్కార్ ఆసుపత్రులకు వచ్చేదే పేదలు... వాళ్ల దగ్గర డబ్బులుండవు. అట్లాంటోళ్లపై భారం మోపితే ఎట్లా?

నా బర్త్ డే రోజున రూ.4 కోట్ల మెడికల్ పరికరాలను, అంబులెన్సులను అందజేస్తే... చిన్న రిపేర్ వచ్చిందని అంబులెన్సులను మూలన పడేశారు... అసలేమనుకుంటున్నారు? మళ్లీ 'దిశ' సమావేశం నిర్వహించే నాటికి ప్రభుత్వ ఆసుపత్రుల రూపురేఖలు మారిపోవాలి? కాటన్ లేదని, మందుల్లేవని, ఎక్స్ రే మిషన్ లేదనే ఫిర్యాదులు రావొద్దు. అవసరమైతే కొత్త ఎక్స్ రే మిషన్ ను కరీంనగర్ ఆసుపత్రికి అందిస్తా... అట్లాగే టీ హబ్ లో నిర్వహించే ల్యాబ్ పరీక్షల నిధులన్నీ కేంద్రానివే. కానీ టీ హబ్ బోర్డుపై మాత్రం ప్రధాని ఫోటో ఉంచరు? ఇదేం పద్ధతి? అధికారుల పద్ధతి మారాలి. ఇకపై టీ హబ్ లపై ప్రధాని ఫోటో తప్పనిసరిగా ఉండాల్సిందే. లేకుండా చర్యలు తప్పవు.

గత ఐదారేళ్లుగా నేషనల్ హెల్త్ మిషన్ నిధులతో చేపడుతున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ నియామకాల్లో పెద్ద ఎత్తున అక్రమాలు చోటు చేసుకున్నారు. ఎవరో లీడర్ చెప్పారని, లంచం తీసుకుని అర్హత లేనోళ్లకు, నాన్ లోకల్ కు ఉద్యోగాలు కట్టబెట్టినట్లు నాకు ఫిర్యాదులు వచ్చాయి. అర్హులను పక్కనపెట్టి అర్హత లేనోళ్లకు ఉద్యోగాలివ్వడం సహించరాని విషయం. రోజ్ గార్ మేళా ద్వారా కేంద్రం 9.25 లక్షలు ఉద్యోగాలను ఏ చిన్న అవినీతి, అక్రమాలకు తావులేకుండా భర్తీ చేశాం. మీకెందుకు ఇది చేతకావడం లేదు? వెంటనే గత ఐదేళ్లలో ఈ నియామకాలకు సంబంధించి ఎన్ని దరఖాస్తులొచ్చాయి? ఎంత మందిని ఏ ప్రాతిపదికన ఉద్యోగంలోకి తీసుకున్నారనే పూర్తి వివరాలివ్వండి. కలెక్టర్ గారు. ఈ వ్యవహారంపై పూర్తి స్థాయి విచారణ జరిపి వారం రోజుల్లో నివేదిక ఇవ్వండి. బాధ్యులపై ఏం చర్యలు తీసుకున్నారో వివరాలివ్వండి.

టీబీ రోగులకు సంబంధించి వారి పోషకాహారం సంబంధించి మనం రూపాయలు 3 వేలు అందిస్తున్నామా? లేదా 30,000 అందిస్తున్నామా..? మీరిచ్చే నివేదిక తప్పుల తడకగా ఉంటే ఎలా? అసలు వాళ్లకు ఎంత ఇస్తున్నామో మీకు సరిగా తెలియడం లేదంటే ఏమనుకోవాలి? బాధ్యతాయుతమైన ఒక దిశ మీటింగ్ కి సమాచారం ఇస్తున్నామంటే పర్యవేక్షణ ఉండదా ..? పరిశీలన ఉండదా..? టీబీ రోగులకు 2022 ఏడాదిలో దాదాపు 42 లక్షల 86వేలు మనం అందించాం. ఈ ఏడాది లో ఇప్పటివరకు 23 లక్షల 59 వేలు ఇచ్చాం. కనీసం ఆ బాధితులకు ఇది కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న డబ్బులని తెలుసా.. తెలియదా..? కనీసం వారికైనా చెప్పండి ఇది సెంట్రల్ ఫండ్ .. మోడీ గారు ఇస్తున్నారని..ఎలాగూ మీరు ప్రధానమంత్రి మోదీ గారి ఫోటోలు ఎక్కడా కనిపించనియ్యరు.

RBSK (రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం)... పాఠశాల విద్యార్థుల ఆరోగ్య స్థితి గతులను తెలుసుకోవడానికి ఉన్న టీంలు పనిచేస్తున్నాయా? ఇవన్నీ కేంద్ర నిధులతో నడిచేవే. వీళ్లు సీరియస్ గా పనిచేస్తలేరు. కేంద్ర నిధులతో నడుస్తున్న వాహనాలను పర్సనల్ గా వాడుకుంటున్నట్లు నా దృష్టికి వచ్చింది. మీరేమో వాహనాలకు జీపీఎస్ ఉంటుందంటున్నారు. మరి రోజూ మానిటరింగ్ చేస్తున్నారా? చేస్తే ఎవరెవరు ఎక్కడికి పోతున్నారు? ఆ డేటా ఇవ్వండి.. ఫీల్డ్ లో ఉంటే అభినందిస్తా... లేకుంటే మీపై యాక్షన్ తీసుకుంటా.

## విద్యాశాఖపై....

విద్యార్థుల్లో నైపుణ్యతను పెంచేందుకు ప్రభుత్వ ,పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్ ను ఏర్పాటు చేసి ఒక్కో పాఠశాలకు కేంద్రం నుంచి నిధులిస్తే...రెండు, మూడు స్కూల్స్ లో మినహా మిగిలిన వాటిల్లో ఆశించిన ఫలితాలు రావడం లేదు. అసలు ఎంతమంది విద్యార్థులు ల్యాబ్ లో ప్రయోగాలు చేపడుతున్నారు.? వాళ్ళ పెర్ఫార్మెన్స్ ఎట్లుంది? ఆ నిధులను పక్కాగా వాడుతున్నారా?(అధికారుల నుండి సమాధానం రాకపోవడంతో....) ఆ డబ్బులన్నీ ఊరికే ఖర్చు చేశారా? సైన్స్ అవేర్ నెస్ ప్రోగ్రామ్స్ చేయరా? డీఈవో ఏం చేస్తున్నారు? మీరు ఎన్నింటిని విజిట్ చేశారు.? ఇకనైనా పనితీరు మార్చుకోండి. కేంద్ర నిధులు సక్రమంగా ఖర్చయ్యేలా బాధ్యతతో పనిచేయండి..

మధ్యాహ్న భోజన పథకం (MID DAY MEAL)లో గుడ్లు ఇవ్వడం లేదని నిత్యం వార్తలొస్తున్నాయి. నిజానికి వారానికి 3 గుడ్లు పెట్టాలి. కానీ అరటి పండుతో సరిపెడుతున్నట్లు నా దృష్టికి వచ్చింది. ఎందుకిలా జరుగుతోంది(గుడ్డు ధర పెరిగినందున గుడ్డు ఇవ్వలేకపోతున్నట్లు అధికారులు చెప్పడంతో...). ఆ విషయాన్ని ఇప్పటిదాకా మా దృష్టికి ఎందుకు తీసుకురాలేదు? ఈ అంశాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళతాం.. అట్లాగే ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ దేశంలో ఎవరూ పొగబారిన పడి బాధలు పడకూడదనే ఉద్దేశంతో పేదలందరికీ ఉచితంగా ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు ఇస్తున్నారు. కానీ వందలాది మంది విద్యార్థులు ఒకే చోట కూర్చుని చదువుకునే స్కూల్ లో కట్టెల పొయ్యిపై మధ్యాహ్న భోజనం వండిపెట్టడం ఎంత వరకు కరెక్ట్? గ్యాస్ కు పైసలిస్తున్నా ఎందుకు ఉపయోగించుకోవడం లేదు? సిరిసిల్లకు రూ.52 లక్షలు మంజూరైనయ్. కరీంనగర్ ఎందుకు దృష్టి సారించలేదు. ఇకపై కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల్లో మధ్యాహ్న భోజన తయారీకి కట్టెల పొయ్యిని బంద్ చేయండి. ఈ రెండు జిల్లాల్లో పైలెట్ ప్రాజెక్టుగా 'గ్యాస్ స్టవ్'పై భోజనం వండి పెట్టండి. దీనిపై రెండు జిల్లాల కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించండి. 15 నుండి 20 రోజుల్లో పూర్తిస్థాయిలో దీనిని అమలు చేసి తీరాల్సిందే...

సమగ్ర శిక్షా అభియాన్(SSA) కార్యక్రమాలకు కేంద్రం పెద్ద ఎత్తున నిధులిస్తున్నా... ఆశించిన ఫలితాలు రావడం లేదు. ఈ ఏడాది సిరిసిల్ల జిల్లాకు 28 కోట్ల 62 లక్షలు ఇస్తే... 8 కోట్ల 55 లక్షలు మాత్రమే ఖర్చు పెట్టారు? మిగిలిన నిధులు ఎందుకు ఖర్చు పెట్టలేదు. అసలు ఆ నిధులు మీ వద్దే ఉన్నాయా? డైవర్ట్ చేశారా? రాష్ట్ర వాటా నిధులు విడుదల చేశారా? ఆ వివరాలన్నీ పంపండి. ఎస్ఎస్ఏ కాంట్రాక్ట్ ఉద్యోగులకు సక్రమంగా వేతనాలిస్తున్నారా? మరి వాళ్లెందుకు ఆందోళన చేస్తున్నారు? వాళ్లని సముదాయ కూడా ఎందుకు ఇవ్వడం లేదు? చదువు చెప్పాల్సినోళ్లు రోజుల తరబడి రోడ్డెక్కితే..పిల్లలకు చదువెవరు చెబుతారు? వాళ్లకు అర్థమయ్యే నచ్చచెప్పి వారి సమస్యలను పరిష్కరించేందుకు ఏం చేయాలో ఆలోచించి చర్యలు తీసుకోండి...

సర్కారీ బడుల్లో చదివే పిల్లలకు రవాణా ఖర్చులు ఇస్తున్నాం. కానీ ప్రజలకు వాటి గురించి అవగాహన కల్పించరు. అసలు పిల్లలకు రవాణా పైసలిస్తున్నారా? ఇస్తే ఆ వివరాలు వెంటనే పంపండి... పీఎం శ్రీ ( ప్రైమ్ మినిస్టర్ స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా) పథకంలో భాగంగా కరీంనగర్ జిల్లాలో 13, సిరిసిల్ల జిల్లాలో 11 స్కూల్స్ ఎంపిక చేసి రూ.52 లక్షలు విడుదల చేసినం. వాటిని దేనికి ఖర్చు చేశారు? ఒకవేళ ఖర్చు చేయకుంటే వేటి కోసం ఖర్చు చేస్తారో రిపోర్ట్ నాకు ఇవ్వండి. పీఎం శ్రీ పథకం కింద ప్రతి ఏడాదికి 40 లక్షల రూపాయిల చొప్పున నిధులు ఐదేళ్లపాటు అందుతాయి. ఈ నిధులను పక్కాగా విద్యార్థులకు ఉపయోగపడే విధంగా వాడితే బాగుంటుంది. ఆ నిధులను సక్రమంగా ఖర్చు చేస్తే ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలే మారిపోతాయనే సంగతిని గుర్తుంచుకోండి.. ఈ నిధులు వేరే వాటికి డైవర్ట్ కాకుండా కలెక్టర్లు బాధ్యత వహించాలి.

## రోడ్లు- వంతెనలు

పీఎంజీఎస్ వై(ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన ) పథకంలో భాగంగా సిరిసిల్ల జిల్లాలో గత ఆర్థిక సంవత్సరంలో 12 రోడ్ల (80కి.మీలు) నిర్మాణం కోసం రూ.46 కోట్లు మంజూరు చేసినం. ఇందులో ఒకటే వర్క్ పూర్తయింది. మిగిలినవి ఎందుకు పూర్తి చేయలేకపోయారు? అసలు ఎన్ని నెలల్లో పూర్తి చేయాలి? కరీంనగర్ లో కూడా అదే పరిస్థితి. అగ్రిమెంట్ ప్రకారం నిర్ణీత గడువులోగా ఎందుకు పూర్తి చేయడంలేదు. అట్లాగే కరీంనగర్ పార్లమెంట్ కు సంబంధించి 2021-22 సంవత్సరానికి 150 కి.మీల మేరకు 219 కోట్లతో 16 రోడ్లు శాంక్షన్ చేయించిన. ఇందులో ఒకటి రెండు తప్ప 18 నెలల గడువు తీరినా ఎక్కడా ప్రోగ్రెస్ లేదు. కారణమేంది? 2022-23కి సంబంధించి 107 కోట్లతో 4 రోడ్లు (57కి.మీలు) శాంక్షన్ చేయించిన. వాటి ప్రోగ్రెస్ కూడా పెద్దగా లేదు... ఎందుకు ఆలస్యమైతోంది? ఏళ్ల తరబడి ప్రజలు అల్లాడుతున్నా పట్టించుకోకుంటే ఎట్లా?

ఆర్ అండ్ బి ఎస్ఈ గారు...అసలు మీరేం చేస్తున్నారు? దీనికి మీరు సమాధానం చెప్పండి. తీగలగుట్టపల్లిలో సేత బంధు పథకం కింద పూర్తిగా కేంద్రం నిధులతో (రూ.154 కోట్లు) ROB (Road over bridge)శాంక్షన్ చేయించిన. ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న సమస్యకు పరిష్కారం చూపించి నిధులు తీసుకొచ్చాను. ఇప్పటికీ గుంతల పద్ద రోడ్లు. ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. మేం నిధులు తెస్తే... గత ప్రభుత్వ నాయకులు కొబ్బరికాయ కొట్టి ప్రచారం చేసుకుంటరు. అసలు పనులు ఎందుకు పూర్తి చేయలేకపోతున్నారు? ఈఎన్సీ (ఇంజనీర్ ఇన్ ఛీఫ్) నుండి స్పెషల్ పర్మిషన్ తీసుకుని సైడ్ రోడ్లకు రూ.36 లక్షలు మంజూరు చేయించినా ఎందుకు వాటిని పూర్తి చేయలేదు? ప్రజలకు ఏం చెప్పాలే. ఇంత నిర్లక్ష్యమా? అసలేమనుకుంటున్నారు? డబ్బులుండి కూడా ఎందుకు పూర్తి చేయడం లేదు? అసలు మీ సమస్య ఏంది?... ఇకపై మీ వెంట పడతా.. నేను కాంట్రాక్టర్ల దగ్గర కమీషన్లు తీసుకునే మనిషిని కాదు... నాకు ప్రజలే ముఖ్యం. రోడ్లకు అధికారులే జవాబు దారీ...

కాంట్రాక్టర్లంతా సిండికేట్ అయి తమాషా చేస్తున్నారు. ఒక్కరే 10, 20 పనులు తీసుకుని తట్టెడు మట్టి పోసి పనులను పెండింగ్ లో పెడుతున్నారు. కేంద్ర నిధులను వేరే పనులకు డైవర్ట్ చేస్తున్నరు. ఆ పనులకు సంబంధించి స్టేట్ నుండి బిల్లులు రాకుంటే... కేంద్ర నిధులతో చేపట్టిన రోడ్డు పనులను ఆపేస్తున్నారు. ఇకపై కాంట్రాక్టర్ల ఆటలు సాగవు. రెండు జిల్లాల కలెక్టరలకు చెబుతున్నా.. జిల్లాలో రోడ్ల నిర్మాణ పనులకు సంబంధించి ఎందుకు ఆగిపోయాయి? వాటి కారణమేంటి? గడువు ముగిసినా ఎందుకు పూర్తి చేయలేదో వారం, 10 రోజుల్లో విచారణ జరపండి. బాధ్యులైన కాంట్రాక్టర్లు, అధికారులపై చర్యలు తీసుకోండి. సిండికేట్ గా మారిన కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టండి. అవసరమైతే 60 సీ కింద కాంట్రాక్టర్లకు నోటీసులివ్వండి. దాని ప్రకారం చర్యలు తీసుకోండి. ఇదంతా వచ్చేనెల 5లోగా జరగాలి. దీనిపై జనవరి తొలివారానికల్లా నాకు నివేదిక ఇవ్వండి... నిధులు వాడుకుని పనులు చేయకుండా ప్రజలను ఇబ్బంది పెట్టి తమాషా చేసేవాళ్లపై ఉక్కుపాదం మోపండి.... గడువులోగా రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయని కాంట్రాక్టర్లపై ఏయే చర్యలు తీసుకున్నారో నాకు వివరాలు (యాక్షన్ టేకెన్ రిపోర్ట్) పంపండి...

## సంక్షేమంపై....

బేటీ బచావో.. బేటీ పడావో, పోషక్ అభియాన్ సహా కేంద్రం అమలు చేస్తున్న మిగతా10లో.

# బోర్ మోటార్ బిగించి ప్రజల నీటి కష్టాలు తీర్చండి సార్....

● మున్సిపల్ కమిషనర్ కు ఐడిఎస్ఎంటి ప్రజల విన్నపం..



**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 24:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపల్ పరిధిలోని ఐ డి ఎస్ ఎం టి కాలనీ లో ప్రజలు మంచి నీటికి తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఐ డి ఎస్ ఎం టి కాలనీ లో గత 15 సంవత్సరాల క్రితం అధికారులు బోర్ వేసి వదిలేశారు. ఆ బోర్ కాస్త నిరూపయోగంగా ఉండటంతో కాలనీ వాసులు నాలుగు నెలల క్రితం నిరూపయోగంగా వున్న పాత బోర్ లో రి బోర్ వేసి కాలనీ ప్రజల నీటి కొరతను తీర్చమని కాలోని వాసులు మున్సిపల్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. దింతో కాలనీ ప్రజల కోరిక మేరకు మున్సిపల్ కమిషనర్ మంగళవారం ఐ డి ఎస్ ఎం టి కాలనీ లో రి బోర్ వేయించారు. అందులో పుష్కళంగా నీరు ఉండటంతో కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేశారు. పాత బోర్ లో రి బోర్ వేయించిన మున్సిపల్ కమిషనర్ కు కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. రి బోర్ లో మోటర్ బిగించి కాలనీ ప్రజల నీటి కష్టాలు తీర్చాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమం లో ఎం డి.జబార్, అంజయ్య, సత్యమ్మ, స్వార్పరాజ్, అబ్దుల్ రజాక్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశం ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 24:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం ఝరాసంగం మండలం మచునూర్గ్రామంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశం ఆధ్వర్యంలో వారి వ్యవసాయ క్షేత్రంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సెమీ క్రిస్మస్ వేడుకలకు ముఖ్యఅతిథిగా పెన్ గన్ న్యూస్ ఎడిటర్ రాయికోటి నర్సిములు హాజరయ్యారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ లోక రక్షకుడు ఏసుప్రభువు పుట్టినరోజు వేడుకలకు ప్రజలందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం కేక్ కటింగ్ చేశారు. క్రిస్మస్ వేడుకల్లో ముఖ్య అతిధులకు బి ఆర్ ఎస్ అధ్యక్షులు వెంకటేశం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంఘ కాపరి టి రాజు, గ్రామ బి ఆర్ ఎస్ అధ్యక్షులు రాములు, పాస్టర్లు రాములు, మాజీ సమీదాస్ వినయ్ కుమార్, రాము, సునీల్ వార్డు సభ్యులు తులజారామ్, సంజీవ్,రాజరత్నం దేవిపుత్ర దయానంద్ ఆంధ్రయ్య గ్రామస్తులు మాణిక్ రావు,షాలోమ్,కిష్టప్ప రత్నయ్య వై రాజ్ కుమార్ గ్రామ పెద్దలు బాలన్న బస్వరాజ్ క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జమియాతే హింద్ సభను విజయవంతం చేయాలి



**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 24:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్ కల్ మండల పరిధిలోని హదునూర్ గ్రామంలో ఈ నెల 29 ఆదివారం జరగనున్న "జిమియాతే ఉల్మహే హింద్" కార్యక్రమానికి జహీరాబాద్ నియోజకవర్గంలోని "ఉల్మహే హింద్" శ్రేణులు అధిక సంఖ్యలో తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని జమియాతే ముఖ్య శ్రేణులు మీర్ మక్సుద్ అలీ సాబ్, మమ్మద్ మౌలానా జమీర్, మహమ్మద్ ఆసిఫ్, బషీర్ ఖాన్ సాబ్ లు పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని హద్నూర్ గ్రామంలో మధ్యాహ్నం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈనెల 29 ఆదివారం గ్రామంలోని మజీద్ ప్రార్థన ఆలయ ఆవరణలో జరగనున్న 'ఉల్మాహే హింద్" కార్యక్రమ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో అజ్జర్, మమ్మద్ యూసుఫ్, అబు బకర్, కలీం, సలీముద్దీన్, షబ్బీర్ ఖాన్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన యువకులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాముకు పటిష్ట భద్రత

● జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ,డిసెంబర్24( వెలుతురు):**
ఈవీఎంల భద్రతకు పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. సాధారణ తనిఖీలలో భాగంగా గొల్లపూడి మార్కెట్ యార్డులో ఈవీఎంలను భద్రపరిచే గోదామును మంగళవారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పరిశీలించారు. వీఎంల భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. సీసీ టీవీ కెమెరాల వ్యవస్థను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవీఎం, వీవీ ప్యాట్ గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను ఎన్నికల సంఘానికి అందజేయడం జరుగుతుందన్నారు. ఈవీఎం గోదాము వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ పటిష్ట పర్యవేక్షణతో గట్టి నిఘా ఉంచాలన్నారు.

# పేదలను ఇబ్బంది పెడితే... ఖబడ్దార్




సంక్షేమ పథకాలపై ప్రజల్లో పూర్తి స్థాయిలో అవగాహన కల్పించండి... బేటీ బచావో పథకం విషయంలో గతంలో రెండేళ్ల కింద చేయని పనులకు బిల్లు పెట్టిన ఉదంతాలు మీడియాలో వచ్చిన విషయం మీకు తెలిసిందే. అప్పట్లో విచారణ చేపట్టి కొందరిపై చర్యలు తీసుకున్నాము. ఈసారి ఈ కార్యక్రమానికి సంబందించి మంజూరు చేసిన నిధులను వేటికి ఖర్చు పెట్టారో పూర్తి వివరాలు పంపండి...అట్లాగే దివ్యాంగులకు ఆసరాగా ఉండేందుకు పరికరాలు అందించేందుకు అమలు చేస్తున్న సుగమ్య భారత్ అభియాన్ మంచి ఫలితాలిస్తోంది. వందలాది మంది దివ్యాంగులకు కరీంనగర్ లో ఇచ్చినం. సిరిసిల్ల జిల్లాలో కూడా గతంలో ఇచ్చాం. ఈ విషయంలో అధికారులను అభినందిస్తున్నా. అయితే ప్రజావాణీతోసహా ఎక్కడ చూసినా ఇంకా దివ్యాంగులు లైన్లో నిలబడి పరికరాల కోసం విజప్తులిస్తుండటం చూస్తున్నా. నా వద్దకు కూడా చాలా మంది వస్తున్నారు. అందుకే ఈ రెండు జిల్లాల్లో ఇంకా ఎంత మంది దివ్యాంగులున్నారు. ఏయే పరికరాలు కావాలి? ఎంత ఖర్చవుతుందనే అంశంపై పూర్తి వివరాలు నాకు పంపండి. అందరికీ పరికరాలిద్దాం. అవసరమైతే ఎంపీ లాడ్స్ నిధులను వినియోగిద్దాం... అంతిమంగా నా లక్ష్యం ఒక్కటే... నా పార్లమెంట్ నియోజకవర్గంలో పరికరాలు లేని దివ్యాంగులు ఉండకూడదు. అదే సమయంలో ఒకే దివ్యాంగికి రెండు, మూడు పరికరాలిచ్చి పథకాన్ని నీరుగారకుండా చూడాలి... ప్రతి ఒక్క దివ్యాంగుడికి ఫలానా ఎక్విప్ మెంట్ అందలేదనే వార్త రాకూడదు. అలాంటి ఈరోజు మనం తీసుకొద్దాం.

## ఉపాధి హామీ పథకం ( నరేగా)పై...


కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల్లో ఉపాధి హామీ పథకం కింద కూలీలకు ఆశించిన సంఖ్యలో ఎందుకు పనిదినాలు కల్పించలేకపోతున్నారు? 2024 -25 ఈ ఆర్థిక సంవత్సరంలో కరీంనగర్ జిల్లాలో 2170 కుటుంబాలకు మాత్రమే 100 రోజుల పని దినాలు అందాయి. అట్లాగే గతేడాది 2023..24 ఆర్థిక సంవత్సరంలో కరీంనగర్ జిల్లాలో 7520 కుటుంబాలు వంద రోజులు పని దినాలను అందుకున్నాయి. దీన్నిబట్టి చూస్తేనే మనం పనులను ఎంపిక చేసే విధానము వారికి పని కల్పించే విషయంలో లోపం స్పష్టంగా కనిపిస్తుంది. సిరిసిల్ల జిల్లాలోనూ ఇదే పరిస్థితి. ఇక్కడ మరీ ఘోరం. ఈడ కేవలం 693 ఇళ్లలోని వారు మాత్రమే వంద రోజులు పనిని అందుకున్నారు. 90 వేలకు పైగా జాబ్ కార్డులుంటే చాలా తక్కువ మందికి పని కల్పిస్తున్నారు. అట్లాగే ఇతర రాష్ట్రాలతో పోలిస్తే వేతనం కూడా తక్కువ వస్తోంది. వీటిపై సీరియస్ గా దృష్టి సారించండి. కచ్చితంగా వంద రోజుల పని కల్పిస్తే... ఆ కుటుంబాల్లోని పిల్లలకు ఉన్నతి 'ఉన్నతి' కార్యక్రమం ద్వారా ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇస్తాము అవసరమైతే ప్లేస్మెంట్ ఇస్తాం కదా.. తద్వారా ఆ కుటుంబమంతా బాగుపడుతుంది కదా... విషయం తెలిసి కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎలా? అంతిమంగా నా పార్లమెంట్ పరిధిలోని యువత ప్రతి ఒక్కరికీ వారి వారి అర్హతలకు తగినట్లుగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే నా లక్ష్యం. దయచేసి సహకరించాలని కోరుతున్నా...

## సౌరశక్తి (సోలార్)....

ప్రియతమ ప్రధానమంత్రి మోదీజీ సోలార్ కు అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నారు. ఈసారి ఒక కోటి కుటుంబాలు సౌర విద్యుత్తు వాడే విధంగా చర్యలు తీసుకోవాలని సంకల్పించారు. పెద్ద ఎత్తున నిధులు కేటాయించారు. ఇందులో భాగంగానే ప్రతి ఇంటిపైన సోలార్ పెట్టుకునే ఏర్పాటుకు భారీగా రాయితీ ఇస్తున్నారు. ఒక కిలో వాట్ కింత? రెండు కిలో వాట్ కింత? మూడు కిలోమీటర్ల కింత అనే విధంగా రాయితీ ని మెరుగుపరిచారు. సోలార్ డిపార్ట్మెంట్ అధికారుల పనితీరు వెరీ పూర్. అసలు మీరు ఏమేం చేస్తున్నారు? అసలు మీరిచ్చిన రిపోర్టే గందరగోళంగా ఉంది. ఇంటర్నెట్ కు వెళ్లి గూగుల్ ఓపెన్ చేసి అందులో ఉన్న దాన్ని కాపీ చేసి దిశ నోట్ లో పెట్టారు? సోలార్ అంటే ఏమిటి? లైట్లు ఎప్పుడు ఆర్పేయాలి. కరెంట్ ను ఎలా వాడుకోవాలి అనే వివరాలు తప్ప ఇందులో ఏమైనా ఉన్నాయా? తమాషా చేస్తున్నారా? ఈ మూడు పేజీల్లోనే మీ పనితీరు ఎట్లుందో అర్ధమవుతోంది. 2022- 23 సంవత్సరంలో పది మెగావాట్ల లక్ష్యం పెట్టుకుంటే... కేవలం 461 కిలోవాట్ కు మాత్రమే పరిమితం. 117 మందికి మాత్రమే ఇచ్చారు. పెట్టుకున్న లక్ష్యానికి, చేరుకున్న దానికి సంబంధముందా? దీన్నిబట్టి మీరు క్షేత్రస్థాయిలో ఏ విధంగా పనిచేస్తున్నారనేది అర్థమవుతుంది.(మనం గతంలో సోలార్ డిపార్ట్మెంట్ ద్వారా తక్కువ విద్యుత్తు వినియోగించుకునే విధంగా మనం ఫ్యాన్లు అందించాము. మహిళా సంఘాలకు.. ఎన్నింటికి సోలార్ ఫ్యాన్లు అందించారు? ఆ వివరాలు ఉన్నాయా..? ఒక ఫ్యాను విత్ రిమోట్ కు 3500 రూపాయలైతే... మహిళా సంఘాలకు కేవలం 500 రూపాయలకే అందించాలి. కానీ మన జిల్లాలో అవేవీ కూడా అర్హులకు అందలేదు. అంతా గ్రామస్థాయి లీడర్ల ఇళ్లల్లోకి వెళ్లాయని నాకు సమాచారం ఉంది. దీని మీద నాకు పూర్తి డీటెయిల్స్ కావాలి. లబ్ధిదారుల జాబితా నాకు అందించాలి. కలెక్టర్ గారు.... దీని మీద ఎంక్వయిరీ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోండి. పూర్తి వివరాలతో నాకు రిపోర్ట్ మీరు ఇవ్వండి. గోబర్ గ్యాస్ విషయంలోనూ గతంలో కరీంనగర్ జిల్లాలో పెద్ద ఎత్తున కుంభకోణం జరిగింది.

## ఎంపీ లాడ్స్ నిధులపై...

ఎంపీ నిధుల అభివృద్ధి పనుల విషయంలో అనుకున్నంత ప్రోగ్రెస్ కనిపించడం లేదు. ఈ ఏడాదికి సంబంధించి ఐదు కోట్ల ఖర్చు విషయంలో ఇంకా అనుకున్న పురోగతి లేదు. ముఖ్యంగా రాజన్న సిరిసిల్ల జిల్లా విషయంలో మరి ఎందుకు నిధులను పక్కాగా వినియోగించలేకపోతున్నారు. ఇక్కడ అధికారులు కూడా ఉన్నారు. నాకున్న ఫీడ్ బ్యాక్ ప్రకారం ఎంపీ నిధులు అనేసరికి కొంచెం కావాలని ఆలస్యం చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. దీని మీద నాకు క్లారిటీ ఇవ్వాలి. రెండు జిల్లాల్లో ఎంపీ నిధులతో చేపట్టిన పనుల పురోగతి ఏమిటి? గడువులోగా పనులెందుకు పూర్తి చేయలేకపోయారు?ఏయే చర్యలు తీసుకున్నారో తక్షణమే పూర్తి స్థాయిలో నివేదిక ఇవ్వండి...

# మరోసారి కెమెరాకు చిక్కిన విజయదేవరకొండ, రష్మిక




టాలీవుడ్ స్టార్ నటులు విజయ్ దేవరకొండ-రష్మిక మందన్న ప్రేమలో ఉన్నారంటూ గత కొంతకాలంగా వార్తలొస్తున్న విషయం తెలిసిందే. 'గీత గోవిందం' 'డియర్ కామ్రేడ్' చిత్రాల్లో కలిసి నటించిన ఈ జంట పర్సనల్ లైఫ్‌లో చాలా సన్నిహితంగా ఉంటారు. ఇరు కుటుంబాల మధ్య కూడా చక్కటి స్నేహసంబంధాలున్నాయి. ఈ నేపథ్యంలో వీరిద్దరి లవ్ ఎఫైర్‌పై అనేక కథనాలొచ్చాయి. అయితే తాము కేవలం స్నేహితులం మాత్రమేనని, తమ మధ్య ఎలాంటి ప్రేమబంధం లేదని ఈ తారలిద్దరూ అనేక సందర్భాల్లో వివరణ ఇచ్చారు. అయితే తాజాగా వీరిద్దరూ కలిసి వెళుతున్న వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. తాజాగా ఈ జంట ముంబయి విమానాశ్రయంలో తళుక్కున మెరిసింది. సోమవారం రాత్రి ఇద్దరూ కలిసి ఎయిర్‌పోర్ట్‌లో కనిపించగా.. కెమెరాలు క్లిక్ మనిపించాయి. మొదట రష్మిక ఎయిర్‌పోర్ట్‌కి వచ్చి మీడియాకి ఫోజులిచ్చింది. అనంతరం కాసేపటికే మరో కారులో నుంచి విజయ్ దేవరకొండ దిగాడు. వీరిద్దరూ క్రిస్మస్, న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ కోసం విదేశాలకు వెళుతున్నట్లు సమాచారం. సినిమాల విషయానికి వస్తే.. విజయ్ ప్రస్తుతం గౌతమ్ తిన్ననూరితో ఒక సినిమా చేస్తున్నాడు. పుష్ప 2 ది రూల్ హిట్ అందుకున్న రష్మిక ప్రస్తుతం విక్కీ కౌశల్‌తో చావా అనే సినిమాలో నటిస్తుంది.

## సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో ప్రధాన నిందితుడి అరెస్టు



పుష్ప-2 రిలీజ్ సందర్భంగా ఆర్‌టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో హీరో అల్లు అర్జున్‌కు చిక్కడపల్లి పోలీసులు సోమవారం నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో మంగళవారం ఉదయం 11 గంటలకు చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ లో విచారణకు అల్లు అర్జున్ హాజరయ్యారు. దాదాపు రెండున్నర గంటలు సాగిన ఈ విచారణ ముగిసినట్లు తెలుస్తుంది. అలాగే విచారణ అనంతరం సంధ్య థియేటర్ ఘటనపై సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేసే యోచనలో పోలీసులు ఉన్నట్లు తెలుస్తుంది. ఇదిలావుంటే ఈ ఘటనలో ప్రధాన నిందితుడిగా భావిస్తున్న ఆంటోనీని చిక్కడపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. తొక్కిసలాటకు ప్రధాన కారకుడైన ఆంటోనీ బౌన్సర్లకి ఆర్గనైజర్‌గా పనిచేస్తాడని సమాచారం.

# చిత్రపరిశ్రమకు చంద్రబాబు చర్యలు తీసుకోవాలి


### ఏపీ తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ అధ్యక్షుడు కేతిరెడ్డి జగదీశ్వర్‌రెడ్డి



తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ఏపీలోనూ అమలు చేయాలని ఏపీ తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ అధ్యక్షుడు కేతిరెడ్డి జగదీశ్వర్‌రెడ్డి కోరారు. ఈ మేరకు మంగళవారం ప్రకటనను విడుదల చేశారు. పుష్ప -2 సినిమా విడుదల సందర్భంగా సంధ్యా థియేటర్‌లో జరిగిన ఘటనపై తెలంగాణ ప్రభుత్వం బెనిఫిట్ షోల రద్దు, టికెట్ల ధరల పెంపు ఉండబోదని నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయాన్ని తెలంగాణ ఫిల్మ్ ఎగ్జిబిటర్స్ స్వాగతించినట్లుగానే ఏపీ కూడా స్వాగతిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ నిర్ణయం సగటు ప్రేక్షకులు, పరిశ్రమను నమ్ముకున్న ఎందరో సంతోషాన్ని వ్యక్తపరిచారని తెలిపారు. టికెట్ల ధరలను పెంచడం వల్ల థియేటర్లకు వచ్చే ప్రేక్షకులు రావడం తగ్గారని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ఇలాంటి నిర్ణయం తీసుకని చలనచిత్ర పరిశ్రమ ఉనికిని కాపాడాలని కోఆరు. సినిమా అనే వినోదాన్ని సగటు ధరలను చెల్లించి చూసే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రతి సినిమాకు ధరలు పెంచే విధానానికి స్వస్తి పలకాలని ఆయన కోరారు. ఏపీలో చిత్ర పరిశ్రమ అభివృద్ధ చెందేలా మార్గదర్శకాలు నిర్దేశించటానికి నిపుణుల కమిటీని నియమించి నిర్ణయాలని తీసుకోవాలని ప్రకటనలో కోరారు.

# 27న ఓటీటీలోకి ఆర్‌ఆర్‌ఆర్ డాక్యుమెంటరీ

దర్శకధీరుడు రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన బ్లాక్ బస్టర్ చిత్రం ఆర్‌ఆర్‌ఆర్. అగ్ర కథానాయకులు ఎన్టీఆర్, రామ్ చరణ్ ప్రధాన పాత్రలో నటించగా బాలీవుడ్ బ్యూటీ అలియా భట్, హాలీవుడ్ బ్యూటీ ఒలివియా కథానాయికలుగా నటించారు. డీవీవీ ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌పై వచ్చిన ఈ చిత్రం ఈ సినిమా 2021లో విడుదలై బ్లాక్ బస్టర్ అందుకోవడమే కాకుండా ఆస్కార్ అవార్డును గెలుచుకుంది.





అయితే ఈ సినిమా మేకింగ్ వీడియోను డాక్యుమెంటరీ రూపంలో తీసుకువచ్చిన విషయం తెలిసిందే. 'ఆర్‌ఆర్‌ఆర్- బిహైండ్ అండ్ బియాండ్' అంటూ వచ్చిన ఈ డాక్యు ఇటీవలే ఎంపిక చేసిన మల్టీప్లెక్స్ స్క్రీన్‌లలో విడుదలై మంచి కలెక్షన్లు రాబట్టింది. అయితే ఈ చిత్రం తాజాగా ఓటీటీ లాక్ చేసుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఈ నెల 27 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు వెల్లడించింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ నెట్‌ఫ్లిక్స్ కొత్త పోస్టర్ విడుదల చేసింది. ఈ డాక్యుమెంటరీ రన్ టైం 1 గంట 38 నిమిషాలు ఉంది.

# బాలకృష్ణతో సందడి చేసిన వెంకటేశ్

నందమూరి బాలకృష్ణ వ్యాఖ్యతగా వ్యవహరిస్తున్న సూపర్ హిట్ టాక్ షో 'అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బీకే'. ఇప్పటికే మూడు సీజన్‌లు విజయవంతంగా కంప్లీట్ చేసుకున్న ఈ షో నాలుగో సీజన్‌లో అడుగుపెట్టిన విషయం తెలిసిందే. నాలుగో సీజన్‌లో ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు, అల్లు అర్జున్, తమిళ నటుడు సూర్యలతో పాటు నవీన్ పొలిశెట్టి తదితరులు వచ్చి సందడి చేశారు. ఇప్పుడు తాజాగా ఈ షోకి వెంకీ మామ రాబోతున్నాడు. ఆయన ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం'. ఈ సినిమా వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ప్రమోషన్స్‌లో భాగంగా.. వెంకటేశ్ 'అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బీకే'షోకి వచ్చి సందడి చేశాడు. వెంకటేశ్‌తో పాటు అన్న సురేష్ బాబు, దర్శకుడు అనిల్ రావిపూడి కూడా వచ్చి అల్లరి చేశారు. కాగా ఈ వీడియోను మీరు చూసేయండి.




# మోహన్‌బాబు దుబాయ్ వెళ్లింది నిజమేనా...?



మంచు ఫ్యామిలీల్లో వివాదాలు పోలీసు కేసులు, సమన్లు నేపథ్యంలో మోహన్ బాబు దుబాయ్ వెళ్లిపోయినట్లుగా సమాచారం. ముందస్తు బెయిల్‌కు హైకోర్టు నిరాకరించడం, కోర్టు ఇచ్చిన రిలీఫ్ మంగళవారంతో ముగియనున్న తరుణంలో ఆయన ముందు జాగ్రత్తగా దుబాయ్ వెళ్లినట్లుగా ఫిల్మ్‌నగర్‌లో టాక్ వినిపిస్తోంది. గతంలో హైకోర్టు పోలీసులు ఇచ్చిన నోటీసుపై 24వ తేదీ వరకూ స్టే ఇచ్చింది. ఈ అంశంపై హైకోర్టులో విచారణ జరిగే అవకాశం లేదు. ఆయన ముందస్తు బెయిల్ తిరస్కరింతడంతో అరెస్టు నుంచి రక్షణ కల్పించే అవకాశాలు లేవు. మోహన్ బాబు ఇప్పటికే అజ్ఞాతంలో ఉన్నారు. ఆయన తన వద్ద ఉన్న గన్‌లను పోలీసులకు సరెండర్ చేశారు. కానీ హత్యాయత్నం కేసు మాత్రం బలంగా నిలబడింది. పోలీసులు ఈ విషయంలో సీరియస్‌గా ఉన్నారు. కుటుంబ పరమైన సమస్యల్లో కేసులు నమోదు చేయడానికి పోలీసులు సిద్ధంగా లేరు. అందుకే ఇప్పటి వరకూ వారి కుటుంబ గొడవల విషయంలో ఎలాంటి ఫిర్యాదు వచ్చినా కేసు నమోదు చేయలేదు. కానీ మీడియా ప్రతినిధి పై దాడి కేసు మాత్రం ఆయనకు సమస్యగా మారింది. పోలీసులు ఎప్పుడు వచ్చి అరెస్ట్ చేస్తారోనని భయంతో అందుబాటులో లేరని తెలుస్తోంది. ఆయన దుబాయ్ వెళ్లారని.. సన్నిహితులు చెబుతున్నారు. దుబాయ్ వెళ్లి వచ్చారని, పోలీసులకు అందుబాటులో ఉంటారని ఆయన తరఫు లాయర్లు చెబుతున్నారు. అరెస్టు ముప్పు ఉంటే మాత్రం తదుపరి న్యాయపరమైన అవకాశాలను ఉపయోగించుకునే వరకూ ఆయన బయటకు వచ్చే అవకాశం లేదు. ఆయన ఆస్పత్రిలో బాధితుడిని పరామర్శించి మరో తప్పు చేశారని పోలీసు వర్గాలు చెబుతున్నాయి.



# నెట్టింట ఇనయ సుల్తానా ఆమె ప్రియుడు ఫొటోలు వైరల్

## రోమాంటిక్ ఫొటోలు షేక్ చేసిన ఇనయ

తన తాజా ప్రియుడు గౌతమ్ కొప్పిశెట్టితో బరితెగిస్తూ ఇనయ సుల్తానా వదిలిన ఫొటోలు, వీడియోలు అప్పట్లో పెనుదుమారం రేపాయి. బీచ్‌లో.. బెడ్ రూం.. కిచెన్‌లో.. పబ్‌లో గబ్బులేపుతూ విచ్చలవిడిగా రొమాన్స్ చేసుకుంటూ వీళ్లు వదిలిన హాఫ్ న్యూడ్ ఫొటోలను చూసి బాబోయ్ ఇంత బరిస్తున్నారేంట్రా బాబూ.. వీళ్లు ఎక్కువ కాలం కలిసి ఉండే బాపతులా లేదు అని వీళ్ల సయ్యాటలపై చాలామంది సెటైర్లు వేశారు. అయితే నాలుగు నెలలు తిరిగేసరికి ఆ సెటైర్లే నిజం అయ్యాయి. తన ప్రియుడు గౌతమ్‌కి బ్రేకప్ చెప్పేసినట్టు ఉంది ఇనయా సుల్తానా. ఆమె ఈమెకి బ్రేకప్ చెప్పాడో.. లేదంటే ఈమే అతనికి బ్రేకప్ చెప్పిందో ఏమో కానీ.. తాను సింగిల్ అంటూ విరహవేదనతో రగిలిపోతున్న వరుస పోస్ట్‌లను షేర్ చేసింది ఇనయా సుల్తానా. అంతేకాదు.. తన ప్రియుడితో పెనవేసుకుని ఉన్న ఫొటోలన్నింటినీ డిలీట్ చేసి పారేసింది. అటు గౌతమ్ కూడా.. ఇనయాతో పెనవేసుకుని ఉన్న ఫొటోలన్నీ డిలీట్ చేసి పారేశాడు. నా లైఫ్, నా ఛాయిస్, నా ప్రాబ్లమ్స్, నా తప్పులు, నా పాఠాలు. మీరు నా గురించి మాట్లాడే ముందు మీ సొంత సమస్యలపై దృష్టిపెట్టండి. నా జీవితం గురించి చెప్పడానికి ఇది నీ కథ కాదు' అంటూ కొటేషన్లు రాస్తుంది ఇనయా. ఫైనల్‌గా బ్రేకప్ సింబల్ ఇవ్వడాన్ని బట్టి చూస్తే.. ప్రియుడితో పెటాకులు అయ్యిందనే విషయాన్ని చెప్పకనే చెప్పింది. ప్రస్తుతం ఇనయా సుల్తానా.. ఇయర్ ఎండింగ్ కావడంతో ఫారిన్ ట్రిప్‌లో ఉన్నట్టు ఉంది. అక్కడ హోటల్స్ రూం నుంచి ఫొటోలు, వీడియోలు వదలుతుంది. సింగిల్ గర్ల్.. సింగిల్ గర్ల్ అని. దీంతో మేం ముందే ఊహించాం కదా.. ఇలాంటిదేదో జరుగుతుందని. మీ రెచ్చిపోవడాలు చూసిన తరువాత.. బుద్దిన్నోడు ఎవడూ కూడా మీరు కలిసి ఉంటారని మాత్రం అనుకోరు. చివరికి అదే అయ్యింది. ఇంతకీ తమ్ముడు (గౌతమ్) కనిపించడం లేదు.. బ్రేకప్ చెప్పేశావా? చెప్పే ఉంటావ్‌లే' అంటూ నెటిజన్లు సెటైర్లు వేస్తున్నారు. ఇక ఇనయా, గౌతమ్‌లు ఆ మధ్య గోవా వెళ్లి.. బెడ్ రూంలో హాఫ్ న్యూడ్‌గా ఉండి.. రొమాన్స్ చేసుకుంటూ ఆ ఫొటోలను సోషల్ మీడియాలో వదిలారు. ఇవి సోషల్ మీడియాలో వైరల్ కావడంతో.. కేవలం మీ బంధం బెడ్ రూం వరకేనా? పెళ్లి గట్రాలు ఏమైనా ఉన్నాయా? అని యాంకర్ శివ లాంటోడు ఓ ప్రశ్న వేయగా.. అప్పట్లోనే ఈ యవ్వారం కొన్నాళ్ల వరకే అనేట్టుగా సమాధానం ఇచ్చాడు ఇనయ ప్రియుడు గౌతమ్.పెళ్లా.. అబబ్బే.. అలాంటి ఉద్దేశం మాకు ఇప్పుడైతే లేదు. అయినా మేమిద్దరం చిన్నపిల్లలం. మా గోల్స్ అచీవ్ చేసిన తరువాత పెళ్లి చేసుకుంటేనే మాకు సంతృప్తి.. అప్పటి వరకూ మాకు ఇదే తృప్తి' అని అన్నాడు గౌతమ్. మా రిలేషన్ గురించి చాలామంది కామెంట్లు పెడుతున్నారు. వీళ్లు ఎంత కాలం కలిసి ఉంటారులే అని అంటున్నారు. వాటిని నేను కేర్ చేయను. అయినా మా రొమాంటిక్ ఫొటోలు బాగున్నాయి కదా చూసి ఆనందించాలి.. కానీ ఇలా బ్యాడ్ కామెంట్స్ పెట్టడం ఏంటి?



# నకిలీ పత్రాలతో ప్లాట్ల విక్రయం చేసిన వ్యక్తుల అరెస్టు

- **వివరాలు వెల్లడించిన సీఐ నాగరాజు గౌడ్**


**వెలుతురు, హయత్ నగర్, డిసెంబర్ 24:** రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్ పేట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలోని గండి చెరువు రెవిన్యూ లో చాలా కాలంగా రిజిస్ట్రేషన్ కానీ ఓపెన్ ప్లాట్లను అక్రమ మార్గంలో ప్లాట్లను విక్రయించే ముఠాను హయత్ నగర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు,గండి చెరువు రెవిన్యూ పరిధిలో ఉన్న సర్వే నెంబర్లు 183,186,187,188,189 లో ఖాళీ స్థలాలను గుర్తించి ఫోర్జరీ చేసిన పత్రాల ఆధారంగా విక్రయించిన వారిన్ని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు, కాగా హయత్ నగర్ సీఐ నాగరాజు గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం ఫోర్జరీ డాక్యుమెంట్లు తయారు చేసి రిజిస్ట్రేషన్ లు చేస్తున్న వ్యక్తులు అరెస్ట్ చేసినట్లుగా తెలిపారు, హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్ద అంబర్ పేట సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో ఫోర్జరీ డాక్యుమెంట్ తయారు చేసి రిజిస్ట్రేషన్ చేసిన గ్రీన్ పార్క్ కాలనీ కి చెందిన ముడవత్ దీప్లా నాయక్, నందనవనం కాలనీకీ చెందిన తవత్ పూల్ సింగ్,



అబ్దుల్లాపూర్ మెట్ కు చెందిన మాచగోని రంగయ్య నిరాదర్ మారుతి స్వామి నాయక్ రంగయ్య, బిరాదర్ మారుతి, స్వామి నాయక్, రమేష్ నాయక్ తో పాటు మరి కొంతమంది వ్యక్తులు కలిసి జట్టుగా ఏర్పడ్డారు. చాలాకాలంగా ఎలాంటి రిజిస్ట్రేషన్లు జరగని ప్లాట్లను గుర్తించి ఆప్లాట్ల సీసీ కాపీల ద్వారా ఒరిజినల్ డాక్యుమెంట్ లాగా ఫోర్జరీ డాక్యుమెంట్ తయారు చేసి డాక్యుమెంట్స్ ద్వారా అమాయకులను మోసం చేసి రిజిస్ట్రేషన్ లు చేస్తున్నా వారిని అరెస్టు చేసినట్లు నాగరాజు గౌడ్ తెలిపారు, సీసీ కాపీల ద్వారా ఫోర్జరీ డాక్యుమెంట్ తయారు చేసి నకిలీ వ్యక్తుల సహాయంతో ఫోర్జరీ డాక్యుమెంట్ల ద్వారా ఉషాకిరణ్ మూవీస్ ప్రైవేట్ లిమిటెడ్, మార్గదర్శి ఫైనాన్స్ వారికి విక్రయించారు. వీరు చేస్తున్న మోసంను గుర్తించిన ఒక ఫ్లాట్ యజమాని వాణి తన భర్త శ్యామ్ ప్రసాద్ లు కలిసి హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. వారందరిపై కేసు నమోదు చేసి మూడవత్ దీప్లానాయక్, కితావత్ పూల్ సింగ్, రంగయ్య లను అరెస్టు చేసి మంగళవారం రోజున రిమాండ్ కు తరలించమని సీఐ నాగరాజ్ గౌడ్ తెలిపారు

# మన ఊరి బడికి మంచి రోజులు వచ్చాయి




**వెలుతురు నారాయణఖేడ్ డిసెంబర్ 24 :** నారాయణఖేడ్ నియోజకవర్గం నాగల్ గిద్ద మండలం, ముక్త పూర్ గ్రామం, ప్రాథమిక పాఠశాల, ఒకప్పుడు పాఠశాల వేలవేల పోయింది, అప్పటి గురులు వచ్చారా, చదువు చెప్పారా వెళ్లారా, కానీ ఇప్పుడు అలా కాదు, ఇప్పుడున్న అధ్యాపకులు పిల్లలకు చదువు చెపుతున్నా మనే విధం కాదు, తల్లితండ్రుల కన్నా ఎక్కువ చొరవ చూపి, మన ఇల్లు ఎలా పెట్టుకుంటాము, బడి కూడా అదే విధంగా ఉండాలి, అనే నినాదంతో, స్కూల్ పిల్లలకు అవగాహన, మరియు క్రమశిక్షణ, ఎంత ముఖ్యమో, స్కూల్ శుభ్రత కూడా అంతే ముఖ్యం, అన్న విధంగా సొంత నిధులతో ఉపాధ్యాయులు నలు గురు కలిసి స్కూల్ రూపు రేఖలు మార్చేశారు. అంతేకాదండోయ్, పిల్లలకు టై, బెల్ట్, స్కూల్ నోట్ బుక్స్, పెన్సిల్ పెన్నులు, అన్ని ఉపాధ్యాయుల బాధ్య తనే, తల్లితండ్రుల కన్నా ఎక్కువ, చదువుపై పిల్లలకు దృష్టి మళ్లించి, వారికి మాకు స్కూల్ యూనిఫామ్ పై, టై బెల్ట్ లేదు అని ఎప్పుడు బాధపడకుండా, అందరూ సమానులే అనే విధంగా, ఉపాధ్యాయులు సొంత డబ్బులతో ఇప్పించి ప్రవేట్ స్కూల్లో చదివిన ప్రభుత్వ స్కూల్లో చదివిన గర్వంగా చెప్పుకునే విధంగా విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్నారు. నాడు పాఠశాల గోడలు వెలవెలబోయాయి,నేడు అవే పాఠశాల గోడలు కళకళలడుతున్నవి, ధీనస్థితిలో ఉన్న పాఠశాల దసరా పండుగ నాడు కొత్త బట్టలు వేసుకున్న పసిబాలునిలా మెరుస్తుంది,విద్యార్థులకు ఆహ్లాదకరమైన అభ్యసన వైపు ఆకర్షిస్తుంది,ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులే కాదు తరగతి గోడలు కూడా జ్ఞానాన్ని పంచుతాయి అనే రీతిలో పాఠశాల రూపురేఖలు మార్చి,అపారమైన అనుభవం అనంతమైన జ్ఞానం,ముఖ్యంగా విద్యార్థుల పట్ల శ్రద్ధ చూపుతూ విద్యార్థులకు గుణాత్మక విద్యను అందిస్తూ మా ఊరి పాఠశాలను ఇంతటి ప్రగతి పథంలో నడిపిస్తున్న గురువర్యులు, హెచ్.ఎం,బాబుషెట్టి , ఉపాధ్యాయులు లింగమేశ్వర్, సంగమేశ్వర్,మరియు రమేశ్, పి ఆర్ టి యు, మండల అధ్యక్షులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు గ్రామ ప్రజలు.

## చదువుకున్న మహిళలకు వర్క్‌ఫ్రమ్ హోమ్

(మొదటి పేజీ తరువాయి..)

ఉత్పాదకత పెంచడం, వ్యాపార, ఉపాధి అవకాశాలు పెంచడం కోసం కొన్ని ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకోనుంది. ఇందులో భాగంగా ఒకే చోట కలిసి పని చేసే విధానాన్ని అందుబాటులోకి తెచ్చే ప్రయత్నం జరుగుతోంది. రాష్ట్రంలో కో-వర్కింగ్ స్పేస్, నైబర్ హుడ్ వర్కింగ్ స్పేస్ అభివృద్ధిపై ప్రభుత్వం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకోనుంది. కో వర్కింగ్‌కు సంబంధించి సీఎం చంద్రబాబు మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో, చిన్న పట్టణాల్లో ఉన్న వారికి ట్రైనింగ్ ఇచ్చి వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని, అలాంటి వారి కోసం వర్కింగ్ స్పేస్ క్రియేట్ చేయాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు. చదువుకున్న మహిళలు గృహిణులుగా మిగిలిపోకూడదని, వారికి అవకాశాలు కల్పించాలని సీఎం అభిప్రాయపడ్డారు. వర్క్ ఫ్రం హోమ్, కో-వర్కింగ్ సెంటర్‌లతో మహిళలకు విస్తృతంగా అవకాశాలు లభిస్తాయి. మహిళలను ఇంటికి, ఇంటి పనికి పరిమితం చేయడం సరికాదని సీఎం అన్నారు. ఇప్పటికీ చదువుకున్న మహిళలు ఇళ్లల్లో ఉంటున్నారని.. వారికి వర్క్ ఫ్రం హోమ్ అందుబాటులోకి తెస్తే ఆన్‌లైన్ విధానంలో పనిచేసి ఉపాధి పొందుతారని ఆయన అభిప్రాయపడ్డారు. మహిళల్లో ఎంతో సమర్థత, నైపుణ్యం ఉందని, కుటుంబ వ్యవహారాలు, బాధ్యత కారణంగా చాలా మంది ఇళ్లకే పరిమితం అవుతున్నారన్నారు. ఇలాంటి వారికి అవకాశాలు కల్పిస్తే ఎకనమిక్ యాక్టివిటీ పెరుగుతుందని ముఖ్యమంత్రి అన్నారు. కో-వర్కింగ్ స్పేస్ సెంటర్ల ఏర్పాటులో 2025 డిసెంబర్ చివరినాటికి 1.50 సీట్లు అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు వివరించారు. ఒక్కో సీటుకు 50-60 చదరపు అడుగుల విస్తీర్ణం అవసరమని.. ప్రభుత్వ, ప్రైవేటు భవనాల్లో ఈ వర్కింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని అధికారులు తెలిపారు. ఇప్పటివరకు ప్రైవేటు, ప్రభుత్వ భవనాల్లో 22 లక్షల చదరపు అడుగుల స్థలాన్ని గుర్తించామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఎంతమంది వర్క్ ఫ్రం హోమ్‌లో పనిచేస్తున్నారు, వారి అవసరాలు ఏమిటనే సమాచారం సేకరించాలని అధికారులకు సీఎం సూచించారు. అదే విధంగా ఇప్పటికే నిర్ణయించినట్లు రతన్ టాటా ఇన్నో వేషన్ హబ్‌ల ఏర్పాటుకు రాష్ట్రంలో 5 చోట్ల భవనాలను గుర్తించాలని సీఎం ఆదేశించారు. ఆ ప్రాంతంలోని పరిశ్రమలను, విద్యా సంస్థలను ఇన్నోవేషన్ హబ్‌లకు అనుసంధానం చేయాలని సీఎం నిర్దేశిరచారు.

# దేశవ్యాప్తంగా టీటీడీ కార్యక్రమాల నిర్వహణకు కమిటీ

- స్విమ్స్ హస్పిటల్‌కి జాతీయ హోదా కోసం కేంద్రానికి వినతి
- భక్తులకు దర్శనం, వసతి సౌకర్యాల్లో ఇబ్బంది లేకుండా చర్యలు
- తిరుమలలో ఫుడ్ సేఫ్టీ విభాగం ఏర్పాటుకు నిర్ణయం
- అన్నప్రసాద తయారీ కేంద్రంలో అదనంగా 258 మంది సిబ్బంది
- కంచి పీఠం పాఠశాల నిర్వహణకు రూ. 2 కోట్లు కేటాయింపు
- ఒంటిమిట్ట రామాలయంలో రూ. 42 లక్షలతో బంగారు కలశం ఏర్పాటు
- తిరుమల అభివృద్ధిపై టీటీడీ పాలకమండలి కీలక నిర్ణయాలు
- వివరాలు వెల్లడించిన టీటీడీ ఈవో శ్యామలరావు



**తిరుమల,డిసెంబర్24( వెలుతురు):** తిరుమల అభివృద్ధిపై టీటీడీ పాలకమండలి కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా టీటీడీ కార్యక్రమాలు నిర్వహించడానికి కమిటీ ఏర్పాటు చేసిందని టీటీడీ ఈవో శ్యామలరావు తెలిపారు. దేశంలోని ప్రతి రాష్ట్ర రాజధానిలో టీటీడీ ఆలయాలు నిర్మిస్తామని చెప్పారు. స్విమ్స్ హస్పిటల్‌కి జాతీయ హోదా కల్పించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తామని అన్నారు. తిరుమల పర్యటనలో భక్తుల ఆరోగ్య సమస్యలు గుర్తించి సేవలు అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.తిరుమలలో తక్కువ ధరకే నాణ్యమైన ఆహారం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తితిదే ఈవో శ్యామలరావు తెలిపారు. దర్శనం, వసతి సౌకర్యాల్లో భక్తులకు ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. భక్తుల సంఖ్య భారీగా పెరగడంతో అన్నప్రసాద తయారీ కేంద్రంలో ప్రస్తుతం ఉన్న సిబ్బంది సరిపోవడం లేదని, తగినంత సిబ్బందిని నియమిస్తామని తెలిపారు. తిరుమలలో ఫుడ్ సేఫ్టీ విభాగాన్ని ఏర్పాటు చేయాలని బోర్డు సమావేశంలో నిర్ణయించినట్టు ఈవో చెప్పారు. తిరుమలకు వచ్చే భక్తుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని పరిష్కరించేందుకు వీలుగా ఫీడ్‌బ్యాక్ వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నట్టు వెల్లడించారు. భక్తులకు అందించే సేవలపై ఫీడ్‌బ్యాక్‌ను ఏపీ డిజిటల్ సహకారంతో స్వీకరించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు టీటీడీ ఈవో శ్యామలరావు చెప్పారు. తిరుమలలో ఉన్న హోటల్స్ టెండర్ల కేటాయింపులో మార్పులు చేస్తున్నామని అన్నారు. అన్నప్రసాదంలో అదనంగా 258 మంది సిబ్బందిని నియమిస్తున్నట్లు ప్రకటించారు..కంచి కామకోటి పీఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంప్రదాయ పాఠశాల నిర్వహణకు రూ. 2 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. తిరుమలలో నూతనంగా ఫుడ్ సేఫ్టీ విభాగాన్ని నియమించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. భక్తులు సౌకర్యార్థం క్యూ కాంప్లెక్స్ వద్ద రూ.3.6 కోట్లతో టాయిలెట్స్ నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఒంటిమిట్ట రామాలయంలో రూ. 42 లక్షలతో బంగారు కలశం ఏర్పాటు చేస్తున్నట్లు ఈవో శ్యామలరావు తెలిపారు. తిరుమల..శారదా పీఠానికి కేటాయించిన మఠం లీజు రద్దు చేయడానికి నోటీసులు జారీ చేశామని అన్నారు. మఠం నిర్వాహకులు ఇచ్చే సమాధానం మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని టీటీడీ ఈవో శ్యామలరావు తెలిపారు. తిరుమల పర్యటనలో భక్తుల ఆరోగ్య సమస్యలు గుర్తించి సేవలు అందించేందుకు ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు. దర్శనం, వసతి సౌకర్యాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. భక్తులకు అందించే సేవలపై, వారి సమస్యలను తెలుసుకునేందుకు ఫీడ్ బ్యాక్ వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. తిరుమలలో వున్న హోటల్స్ టెండర్ల కేటాయింపులో మార్పులు చేస్తామని తెలిపారు. తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య భారీగా పెరగడంతో అన్నప్రసాద తయారీ కేంద్రంలో ప్రస్తుతం ఉన్న సిబ్బంది సరిపోవడం లేదని.. అన్నప్రసాద తయారీ కేంద్రంలో అదనంగా 258 మంది సిబ్బందిని నియమిస్తామని టీటీడీ ఈవో తెలిపారు. మీడియా సమావేశంలో ఛైర్మన్ బిఆర్ నాయుడు కూడా పాల్గొన్నారు.

## విద్యార్థులు మంచి భవిష్యత్తు వైపు మొగ్గు చూపాలి

- సందీప్ శాండిల్య



**వెలుతురు, హయత్ నగర్, డిసెంబర్ 24:** విద్యార్థులకు డ్రగ్స్ ప్రభావం చూపకుండా ఉండాలంటే ముందు డ్రగ్స్ పై విద్యార్థులకు అవగాహన అవసరమని యాంటి నార్కోటిక్ డైరెక్టర్ సందీప్ శాండిల్య అభిప్రాయపడ్డారు, మంగళ వారం హయత్ నగర్ లోని వర్డ్ అండ్ డీడ్ పాఠశాలలో ఏర్పాటు చేసిన డ్రగ్స్ పై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు, విద్యార్థులు మంచి మార్కులతో ఉన్నత చదువులు చదవాలని సూచించారు, అలాగే విద్యార్థులు ప్రసుత్త సమాజం లో చెడు అలవాట్లు,ఇతర డ్రగ్స్ అలవాట్లు ఎలా ఉంటాయో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదని దాన్ని ప్రభావం కారణంగా విద్యార్థులు తమ జీవితాలు నాశనం చేసుకుంటున్నారో వివరంగా చెప్పారు,విద్యార్థులు ఎప్పుడు మంచి అలవాట్లు నేర్చుకోవాలని సూచించారు, ఈ కార్య క్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గోల్డ్ మెడల్ సాధించిన కుమారి అక్షయకి ఘన సన్మానం...



**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 24:** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల స్థాయిలో నిర్వహించిన 10వ రాష్ట్రస్థాయి క్రీడ పోటీల్లో సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన కోహీర్‌కు చెందిన మాజీ ఎంపీటీసీ నాగరిగారి అనిత సంపత్‌ల కూతురు ఎన్. అక్షయ రాష్ట్రస్థాయిలో నిర్వహించిన లాంగ్‌జంప్ క్రీడలో ప్రథమ స్థాయిలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించింది. అక్షయ గోల్డ్‌మెడల్ సాధించడం పట్ల మంగళవారం కోహిర్ యువ నాయకులు సమీర్, ఖయ్యూమ్ ( కోహిర్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు ) వారి బృందంతో కలసి వారి స్వ గృహానికి వెళ్ళి శాలువ పూలమాలలతో సన్మానించారు. మునుముందు మరిన్ని బహుమతులు సాధించి దేశ స్థాయిలో కోహిర్ ప్రాంతానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు.?

## రాష్ట్ర బీజేపీ సంస్థాగత సమావేశం ను నిర్వహించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 24:** రాష్ట్ర వ్యాప్తంగా బిజెపి సంస్థాగత కార్యకలాపాలను సమీక్షించేందుకు మంగళ వారం నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రతినిధులు మరియు రాష్ట్ర స్థాయి బిజెపి సీనియర్ నాయకులతో కేంద్ర మంత్రివర్యులు, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్ రెడ్డి సమావేశం నిర్వహించారు, ఈ సమావేశంలో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శులు మరియు బిజెపి తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి సునీల్ బన్సల్ , రాష్ట్ర బిజెపి ఎంపీలు డీకే అరుణ.రఘు నందన్ రావు. ఎ మ్మెల్యే రాకేష్ రెడ్డి, వెంకట రమణ రెడ్డి లు,బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్, నాయకులు ప్రేమ్ చందర్ రెడ్డి, యండల లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు,

## చెరువుల పూర్వ పరిస్థితిపై పరిశీలన

- శాటిలైట్ చిత్రాల్లో వివరాల సేకరణ
- త్వరలో అందుబాటులోకి ఎఫ్‌టిఎల్ వివరాలు
- హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడి

**హైదరాబాద్,డిసెంబర్24( వెలుతురు):** హైడ్రా ఏర్పాటు తర్వాత ప్రజల్లో చైతన్యం పెరిగిందని కమిషనర్ రంగనాథ్ తెలిపారు. శాటిలైట్ ఛాయాచిత్రాలను కూడా సేకరిస్తున్నారు. గతంలో తీసిన చిత్రాల్లో ఉన్న చెరువుల ఆనవాల్లను పరిశీలించారు. నేరుగా ఆయన అధికారులతో చర్చించారు. ఇదే క్రమంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తోనిర్వహించిన ఫోన్-ఇన్ కార్యక్రమంలో ఆయన ప్రజలు అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు. చెరువుల ఎఫ్‌టీఎల్ పరిధికి సంబంధించిన వివరాలను త్వరలోనే అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. గూగుల్ మ్యాప్స్ ద్వారా బఫర్‌జోన్ల వివరాలు తెలుసుకునే విధంగా అవకాశం కల్పిస్తామన్నారు. 'హైడ్రా ఏర్పాటుకు ముందు ఇచ్చిన అనుమతులు చెల్లుతాయి. ఏర్పాటు తర్వాత జరుగుతున్న అక్రమ నిర్మాణాలను మాత్రమే కూల్చుతాం. కాలనీ సంఘాలు చేస్తున్న ఫిర్యాదులకు తొలి ప్రాధాన్యత ఇస్తాం. ఎఫ్‌టీఎల్‌లో ప్రజలు నివాసం ఉంటున్న భవనాలు కూల్చం. ప్రజలు నివాసం ఉంటున్న ఎలాంటి భవనాలు కూల్చబోం. అక్రమ నిర్మాణాలపైనే హైడ్రా చర్యలుంటాయన్నారు. అనధికార నిర్మాణాలు ఎప్పటికైనా ప్రమాదమే. సూరత్‌లో 45 ఏళ్ల తర్వాత కూడా అక్రమ నిర్మాణాలు కూల్చారు. అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై సుప్రీంకోర్టు తీర్పులు కూడా ఉన్నాయి. ఇప్పటి వరకు 27 చోట్ల కూల్చివేతలు చేపట్టాం. ఇప్పుడు స్థలాలు కొనేవారు అన్నీ చెక్ చేసుకుంటున్నారు. కూలగొట్టడం ఒక్కటే హైడ్రా పనికాదు. 12 చెరువుల పునరుద్ధరణ చేపడుతున్నాం. పార్కుల కబ్జాలపై వేలాది ఫిర్యాదులు వస్తున్నాయి. ఇప్పటికే ఎన్నో పార్కులు కాపాడాం. ఓఆర్‌ఆర్ లోపలే హైడ్రా పరిధి ఉంది. జీఎస్ఐ, ఎన్ఆర్ఎస్‌సీ సహకారం కూడా తీసుకుంటున్నాం. చెరువులకు సంబంధించిన వివరాలు త్వరలో అందుబాటులోకి తెస్తాం అని రంగనాథ్ వెల్లడించారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com